ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 45 సంచిక : 7 అభివృద్ధి మాసపత్రిక మే 2017 ₹ 22

# ప్రగతి పథంలో భారతదేశం


నవ భారత కథ - ముప్పవరపు వెంకయ్య నాయుడు

గ్రామీణాభివృద్ధి జీవనోపాధుల ద్వారా జీవితాల్లో పరివర్తన - అమర్జీత్ సిన్హా

ఆర్థిక రంగంలో డిజిటల్ ఆవిష్కరణలు - వనరుల సమర్థ వినియోగానికి సోపానం - లేఖా చక్రవర్తి, సమీక్షా అగర్వాల్

డిజిటల్ సాధికారిత లక్ష్యం : జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థ - డాక్టర్ ఓంకార్ రాయ్

నైపుణ్య అభివృద్ధి మరియు ఆవిష్కరణల ద్వారా యువత సాధికారత - డాక్టర్ జతిందర్ సింగ్

ప్రత్యేక వ్యాసం

స్వచ్ఛ భారత్ మిషన్: ప్రతి ఒక్కరి బాధ్యత - పరమేశ్వరన్ అయ్యర్

విశిష్ట వ్యాసం

పారదర్శక ఆర్థిక వ్యవస్థ దిశగా...
ఎం.వి. భానుమతి, రోహిత్ దేవ్ ఝా


My Mobile.... My Bank... My Wallet...
BHIM
BHARAT INTERFACE FOR MONEY

प्रधानमंत्री जन-धन योजना
मेरा खाता भाग्य विधाता

प्रधानमंत्री उज्ज्वला योजना

Skill India
कौशल भारत - कुशल भारत

स्वच्छ भारत
एक कदम स्वच्छता की ओर

GST

Digital India
Power To Empower

Smart City
MISSION TRANSFORM-NATION

बेटी बचाओ बेटी पढ़ाओ

#startupindia

Housing for all
प्रधानमंत्री आवास योजना

## డిజిటల్ చెల్లింపులకు ఒక వేదిక

డా. అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు నగదు రహితమైన డిజిటల్ చెల్లింపులకు ఒక జాతీయ వేదిక బిహెచ్ఐఎంను నాగపూర్‌లో ప్రారంభించారు. దీనిలో వ్యాపారులకు బిహెచ్ఐఎం ఆధార్ వేదిక, క్యాష్ బ్యాక్ మరియు ఈ వేదికను మరొకరికి పరిచయం చేసినట్లయితే నగదు ప్రోత్సాహము కూడా కలిపి ప్రారంభించారు. వ్యాపార వర్గాలకు ఉపయోగించే బిహెచ్ఐఎం ఆధార్ ద్వారా ఆధార్ కార్డ్ ఆధారంగా చెల్లింపులు చేయవచ్చు. దేశ పౌరుడు ఎవరైనా తన బయోమెట్రిక్ వివరాలతో బొటనవేలి ముద్రతో చెల్లింపు చేయవచ్చు. దీనికోసం స్మార్ట్ ఫోన్ వంటి పరికరాన్ని అందుబాటులో ఉంచుతారు. తమవద్ద స్మార్ట్ ఫోన్ లేకపోయినా, అంతర్జాలం, డెబిట్, క్రెడిట్ కార్డుల అందుబాటు లేకపోయినా, బిహెచ్ఐఎం ఆధార్ వేదిక నుండి డిజిటల్ చెల్లిపులు తమ బొటనవేలితో ఆధార్ కార్డ్ ఆధారంగా చేయవచ్చు. ఇప్పటికే 27 ప్రధాన బ్యాంకులు 7.15 లక్షలమంది వ్యాపారులకు ఈ వేదిక నుండి తమ సేవలను అందిస్తున్నాయి. ఈ భీమ్ అప్లికేషన్‌తో వచ్చిన మరో రెండు సౌలభ్యాలు ఏమిటంటే, తిరిగి కొంత నగదు పొందటం (క్యాష్ బ్యాక్) మరియు రిఫరల్ బోనస్. అంటే ఈ వేదికను మరొకరికి పరిచయం చేసి, వారు కూడా దీనిని ఉపయోగించేటట్లు చేస్తే ప్రభుత్వం కొంత నగదు పురస్కారాన్ని అందిస్తుంది. ఇందుకు గాను రానున్న ఆరునెలలకు, కేంద్రం రూ. 495 కోట్లను కేటాయించింది. రిఫరల్ బోనస్ కింద ఇప్పటికే భీమ్ అప్లికేషన్‌ను వినియోగిస్తున్నవారు, నూతనంగా డౌన్‌లోడ్ చేసుకుంటున్నవారు ఎవరైనా మరో కొత్త వినియోగదారుని చేర్చితే, వారి ఖాతాలో కొంత ప్రోత్సాహక సొమ్ము జమ అవుతుంది. క్యాష్ బ్యాక్ పథకంలో అయితే, వ్యాపారులు చేసే ప్రతి లావాదేవీ నుండి కొంత మొత్తం వారికి తిరిగి చెల్లించబడుతుంది. ఇంతేకాక, కేంద్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నేషనల్ పేమెంట్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారు ప్రారంభించిన డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి లక్కీ గ్రాహక్ యోజన, డిజిధన్ వ్యాపార్ యోజన పథకాలు ముగిసాయి. ఈ భీమ్ అప్లికేషన్ ఇప్పటికే, నాలుగు నెలల్లో 1.9 కోట్ల డౌన్‌లోడ్‌లతో ప్రపంచ రికార్డు సృష్టించింది. ఈ సంవత్సరాంతానికి ఈ భీమ్ లావాదేవీలను 2500 కోట్ల స్థాయికి చేర్చాలని లక్ష్యం.

■

మే 2017 సంపుటి : 45 సంచిక : 7

ISSN : 0971-8729

# యోజన

ముఖ్య సంపాదకులు: దీపికా కచ్చల్
వరిష్ఠ సంపాదకుడు : విజయకుమార్ వేదగిరి
సంపాదకుడు : మహమ్మద్ సిరాజుద్దీన్

జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్) : వి.కె. మీనా

e-mail : yojana_telugu@yahoo.co.in
e-mail : yojana.telugu@nic.in

*ఆనోభద్రా క్రతవోయన్తు విశ్వతః (ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

## ఈ సంచికలో...

1. నవ భారత కథ 5
   – ముప్పవరపు వెంకయ్య నాయుడు
2. గ్రామీణాభివృద్ధి జీవనోపాధుల ద్వారా జీవితాల్లో పరివర్తన – అమర్జీత్ సిన్హా 10
3. డిజిటల్ ఆవిష్కరణలు – వనరుల సమర్థ వినియోగానికి సోపానం 15
   – లేఖా చక్రవర్తి, సమీక్షా అగర్వాల్
4. నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణల ద్వారా యువత సాధికారత – డాక్టర్ జతిందర్ సింగ్ 17
5. స్వచ్ఛ భారత్ మిషన్: ప్రతి ఒక్కరి బాధ్యత 21
   – పరమేశ్వరన్ అయ్యర్
6. పారదర్శక ఆర్థిక వ్యవస్థ దిశగా... 24
   – ఎం.వి. భానుమతి, రోహిత్ డి. ఝా
7. విజ్ఞాన విపంచి – ప్రాతూరి పోతయ్య శర్మ 28
8. దర్పణం 31
9. డిజిటల్ సాధికారిత లక్ష్యం : జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థ – డాక్టర్ ఓంకార్ రాయ్ 34
10. ఆర్థిక మాంద్యంలోనూ అధిక వృద్ధి రేటు నమోదు చేసిన ఉత్తేజం – డి.ఎస్. మాలిక్ 38
11. జీఎస్‌టీ: దేశ పన్నుల విధానంలో ఓ మైలు రాయి! 42
   – ప్రొఫెసర్ ఆర్. సుదర్శనరావు
12. వ్యవసాయానికి కీలకం ఉపకరణాలు 46
   – ప్రొఫెసర్ వసంత్ పి. గాంధీ
13. పెట్టుబడులు, వ్యాపారాలకు సౌలభ్యం ప్రభుత్వ సేవల సరళీకరణ 51
   – డానిష్ ఎ హాషీం, ఐశ్వర్య నహతా

**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు, తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

**యోజన (తెలుగు) చందా వివరాలు**

**1 సంవత్సరానికి - రూ. 230/- 2 సంవత్సరాలకు - రూ. 430/- 3 సంవత్సరాలకు - రూ. 610/-**

**మరిన్ని వివరాల కోసం : 040-27546312 /13 / 14 ఈ ఫోన్ నంబర్లకు సంప్రదించండి.**

**చందాను Bharatkosh.gov.in సైట్‌లో Publications Division లింకును క్లిక్ చేసి ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చు :**

ఎడిటర్, **యోజన (తెలుగు),** 205, 2వ అంతస్తు, సి.జి.ఓ. టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్ – 500 080.

యోజన ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరిచిన భావాలు ఆయా రచయితలవే, వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు, వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం / సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు.

ISSN : 0971-8729

# యోజన

చీఫ్ ఎడిటర్స్ డెస్క్

## సంపాదకీయం

### మనదేశ ప్రగతి యాత్ర.



సుపరిపాలనకు అవసరమైన మార్గదర్శకాలను మన పురాతన గ్రంధాలెన్నిటిలోనో పొందుపరిచారు. వేదాలు, కౌటిల్యుని అర్ధశాస్త్రం మొదలైనవెన్నో దీనికి ఉదాహరణలు. మన పురాతన గ్రంధాలన్నీ ప్రభుత్వం ప్రజలకు అందచేయవలసిన సంక్షేమ కార్యక్రమాలగురించి చర్చించాయి. ఇటీవలి కాలంలో అయితే, మన అభివృద్ధి యాత్ర మరింత ఊపు అందుకుంది. ఆర్ధిక స్థిరీకరణ గానీండి, మౌలిక సౌకర్యాలు కానీండి, వ్యవసాయం, వంటి అన్ని ప్రాధమిక రంగాలలోనూ సమగ్రంగా ప్రగతి నమోదు అవుతున్నది. విజయవంతమైన ఆర్ధిక విధానాలు జిఎస్‌టి, వంటి స్థిరీకరణ విధానాలు, వీటికి ఉదాహరణలు. ఇటీవలి విప్లవాత్మకమైన వి నగదీకరణతో పాటు, స్వచ్ఛంధ ఆదాయ ప్రకటన, నల్లధనాన్ని బయటకు తేవడానికి ఒక ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేయడం వంటి చర్యలతో పెట్టుబడులు మరింత ఊపు అందుకున్నాయి. వి నగదీకరణ కారణంగా, డిజిటల్ చెల్లింపులు మరింత పెరిగాయి. దీనితో నగదు రహిత సమాజానికీ, మరింత పారదర్శక లావాదేవీలకు వెసులుబాటు కలిగింది. రూపే డెబిట్ కార్డ్, బిహెచ్ఐఎం ఆప్లికేషన్ వంటి విధానాలను నగదురహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి అందుబాటులోకి తెచ్చారు.

అన్నీ కుటుంబాలకూ కనీసావసరాలను అందుబాటులోకి తేవడానికి ప్రథమ ప్రాధాన్యం. ఏ విధాన, పధక లక్ష్యమైనా ఇదే. జన్‌ధన్ యోజన, ప్రత్యక్ష నగదు బదిలీ పధకం, ఉజ్జ్వల్, పహల్ మొదలైన కార్యక్రమాలన్నీ, ఈ లక్ష్యానికి నిర్దేశించినవే! భారత్‌లో తయారీ పధకాన్ని, మనదేశాన్ని ఉత్పాదక కేంద్రంగా మార్చడానికై, అత్యధిక సంఖ్యలో ఉన్న యువతకు ఉపాధి కలుగుతుందనే లక్ష్యంతో ప్రారంభించారు. ఈ లక్ష్య సాధనకోసం, కౌశల్ భారత్, స్టార్ట్ అప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా వంటి పధకాలను యువత నైపుణ్యాన్ని మరింత పెంచడానికి ప్రారంభించారు. డిజిటల్ పాలన, వ్యాపారాల ప్రారంభంలో మరింత సౌలభ్యం వంటి పధకాలైతే, మరిన్ని పెట్టుబడులు మనదేశానికి రావడానికి సహకరించాయి.


మరో అత్యంత ప్రధాన ప్రభుత్వ పథకం స్వచ్ఛ భారత్. ప్రతిపక్షాలు సైతం శ్లాఘించిన ఈ పధక అమలు కోట్లాదిమందిని, ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో పరిశుభ్ర భారత్ వైపు, సంపూర్ణ బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలవైపు అడుగులు వేయించింది. రైతుల సంక్షేమం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి మొదటి నుండి ప్రధాన్యాంశాలుగానే ఉన్నాయి. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, కృషి సించాయి యోజన పధకాలు మన రైతుల జీవన స్థితిగతులను మెరుగు పరిచాయి. సుకన్య సమృద్ధి యోజన, బేటీ బచావో, బేటీ పఢావో అనే రెండు పథకాలు బాలికల సంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అటల్ పెన్షన్ యోజన, జీవన్ జ్యోతి యోజన వంటి సామాజిక భద్రత పధకాలు సమాజంలోని వృద్ధులకు మరింత దన్నుగా నిలిచాయి. ప్రపంచస్థాయి ప్రమాణాలతో మనదేశం ప్రపంచ ఉత్పత్తి కేంద్రంగా నిలవడానికి ప్రాధమిక సౌకర్యాల రంగానికి మును పెన్నడూ లేనంత అధిక కేటాయింపులను చేశారు. స్మార్ట్ నగరాలు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన వంటి ఎన్నో పథకాలు మౌలిక సౌకర్యాలను మరింత మెరుగు పరచడానికి తోడ్పడుతున్నాయి.

యావత్ ప్రపంచం కూడా మన దేశం వైపు ప్రశంసాపూర్వక దృష్టిని సారించింది. గతంలో కూడా, మన తత్వశాస్త్రం, సాహిత్యం, కళలు యావత్ ప్రపంచ అభినందనలను అందుకున్నాయి. అయితే నేడు మనదేశం నైపుణ్య భండాగారాన్ని, పెట్టుబడి అవకాశాలను, అంతర్జాతీయ సంబంధాలను, శాంతియుత విధానాలను, యావత్ అంతర్జాతీయ దేశాలు వేనోళ్ల శ్లాఘిస్తున్నాయి. ఒకప్పుడు కేవలం పాములు పట్టుకునే వాళ్ళ దేశంగా ఉండే పేరు నేడు ప్రపంచంలో అమెరికా, చైనా తరువాత మూడవ అతి పెద్ద ఆర్ధికవ్యవస్థగా అవతరించింది. మన ప్రగతి యాత్ర ఇలా బహుముఖంగా సాగుతూనే ఉంటుంది. ■

**సామూహిక బాధ్యత**

# నవ భారత కథ

ముప్పవరపు వెంకయ్య నాయుడు




**డిజిటల్ విధానాలలో చెల్లింపులు చేయడంలో మంచి ప్రవేశం ఉన్నవారు, ఆ అనుభవం లేని వారికి తర్ఫీదు ఇవ్వడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలి. అవినీతి, నల్ల ధనాన్ని సమాజం నుంచి ఏరి వేసి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం అందరి బాధ్యత, సమాజం ముందున్న సాముహిక కర్తవ్యం. ప్రభుత్వం, ప్రతిపక్షం, ప్రభుత్వ యంత్రాంగం, కార్పొరేట్ రంగం, ప్రజలు ఒకరని కాదు అందరం మనందరం కలిసి పనిచేస్తే మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా, ప్రపంచ అగ్రగామి దేశంగా ఎదగాలనే మనందరి కల నిజం అవుతుంది, ఇది సమాచార భారత్ కథ.**

ప్రపంచ, రాజకీయ భౌగోళిక ఆర్థిక చిత్రపటంపై మనదేశం సరికొత్త అభివృద్ధి చరిత్రను లిఖిస్తోంది. 'నూతన భారత దేశం' దిశగా ముందుకు సాగుతోంది. పరిపాలనలో కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రపంచం ముందు అవిష్కృతమైఉన్న పాత ప్రతీకల స్థానంలో 'నూతన భారత దేశం" అధునాతన ప్రతీకలను అవిష్కరించే ప్రయత్నాలను సాగిస్తోంది.

అమెరికా, చైనా దేశాల తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ. అంతే కాదు వస్తు సేవల మార్కెట్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత ఆర్థిక వ్యవస్థ. ఈ వాస్తవం ప్రపంచ దేశాలకు చాలా చక్కగా తెలుసు. దేశ ముఖ చిత్రాన్ని మార్చే ప్రక్రియలో యధా తధ స్థితి నుంచి ఎదురవుతున్న సవాళ్ళను అధిగ మించడంలో ప్రభుత్వం ముందుండి ప్రస్థానం సాగిస్తోంది. ప్రభుత్వం గడచిన మూడు సంవత్సరాలలో ప్రారంభించిన వివిధ కార్యక్రమాలు ప్రజల ప్రవర్తనలో, ఆలోచనా ధోరణిలో గణణీయమైన మార్పును తెచ్చాయి. ఒకే మూస పద్దతిలో మహజరులు సమర్పించి మౌనంగా ఉండే పరిస్థితి నుంచి ఇప్పుడు భారత దేశం ప్రపంచం ముందు తలెత్తుకుని సమఉజ్జీగా నిలిచే స్థాయికి చేరుకుంది. అందుకే పునరుత్తేజ ప్రకాశిత 'నూతన భారత దేశం నడుస్తున్న చరిత్రను ప్రపంచం ఎదుర్కొంటున్న సంక్షోభాలు, సవాళ్ళు నేపధ్యంలో చూడవలసి అవసరం వుంది.

ఈ కథను, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500, రూ.1000 నోట్ల రద్దుతో ప్రారంభిద్దాం. పెద్ద నోట్ల రద్దు దేశ ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న మూడు ప్రధాన రుగ్మతలు – నల్ల ధనం, దొంగ నోట్ల చెలామణి, అవినీతిని అంతమొందిం చేందుకు తీసుకుంటున్న అనేక చర్యల్లో అత్యంత ప్రధానమైన చర్య. ఈ మూడు రుగ్మతలపై ప్రభుత్వం తొలి రెండు సంవత్సరాల ఐదు నెలల కాలంలో అనేక చర్యలు తీసుకుంది, నల్ల కుబేరుల స్వర్గధామంగా భావించే స్విస్ బ్యాంకు అధికారులతో సంప్రదింపులు జరిపి, సన్నిహిత సంబంధాలను, సహకారాన్నీ సాధించింది. పన్ను ఎగవేత దారుల వ్యక్తిగత కేసుల విచారణకు 'సిట్'ను ఏర్పాటుచేసింది. స్వచ్ఛంద ఆదాయ ప్రకటన పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా ఇంచు మించుగా రూ. 65,000 కోట్ల మేర పన్నుల

కేంద్ర సమాచార ప్రసార శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన, గృహనిర్మాణ శాఖ మంత్రి.

రూపంలో ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. ఆ మొత్తం ప్రభుత్వ ఖజానాకు చేరింది. దేశ ఆర్థిక వ్యవస్థను నల్ల ధనం విష సంస్కృతి నుంచి విముక్తం చేసే చర్యలు, సమర్థతను పెంచడం, అవినీతిని తగ్గించడమే కాదు, ప్రభుత్వం, కేంద్ర బ్యాంకు వరసగా పన్ను, వడ్డీ రేట్లను తగ్గించేందుకు ఈ చర్యలు దోహదం చేస్తున్నాయి. ద్రవ్య లోటు, ఆర్థికవృద్ధి లక్ష్యాలు పట్టాలు తప్పకుండ పెట్టుబడులను పెంచేందుకు చక్కని బాటలు వేస్తున్నాయి. ఇది పునరుత్తేజిత భారత దేశం కథ.

పెద్ద నోట్ల రద్దు అనంతరం ఆర్థిక వ్యవస్థపై డిజిటల్ ప్రభావం స్పష్టమవుతోంది. నగదు రహిత లావాదీవీలకు మంచి స్పందన లభించింది. నగదు రహిత లావాదీవీలను ప్రోత్సహించడం తద్వారా దేశాన్ని పరిమిత నగదు సమాజంగా మలచడం ద్వారా మానసిక పరివర్తన సాధించడం, పారదర్శకత, జవాబుదారీతనం సాధించడం లక్ష్యంగా ఈ ప్రయత్నం సాగుతోంది. 'భీమ్' యాప్‌ను ప్రారంభించిన తొలి రెండునెలల కాలంలోనే, 1.5 కోట్ల మంది దీనిని ఉపయోగించడం ఎంతో సంతోషం కలిగించే విషయం. డిజిటల్ లావాదీవీల సదుపాయాన్ని సామాన్య ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం జన ధన్ యోజన ఖాతాదారులతో సహ మొత్తం 30 కోట్ల 'రూపే' (Rupay) కార్డులను జారీ చేసింది. మరో వంక 'లక్కీ గ్రాహక్ యోజన' పరిధిలో 12.5 లక్షల మంది సామాన్య ప్రజలు, 'దిగ్ ధన్' వ్యాపార యోజన పరిధిలో 70 వేల మంది వ్యాపారులు నగదు బహుమతులను గెలుచుకున్నారు. ప్రధానమంత్రి 'గరీబ్ కళ్యాణ్ యోజన' పన్ను ఎగవేత దారులు తమ ఆదాయాలను స్వచ్ఛందంగా ప్రకటించేందుకు ఇచ్చిన చిట్టచివరి అవకాశం, ఆ విధంగా సమకూరిన నిధులను పేద ప్రజల అభ్యున్నతికి ఖర్చు చేయడం జరుగుతుంది. పెద్ద నోట్ల రద్దు, డిజిటల్ విప్లవం సాధనంగా, అవినీతి, నల్ల ధనాన్ని అంత మొందించేందుకు ఒక అద్వితీయ అవకాశాన్ని కల్పించింది. ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేయడం వలన నగదు అవసరాలు గణనీయంగా తగ్గిపోతాయి. ఫలితంగా ఆర్థిక లావా దీవీలలో పారదర్శకత ప్రాధాన్యతను సంత రించుకుంటుంది. డిజిటల్ విధానాలలో చెల్లింపులు చేయడంలో మంచి ప్రవేశం ఉన్నవారు, ఆ అనుభవం లేని వారికి తర్ఫీదు ఇవ్వడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలి. అవినీతి, నల్ల ధనాన్ని సమాజం నుంచి ఏరి వేసి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, అందరి బాధ్యత, సమాజం ముందున్న సాముహిక కర్తవ్యం. ఇది డిజిటల్ ఇండియా కథ.

ప్రధానమంత్రి జన ధన్ యోజన పథకం (PMJDY) కింద చాలా పెద్ద సంఖ్యలో బ్యాంకు ఖాతాలు తెరిచారు. ఈ ఖాతాలు తెరవడం వలన గ్యాస్ సబ్సిడీ నేరుగా DBT లేదా 'పహల్' ద్వారా లబ్ది దారుల ఖాతాలలో జమ చేసే అవకాశం లభించింది. పేద ప్రజలకు ప్రభుత్వం అందించే సబ్సిడీలు నేరుగా వారి ఖాతాలలో జమ చేసే ఈ పథకం ప్రపంచంలోనే అత్యుత్తమ పథకంగా గుర్తింపు పొందింది. మొత్తం ఒక కోటీ 60 లక్షలమంది లబ్ది దారులు సభ్యులుగా ఉన్న ఈ పథకం, ప్రపంచంలో అమలులో ఉన్న నగదు బదిలీ పథకాలు అన్నింటిలో అతి పెద్ద పథకం. ఈ పథకం ప్రధాన లక్ష్యం సబ్సిడీల్లో సంస్కరణలు తీసుకురావడం. అలాగని, సబ్సిడీల రద్దు మాత్రం కాదు. సంస్కరణలను సమర్ధవంతంగా అమలు చేయడం ద్వారా నిజమైన లబ్దిదారులకు మరింతగా మేలు చేయడంతో పాటుగా సబ్సిడీల దుర్వినియోగాన్ని నిరోధించడం లక్ష్యంగా, ఈ పథకం అత్యంత పారదర్శకంగా అమలు చేయడం జరుగుతోంది. ఈపథకాన్ని ప్రారంభించిన నాటి నుంచి, వంట గ్యాస్ సబ్సిడీపై ప్రభుత్వానికి రూ. 22,000 కోట్లు అదా అయింది.

ఆర్థిక రంగంలో తీసుకున్న పెద్ద నోట్ల రద్దు తదితర నిర్ణయాలతో పాటుగా, సార్వజనీన సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ నిర్మాణం దిశగా, ప్రతి పౌరుడు బ్యాంకు కార్యకలాపాల పరిధిలోకి వచ్చేలా అనేక క్రియాశీల నిర్ణయాలను అమలు చేయడం జరిగింది. ఇంత వరకు, 'ప్రధాన మంత్రి జనధన్ యోజన' పథకంలో సుమారుగా 28.13 కోట్ల వరకు ఖాతాలు తెరవడం జరిగింది. తద్వారా నగదు రహిత లక్ష్య సాధనకు అవకాశం చిక్కింది. ప్రధానమంత్రి జన ధన్ యోజన పథకం వలన ఎంత ప్రయోజనం చేకూరిందంటే, దేశానికి స్వాతంత్రం వచ్చినన్నటి నుంచి 2014లో పథకం ప్రారంభమయ్యేనాటికి ఎన్ని బ్యాంకు ఖాతాలు ఉన్నాయో, అంత కంటే ఎక్కువ సంఖ్యలో ఈ రెండు సంవత్సరాలలో ఖాతాలు తెరవడం జరిగింది. ఇది సమ్మిళిత భారత్ కథ.

'పహల్' పథకంతో పాటుగా ప్రభుత్వం, ధనికులు సబ్సిడీ వదులు కోవాలనే ప్రచారాన్ని చేపట్టింది. వార్షిక ఆదాయం రూ.10 లక్షల కంటే ఎక్కువ ఉన్నవారు, స్వచ్ఛంధంగా వంట గ్యాస్ సబ్సిడీ వదులు కోవాలని ప్రధాన మంత్రి పిలుపు నిచ్చారు. అలా, ఆదా అయిన సబ్సిడీ మొత్తంతో 65 లక్షల పేద కుటుంబాలకు ఉచితంగా వంట గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరిగింది. దేశం మొత్తం మీద ఒక కోటి మంది వంట గ్యాస్ వినియోగ దారులు సబ్సిడీని స్వచ్ఛంధంగా వదులు కున్నారు. ప్రభుత్వ ఖజానాకు రూ. 5000 కోట్లు ఆదా అయింది. ఇది అవినీతి రహిత భారత్ కథ.

ఇక 'మేక్ ఇన్ ఇండియా' విషయానికి వస్తే, తయారీ రంగంలో భారత దేశాన్ని ప్రపంచ కేంద్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో

ప్రారంభించిన పథకం ఇది. అంతే కాదు ప్రభుత్వ ప్రధాన పథకాలలో అత్యంత ప్రధానమైన పథకం. దేశ వ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలను విస్తరించి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగు పరచడం, ఉపాధి అవకాశాలను కల్పించడం, భౌగోళిక సమానత్వాన్ని సాధించడం ఈ పథకం ఇతర ప్రధాన లక్ష్యాలు. మరో వంక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్ డీ ఐ) ముందెన్నడూ లేని స్థాయికి చేరుకున్నాయి. 2017 ప్రారంభంలో 3.35 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. కరెంటు ఎకౌంటు లోటును దాటి పోయాయి. 'మేక్ ఇన్ ఇండియా' ప్రారంభమయిన తర్వాత విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు సుమారు 46 శాతం పెరిగాయి. ఇది పెట్టుబడి దారుల అనుకూల కథ.

ఇక 'వస్తు సేవల చట్టం' (GST) విషయానికి వస్తే ఇదొక చారిత్రక చట్టం. సంక్లిష్టంగా మారిన పన్నుల వ్యవస్థను సరళతరం చేయడంతో పాటుగా, వస్తు సేవలకు దేశ వ్యాప్తంగా మార్కెట్ సదుపాయం కల్పించడం, పన్నుల పరిధి, పునాదులను విస్తృత పరచడం తద్వారా ఆర్థిక వ్యవస్థకు బలాన్ని చేకూర్చే లక్ష్యంతో తెచ్చిన వస్తు సేవల పన్ను చట్టం ఆర్థిక సంస్కరణల బాటలో ఒక ముందడుగు. ఈ చట్టం వలన ఎన్నో ప్రయోజనాలున్నాయి. ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. లాజిస్టిక్స్, ఇన్వెంటరి ఖర్చులు తగ్గుతాయి. పన్ను ఎగవేతకు జీఎస్టీ పగ్గాలు బిగిస్తుంది. తయారీ వస్తువుల ధరలు దిగివస్తాయి. 'ఒక దేశం – ఒకే పన్ను' కల ఇప్పుడు సాకారం అయింది. ఇది ప్రభుత్వ దృఢ సంకల్పానికి ఒక తార్కాణంగా నిలుస్తుంది. జీఎస్టి పన్ను పన్నుపై పన్నులా సాగే పన్నుల ప్రవాహానికి అడ్డు కట్ట వేస్తుంది. అంతర రాష్ట్ర పన్నులు, అధిక లాజిస్టిక్ ఖర్చులు., చిందర వందర మార్కెట్ వంటి అనేక ప్రస్తుత సమస్యలకు జీఎస్టీ పరిష్కారం చూపుతుంది. దిగుమతుల విషయంలోనూ జీఎస్టీ మరింత రక్షణ కల్పిస్తుంది. ఇది మారుతున్న భారత దేశం కథ.

సమర్థవంతమైన ఆర్థిక వ్యవస్థ కలను నిజం చేసుకునేందుకు డిజిటల్ ఇండియా కాంపైన్‌ను ప్రభుత్వం చేపట్టింది. డిజిటల్ రంగంలో మౌలిక సదుపాయాల కల్పన, డిజిటల్ అక్షరాస్యతను ముందుకు తీసుకు పోవడం డిజిటల్ ఇండియా లక్ష్యం. ఈ–గవర్నెన్స్ ప్రవేశంతో ఒక వంక పరిపాలనా సామర్థ్యం, పరిపాలనలో పారదర్శకత పెరుగుతాయి. మరో వంక ఎంతో సమయం ఆదావుతుంది. ప్రస్తుతానికి ఈ కార్యక్రమం ప్రారంభ దశలో ఉంది. వివిధభాషా వేదికలకు డిజిటల్ కార్యకలాపాలు విస్తరించి గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్నెట్ సదుపాయం కల్పించడం ద్వారా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోయే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే, తగినంతగా మౌలిక సదుపాయాల అవసరం ఉందన్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించింది. అందుకే, 2.5లక్షల గ్రామా పంచాయతీలను ఇంటర్నెట్‌తో అనుసంధానం చేసేందుకు భారత్ బ్రాడ్ బ్రాండ్ ఏర్పాటుకు నడుం బిగించింది. ఆ ప్రక్రియ ప్రారంభమైంది. వేగంగా ముందుకు సాగుతోంది. 2017 జనవరి 29 నాటికి 76,089 గ్రామ పంచాయితీలలో 1,72,257 కిలో మీటర్ల మేర ఆప్టికల్ ఫైబరు కేబుల్ వేయడం జరిగింది. 16,355 గ్రామ పంచాయితీలకు బ్రాడ్ బ్రాండ్ సదుపాయం కలిపించడం జరిగింది. ఇది డిజిటల్ ఇండియా కథ.

ప్రభుత్వానికి పర్యాయపదం అనిపించే ప్రభుత్వ కార్యక్రమం స్వచ్ఛ భారత్ అభియాన్. 2019 నాటికి బహిరంగ మల విసర్జన రహిత దేశంగా తీర్చిదిద్దాలనే బృహత్తర లక్ష్యంతో చేపట్టిన ఈ పథకం నిస్సందేహంగా పరివర్తన దిశగా వేసిన ఒక భారీ ముందడుగు, ఈ పథకం పరిధిలో వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణం ఎన్నో రెట్లు పెరిగింది. ఇక ఇప్పుడు మరుగుదొడ్ల వినియోగానికి అడ్డుగా నిలుస్తున్న, తరతరాలుగా వస్తున్న అలవాట్లు, కుల,మత కట్టుబాట్లను తొలిగించే మానసిక పరివర్తనపై ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించింది. ఈ పథకం ప్రారంభమైన నాటి నుంచి ఇంతవరకు 4 కోట్లకు పైగా మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది. 573 నగరాలు, పట్టణాలు, 1,88,008 గ్రామాలు 130 జిల్లాలను ఇంతవరకు బహిరంగ మల విసర్జన రహిత జిల్లాలుగా ప్రకటించారు. ఇది స్వచ్ఛ భారత్ కథ.

యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అవసరమైన నైపుణ్య శిక్షణయిచ్చి, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ఉద్దేశించిన మరో పథకం 'ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన' (PMKVY). 'కౌశల్ భారత్ – కుశల్ భారత్' నినాదంతో అడుగులు వేస్తున్న ఆ పథకం పరిధిలో 2016 ఆర్థిక సంవత్సరంలో 19.85 లక్షల మంది యువతీ యువకులు నైపుణ్య శిక్షణ పొందారు. 2.49 లక్షల మంది ఉపాధి పొందారు. ఇందుకు గాను 596 జిల్లాలలో 8479 శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇది నైపుణ్య భారత్ కథ.

'కనిష్ట ప్రభుత్వం గరిష్ట పరిపాలన' ఒక నినాదంలా కాకుండా, ఒక విశ్వాసంగా ప్రభుత్వం ముందుకు తీసుకు పోతోంది. ప్రభుత్వ పాలనా సంస్కృతిలో వచ్చిన మార్పులలో ఇది స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుత ప్రభుత్వ నాయకత్వం పరిపాలనలో వృత్తి నైపుణ్యానికి ప్రాధాన్యత ఇస్తోంది. కార్పొరేట్ తరహాలో పరిపాలన సాగించేందుకు నూతన సంస్కృతిని ప్రవేశ పెడుతోంది. మంత్రులు, ఉన్నతాధికారులతో

తరచూ సమీక్షా సమావేశాలు నిర్వహించడం, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా దేశం మొత్తంలో ఉన్న సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించడం ఈ ప్రభుత్వ ప్రత్యేకత. ప్రభుత్వ యంత్రాంగంలో సర్వ వ్యాపితంగా విస్తరించిన అవినీతి, అలసత్వం, జాప్యం, పరిపాలనా పరమైన అవరోధాలను తొలిగించడం ప్రస్తుత ప్రభుత్వం సాధించిన ఒక పెద్ద విజయం. అందుకు సజీవ సాక్ష్యం, కోల్ బ్లాక్స్ వేలం. ఇది పారదర్శక భారత్ కథ.

ఋతు పవనాల రాక పోకలలో ఒడిదుడుకులు ఎన్ని వచ్చినా, మన రైతులు నిలదొక్కుకునేందుకు వీలుగా ప్రభుత్వం వ్యవసాయ రంగంలో ప్రధాన మంత్రి 'ఫసల్ బీమా యోజన', ప్రధానమంత్రి 'కృషి సించాయి యోజన', భూసార పరీక్ష కార్డుల పథకం, వేపపూత పూసిన యూరియా, కనీస మద్దతు ధరలను పెంచడం వంటి అనేక చర్యలు, కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. ''ప్రతి బొట్టు కు మరింత ఫలసాయం" (Per Drop More Crop) పథకం ద్వారా 2014-17 మధ్య కాలంలో ఇంచుమించుగా 15.86 లక్షల ఎకరాలను సూక్ష్మ సేద్య (మైక్రో ఇరిగేషన్) పరిధిలోకి తీసుకురావడం జరిగింది. అలాగే, ఈ మూడేళ్ళ కాలంలో 6.20 కోట్ల భూ ఆరోగ్య కార్డులు పంపిణీ జరిగింది. పంటల బీమాకు సంబంధించి, 23 రాష్ట్రాలలో 2016-17 ఖరీఫ్‌లో 390 లక్షల మంది రైతులు బీమా పరిధిలోకి వచ్చారు. 386 .75 హెక్టార్ల పంటకు బీమా రక్షణ లభించింది. ఈ బీమా మొత్తం రూ.1,41,883. 30 కోట్లు. 2016-17 రబీలో 167 లక్షల రైతులు, రూ. 71,728.59 మేర 193.35 హెక్టార్ల పంటను ఇంతవరకు బీమా చేయించు కున్నారు. 'అన్న దాత' పట్ల ప్రభుత్వానికి గల చిత్త శుద్ధిని ఈ అంకెలే చెబుతున్నాయి.

మౌలిక వసతుల కల్పన విషయానికి వస్తే స్మార్ట్ సిటీస్ ప్రాజెక్టు, అమృత్ మిషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, రుణ అనుసంధాన సబ్సిడీ పథకం, ప్రధానమంత్రి సంసద్ ఆదర్శ గ్రామ యోజన, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, తదితర పథకాలు ఈ రంగంలో పనితనాన్ని ఎంతగానో పెంచాయి.

సమాజంలోని వివిధ వర్గాలువారు బాలికలే కావచ్చు, వృద్ధులే కావచ్చు లేదా రైతులు, బలహీన వర్గాలు, పట్టణ లేదా గ్రామీణ ప్రాంత ప్రజలు వారు ఎవరైనా కావచ్చు అన్ని వర్గాల మధ్య సమతుల అభివృద్ధి సాధన కోసం ప్రభుత్వం బేటి పడావ్ బేటి బచావో, అటల్ పెన్షన్ యోజన, జీవన జ్యోతి బీమా యోజన, కృషి సించాయి యోజన, ముద్రా బ్యాంకు యోజన, సుకన్య సమృద్ధి యోజన, నయి మంజిల్ యోజన వంటి అనేక పథకాలను అమలు చేస్తోంది. ప్రభుత్వ పథకాలు సమాజంలోని అన్ని వర్గాలను స్పృజించాయి. వారి జీవితాలను సులభతరం చేశాయి. ఇది పరివర్తన భారత ఫలాలను అనుభవిస్తున్న పేద బడుగు బలహీన, రైతులు, మహిళల కథ.

విదేశాంగ విధానం విషయనికి వస్తే, ప్రభుత్వం క్రియాశీలంగా ముందుకు సాగుతోంది. రెండు సంవత్సరాలకు కొంచెం అటు ఇటు కాలంలో ప్రధానమంత్రి 6 ఖండాలలోని 50కి పైగా దేశాలలో పర్యటించారు. ప్రధాన మంత్రి, మంత్రి వర్గం ప్రమాణ స్వీకారానికి సార్క్ సభ్యదేశాల నాయకులందరినీ ఆహ్వానించడం ద్వారా, నూతన ప్రభుత్వం ఇరుగు పొరుగు దేశాలలో స్నేహ సంబంధాలను కోరుకుంటోంది అనే చక్కని సందేశాన్ని దౌత్య వర్గాలకు పంపడం జరిగింది. ప్రధాన మంత్రి తమ తొలి విదేశీ పర్యటనకు భూటాన్ ఎంచుకోవడం ద్వారా మన దేశం ఇరుగు పొరుగు దేశాలతో స్నేహ సంబంధాలను కోరుకుంటోంది అనే విషయానికి మరింత బలం చేకూరింది. అలాగే, ప్రధాన మంత్రి ఇరుగు పొరుగు దేశాలు అన్నిటిలో కనీసం ఒక్కసారి అయినా పర్యటించి స్నేహ ధర్మాన్ని చాటి చెప్పారు.

పాకిస్తాన్ నుంచి దిగుమతి అవుతున్న ఉగ్రవాదం విషయంలో, గతంలో మన దేశం అనుసరిస్తూ వచ్చిన వ్యూహాత్మక సంయమనం స్థానంలో ప్రతిస్పందన గట్టిగా ఉంటుందని పొరుగు దేశానికి స్పష్టం చేయడం జరిగింది. అదే విధంగా మన దేశం పాకిస్తాన్‌తో ద్వైపాక్షిక చర్చలను మాత్రమే కోరుతోందని, వేర్పాటు వాదులతో చర్చలను ఎట్టి పరిస్థిలో అనుమతించేదిలేదని స్పష్టం చేసింది. విదేశాంగ శాఖ కార్యదర్శుల స్థాయిచర్చలను రద్దుచేయడం, ప్రాంతీయ సదస్సు (పాకిస్తాన్‌లో సార్క్ సదస్సు) నుంచి వైదొలగడం ద్వారా ఇదే విషయాన్ని మన దేశం ప్రపంచ దేశాలకు స్పష్టంచేసిది, మన సైన్యంపై పాక్ జరిపిన దాడులకు మెరుపు దాడులతో మన సైన్యం సమాధానం ఇచ్చింది. సార్క్ సదస్సు నుంచి వైదొలగడం ద్వారా మన దేశం ప్రధాన ప్రపంచ దేశాలకు, శక్తులకు పాకిస్తాన్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించే తీర్మానాలను పరిశీలించేలా చేయగలిగింది.

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో మన దేశానికి శాశ్వత సభ్యత్వం విషయంలో వివిధ దేశాలతో చర్చలు, సంప్రదింపులు జరిపి గట్టి మద్దతు కూడ కట్టడంలో మన విదేశాంగ శాఖ చాలా వరకు సఫలీకృతం అయింది. అదే విధంగా న్యూక్లియర్ సప్లై గ్రూప్‌లో సభ్యత్వం విషయంలోనూ ప్రగతిని సాధించింది. బ్రిక్స్, సార్క్, BIMSTEC వంటి ప్రాంతీయ మండళ్ళలో మన దేశం పాత్ర ఫలవంతంగా ముదుకు సాగుతోంది. పారిస్‌లో జరిగిన పర్యావరణ సదస్సు, ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) వాణిజ్య సదస్సులలో, మన దేశం అభివృద్ధి చెందుతున్న దేశాల తరపున తన వాణిని బలంగా వినిపించగలిగింది.

ప్రస్తుత ప్రభుత్వ హయంలో భారత్–అమెరికా సంబంధాలలో గుణాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. అమెరికా నాయకత్వంతో సంబంధాలను మెరుగు పరచుకునే లక్ష్యంతో మన ప్రధానమంత్రి క్రియాశీలక చర్యలు తీసుకున్నారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు ఒబామాతో ప్రధాన మంత్రి 24 నెలల్లో 6 మార్లు సమావేశ మయ్యారు. అమెరికాలో మూడు సార్లు పర్యటించారు. ఉభయ దేశాల మధ్య రక్షణ సంబంధాలు మరింత పటిష్టంగా ముందుకు సాగుతున్నాయి. అదే విధంగా మన దేశానికీ సాంప్రదాయ మిత్ర దేశాలు జపాన్, రష్యాలతో ప్రభుత్వం నిరంతర పూర్వ సంబంధాలను కొనసాగిస్తోంది. ఫలితంగా, దక్షిణ ఆసియాపై ఆధిపత్యం కోసం చైనా సాగిస్తున్న ప్రయత్నాలను మన దేశం కట్టడి చేయగలిగింది. దక్షిణ ఆసియా ప్రాంతంలో చైనా ఆధిపత్యాన్ని నిలువరించడంలో తాపీ, ఛాబహార్ వంటి ప్రాజెక్టు ఒప్పందాలు ఉపకరిస్తాయి.


సంప్రదాయ మిత్ర దేశాలతో చెలిమిని కొనసాగిస్తూనే, మధ్య ఆసియా, ఆఫ్రికా ప్రాంతాలలో బలమైన శక్తులుగా ఎదుగుతున్న, సహజ వనరులు, వ్యూహాత్మక ప్రాధాన్యత గల దేశాలతో సంబంధాలను మెరుగు పరుచుకునే ప్రయత్నాలు కొనసాగు తున్నాయి. సహజ నాయకత్వ సాధన దిశగా మన దేశం అడుగులు వేస్తోంది. ఇది ఆవిష్కృతమవుతున్న బలమైన భారత కథ.

నేపాల్‌లో భూకంపమే కానీయండి, యెమెన్‌లో భారతీయులు చిక్కుబడి పోయిన సంఘటనే కానీయండి, లేదా కశ్మీర్ వరదలు, కేరళ దేవాలయంలో అగ్ని ప్రమాదం సంఘటన, సందర్భం ఏదైనా, ప్రభుత్వం తక్షణం సహాయ సహకారాలను అందిస్తోంది. అంతర్జాతీయ యోగ దినోత్సవం వంటి కార్యక్రమాల ద్వారా మన దేశం సున్నిత మేధా శక్తి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందుతోంది. ఇది సంరక్ష భారత్ కథ.

గత మూడు సంవత్సరాలలో దేశ భవిష్యత్ అభివృద్ధికి అవసరమైన పునాదులు వేయడం జరిగింది. దేశ నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన చర్యలకు సంబంధించిన వివరాలను విలేకరుల సమావేశాలు, టీవీ, రేడియో, వార్తాపత్రికలు, సోషల్ మీడియా ద్వారా బలంగా ప్రజలలోకి తీసుకుపోవడం జరుగుతోంది. స్వయంగా ప్రధానమంత్రి ప్రతినెలా ఆకాశ వాణి ప్రసారం చేసే 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మాట్లాడుతున్నారు. తమ మనసులోని మాటను ప్రజల ముందు ఉంచుతున్నారు. ప్రభుత్వం, ప్రతిపక్షం, ప్రభుత్వ యంత్రాంగం, కార్పొరేట్ రంగం, ప్రజలు ఒకరని కాదు అందరం మనందరం కలిసి పనిచేస్తే మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా, ప్రపంచ అగ్రగామి దేశంగా ఎదగాలనే మనందరి కల నిజం అవుతుంది, ఇది సమాచార భారత్ కథ.

మనం ఇప్పుడు మన కథను మళ్ళీ చెప్పుకోవాలి. ప్రాచ్య దేశాలు రంగు కళ్ళద్దాలతో, ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు పాతరేసిన సోషలిజం రోజులలో ఏర్పరచుకున్న నిశ్చల స్వరూపం నుంచి చూస్తున్న చూపును తిప్పుకుని వాస్తవ పరిస్థితులను గమనించవలసిన సమయం ఆసన్నమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ త్రికరణ శుద్ధిగా నిర్మిస్తున్న కొత్త శక్తుల నూతన భారత దేశాన్ని చూపే కథలలో ఇవి కొన్ని మాత్రమే. ఇది మిషన్ మోదీ కథ – అభివృద్ధి చెందుతున్న భారత దేశం కథ.

## పాఠకుల స్పందన



**History SK?** @bricks2017 Mar 16
More
**@TeluguYojana Nice News**
0 replies 0 retweets 0 likes

## యోజన చందా ఆన్‌లైన్‌లో

భారత ప్రభుత్వ ప్రచురణల విభాగం వారి యోజన, ఇతర పత్రికలకు చందాను ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు. www.Bharatkosh.gov.in వెబ్ సైట్‌లో Publications' Divistion వారి linkను క్లిక్ చేసి సూచనలను అనుసరించండి. చెల్లింపులు నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ ద్వారా చెయవచ్చు. చందా వివరాలు సంవత్సరానికి రూ. 230/–, రెండు సంవత్సరాలకు రూ. 430/–, మూడు సంవత్సరాలకు రూ. 610/–లు.

*సీనియర్ ఎడిటర్*

# గ్రామీణాభివృద్ధి జీవనోపాధుల ద్వారా జీవితాల్లో పరివర్తన

అమర్జీత్ సిన్హా



**ప్రధానమంత్రి గ్రామీణ రహదారుల పథకంలో భాగంగా 2011-14 మధ్య రోజుకు 73.5 కిలోమీటర్ల రహదారులు నిర్మించారు. అయితే, 2014-16 మధ్య రోజుకు 100 కిలోమీటర్లదాకా నిర్మాణం జరగ్గా, 2016-17లో అది 130 కిలోమీటర్లకు పెరగడం ఈ దిశగా సాగిన కృషికి నిదర్శనం. పేదరికంలోని బహుళ కోణాలను ఏకకాలంలో పరిష్కరించడం ద్వారా 50వేల పేదరికరహిత గ్రామ పంచాయతీలు/5వేల గ్రామీణ సముదాయాలను అభివృద్ధి చేసి, సంతృప్త స్థితిని సాధించాలని మంత్రిత్వశాఖ ప్రతిపాదించింది.**

సుస్థిర ఆర్థికవృద్ధి, మానవాభివృద్ధి సాధనలో గ్రామీణాభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు పునరుత్తేజితమై వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల్లో విభిన్న జీవనోపాధి అవకాశాలు కల్పించగలిగితే గ్రామీణ పేదరికం తగ్గింపు ప్రక్రియ అమిత వేగం అందుకుంటుంది. భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదగడమన్నది గ్రామీణ పేదరికం, గ్రామీణాభివృద్ధి సవాళ్లను సమర్థంగా పరిష్కరించడంపైనే ఆధారపడి ఉంది. అందుకే వైవిధ్య జీవనోపాధుల ద్వారా గ్రామీణుల జీవితాల్లో పరివర్తనాత్మక మార్పు తేవడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. అలాగే గ్రామీణుల శ్రేయోజీవనం దిశగా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపైనా దృష్టి సారించింది. సమ్మిళిత గ్రామీణాభివృద్ధి లక్ష్య సాధనతో మాత్రమే సుస్థిర మానవాభివృద్ధి సాధ్యం.

2. గ్రామీణ పేదరికంలో అనేక కోణాలున్నాయి. వీటన్నిటినీ ఏక కాలంలో సమర్థంగా పరిష్కరించాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఇల్లు లేనందువల్ల ఓ కుటుంబం పేదది కావచ్చు; విద్య లేకపోవడం, నైపుణ్యలేమి పేదరికానికి కారణమై ఉండవచ్చు; ఆస్తులేవీ లేకపోవడమే బీదరికం కావచ్చు; అనారోగ్య పీడితులైనందువల్ల పేదరికం ఆవరించి ఉండవచ్చు. అనేక రకాల కారణాలు, బహుళ కోణాలు శక్తియుక్తులను ప్రభావితం చేస్తాండటంవల్ల తన మానవీయ సామర్థ్యం మేరకు ఒక వ్యక్తి పూర్తిస్థాయి అభివృద్ధి చెందలేకపోవచ్చు. ఇన్ని కోణాలున్న నేపథ్యంలో ప్రతి గ్రామీణ కుటుంబం పూర్తిస్థాయిలో తమ మానవీయ సామర్థ్యం మేరకు పురోగమించేలా, ఆర్థికవృద్ధి సాధించేలా అవకాశాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధి సాధనలో నిజమైన సవాలు.

3. పేదరికంలోని భిన్న కోణాలను పరిష్కరించడమే ధ్యేయంగా లక్షకోట్ల రూపాయల వార్షిక బడ్జెట్‌తో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ ముందడుగు వేస్తోంది. పేద కుటుంబాల సంక్షేమం, మెరుగైన జీవనోపాధికి భరోసా దిశగా ఇతర మంత్రిత్వశాఖల సమన్వయంతో కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా మంత్రిత్వశాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలలో ఖర్చు చేస్తున్న

కార్యదర్శి, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ.
E-mail: secyrd@nic.in

నిధులన్నిటినీ కలిపితే ఆ నిధులను ఏడాదికి 3-4 లక్షల కోట్ల రూపాయల దాకా పెంచవచ్చు.

4. కరువు పరిస్థితుల దృష్ట్యా జల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడంతో సమీకృత వ్యవసాయ వ్యవస్థ రూపకల్పనపై దృష్టి సారించేందుకు అది దోహదపడింది. పంటల సాగుతోపాటు ఉద్యాన సాగు, పశుసంవర్ధకానికి ప్రోత్సాహంసహా వ్యవసాయేతర ఉపాధి కల్పన కూడా ఇందులో భాగమైంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) కింద రూపుదిద్దుకునే వనరులను జీవనోపాధి కల్పనకు అనువైనవిగా ప్రభుత్వం పరిగణించింది. పేదలకు విభిన్న జీవనోపాధి కల్పించడం కోసం వాటిని వినియోగించేలా కృషిచేస్తోంది. ఇటీవల అమలు చేస్తున్న కార్యక్రమ సమ్మేళన మార్గదర్శకాల్లో భాగంగా ఉపాధి హామీ పథకపు వనరులను శాస్త్రీయ, సాంకేతిక ప్రాతిపదికన "పర్వత ప్రాంతాల నుంచి లోయలదాకా" అనే సూత్రం మేరకు జల పరీవాహక ప్రాంతాలలో వినియోగించనుంది.

5. దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన – జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం (DAY-NRLM) కింద మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సూక్ష్మరుణ ప్రణాళిక అమలవుతోంది. దీని కింద కుటుంబాల ఆర్థిక కార్యకలాపాలకు ప్రభుత్వం వ్యవస్థాగత రుణపరపతి కల్పిస్తోంది. దేశవ్యాప్తంగా దాదాపు 3.6 కోట్లమంది మహిళలు సభ్యులుగాగల 31 లక్షలకుపైగా సంఘాలు ఇందులో భాగస్వాములు. వీటితోపాటు గ్రామీణ సంస్థలు, సామాజిక సమన్వయ కర్తలతో ప్రభావవంతమైన సామాజిక మూలధనం రూపుదాల్చింది. బ్యాంకుల అనుసంధానంతో గడచిన మూడేళ్లలో ఈ సంఘాల్లోని మహిళలు రూ.85 వేల కోట్లకుపైగా రుణ పరపతిని వినియోగించుకున్నారు. ఈ వనరులలో అధికశాతాన్ని పేద కుటుంబాల ఆదాయం మెరుగుపరచే విభిన్న జీవనోపాధుల కల్పనకు వినియోగించారు. జాతీయ ఉపాధి హామీ పథకం వనరులను గొర్రెల పెంపకం షెడ్లు, కోళ్లఫారాలు, పశువుల కొట్టాలు, పంటకుంటలు సహా లబ్ధిదారుల వ్యక్తిగత తవ్వకపు బావుల నిర్మాణం కోసం వినియోగించారు. ఆ మేరకు వారి ఆదాయం పెంచడం లక్ష్యంగా విభిన్న జీవనోపాధి మార్గాల కల్పనకు వనరులు సద్వినియోగమయ్యాయి.

6. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలు తీరు... 2016-17- అనేక గ్రామీణాభివృద్ధి పథకాల కింద 2016-2017లో లక్ష్యసాధన అత్యంత గణనీయ స్థాయిలో ఉంది. ప్రధానమంత్రి గ్రామీణ రహదారుల పథకం (PMGSY)లో భాగంగా 2011-14 మధ్య రోజుకు 73.5 కిలోమీటర్ల రహదారులు నిర్మించారు. అయితే, 2014-16 మధ్య రోజుకు 100 కిలోమీటర్లదాకా నిర్మాణం జరగ్గా, 2016-17లో అది 130 కిలోమీటర్లకు పెరగడం ఈ దిశగా సాగిన కృషికి నిదర్శనం. అదేవిధంగా గ్రామీణ గృహనిర్మాణంలో భాగంగా ఇందిరా ఆవాస పథకం (IAY)కింద అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణం పూర్తికి ప్రాధాన్యం ఇచ్చారు. దీంతోపాటు ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస పథకానికి (PMAY-G) 2016 నవంబరు 20న ప్రధానమంత్రి శ్రీకారం చుట్టగానే ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు. ఇప్పటిదాకా 32.14 లక్షల ఇళ్లను నిర్మించినట్లు రాష్ట్రాలు నివేదించాయి. దీన్నిబట్టి 2011-14 మధ్య సగటున పూర్తయిన ఇళ్ల సంఖ్యతో పోలిస్తే ఇది రెండుమూడు రెట్లు అధికం. జాతీయ ఉపాధి హామీ పథకంలోనూ లోగడ 25-35 లక్షల పనులు పూర్తిచేయగా, 2016-17లో 52 లక్షల పనులు పూర్తి కావడం విశేషం. ఈ పథకం కింద తొలిసారిగా మొత్తం 88 లక్షల సామాజిక ఆస్తులను భౌగోళికంగా గుర్తించి నిర్ధారించారు. మొత్తంమీద 2016-17లో వివిధ పథకాల కింద సాధించిన విజయాల ప్రధానాంశాలు కిందివిధంగా ఉన్నాయి:-

### ప్రధానమంత్రి గ్రామీణ రహదారుల పథకం (PMGSY)

* 2016-17లో పీఎంజీఎస్‌వై కింద రికార్డు స్థాయిలో 47,350 కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులు నిర్మించారు. గడచిన ఏడేళ్లతో పోలిస్తే ఒకే ఒక్క ఏడాదిలో ఇంత భారీస్థాయిలో రహదారులు నిర్మించడం విశేషం.
* ఈ 47,350 కిలోమీటర్ల గ్రామీణ రహదారుల నిర్మాణంతో 11,614 ఆవాసాలకు అనుసంధానం కల్పించారు (అంటే ఒకేఒక్క ఏడాదిలో సగటున రోజుకు 32 ఆవాస ప్రాంతాల సంధానం సాగిందన్నమాట). ఏడేళ్లలో పీఎంజీఎస్‌వై కింద ప్రగతిని సంఖ్యారీత్యా పరిశీలిస్తే ఒకే ఏడాదిలో 11,606 ఆవాస ప్రాంతాలు సంధానమయ్యాయి.
* గ్రామీణ రహదారుల నిర్మాణంలో ''కర్బన ఉద్గారత'', పర్యావరణ కాలుష్యం తగ్గింపుపై దృష్టి సారించారు. దీంతోపాటు తక్కువ ఖర్చు, పనులకాలం కొనసాగింపును కూడా దృష్టిలో ఉంచుకున్నారు. ''హరిత సాంకేతికత''ను ప్రోత్సహిస్తూ వ్యర్థ ప్లాస్టిక్, భూ-వస్త్ర

విశేషం, ఫ్లైయాష్, ఇనుము–రాగి లోహాల మడ్డి వంటి సంప్రదాయేతర సామగ్రిని గ్రామీణ రహదారుల నిర్మాణంలో వినియోగించారు.

* మొత్తంమీద 2016–17 మధ్య పీఎంజీఎస్‌వై కింద పూర్తిచేసిన రహదారుల నిర్మాణంలో 4113.13 కిలోమీటర్ల మేర హరిత సాంకేతికతను వినియోగించారు.

## మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS)

జాతీయ ఉపాధి హామీ పథకం 2016–17 ఆర్థిక సంవత్సరంలో జల సంరక్షణపై ప్రధానంగా దృష్టి సారించడంతోపాటు అపూర్వ పాలన పరివర్తనను నమోదుచేసింది. ఉపాధి పనివారిలో 82 శాతానికిపైగా (9.1కోట్ల మంది) ఉపాధిహామీ సాఫ్ట్‌వేర్‌ద్వారా తమ ఆధార్ సంఖ్యను నమోదు చేసుకున్నారు. మరో 4.6 కోట్లమంది ఆధార్ ప్రాతిపదిక చెల్లింపుల పరిధిలోకి వచ్చారు. వేతన చెల్లింపులలో 96శాతం బ్యాంకు లేదా తపాలా పొదుపు ఖాతాలద్వారా సాగాయి. దేశవ్యాప్తంగా 89 లక్షలకుపైగా సామాజిక ఆస్తులను భౌగోళికంగా గుర్తించి నమోదు చేశారు. కచ్చితమైన తనిఖీద్వారా అక్రమమైనవిగా గుర్తించిన 93లక్షల ఉపాధి కార్డులను రద్దుచేశారు. లోటు వర్షపాత ప్రాంతాల్లో కరువు నివారణ, జలసంరక్షణ పనులు భారీగా చేశారు. పేదరిక పీడిత ప్రాంతాల్లో ఇలా డిమాండ్ మేరకు ఉపాధి కల్పనసహా దీర్ఘకాలిక ఆస్తుల సృష్టితో జీవనోపాధి భద్రతకు భరోసా లభించింది. తద్వారా ఉపాధి హామీ పథకం అద్భుత పాలన విధానాలతో ఆవిష్కృతమైంది. సవరించిన కార్మిక బడ్జెట్‌తో పోలిస్తే అంతకన్నా ఎక్కువగా 230 కోట్ల వ్యక్తిగత పనిదినాలను ఈ పథకం సాకారం చేసింది. తాత్కాలిక వ్యయం కింద (కేంద్ర, రాష్ట్రాలు సంయుక్తంగా) 2016–17లో రూ.58,056 కోట్లు వెచ్చించగా, ఈ పథకం ప్రవేశపెట్టాక ఏ ఏడాదిలోనూ తాత్కాలిక వ్యయం ఈ స్థాయిలో నమోదు కాలేదు. అంతేకాదు... వేతన ఉపాధి పొందినవారిలో మహిళలు 56 శాతంగా నమోదు కావటం కూడా ఇదే ప్రథమం.

కరువుపీడిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి సమావేశాల ఫలితంగా జల సంరక్షణ కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఆయా రాష్ట్రాలలో ఉపాధి హామీ వనరులతో జల సంరక్షణను ప్రభుత్వాలు చేపట్టాయి. రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి జల స్వావలంబన పథకం కింద 3,200 గ్రామాలను కరువురహితం చేసేందుకు 92,000 నిర్మాణాలు పూర్తిచేశారు. జార్ఖండ్‌లోని ప్రతి రెవెన్యూ గ్రామంలో వంటకుంటల సముదాయాలను నిర్మించారు. ఆంధ్రప్రదేశ్‌లో పంటకుంటలకు ప్రాధాన్యమిస్తూ 'నీరు–చెట్టు' పథకం అమలు చేశారు. తెలంగాణలో మిషన్ కాకతీయ పేరిట చెరువుల మరమ్మతు చేపట్టారు. మధ్యప్రదేశ్‌లో కపిలధార పేరిట తవ్వకపు బావులు నిర్మించారు. మహారాష్ట్రలో జలయుక్త షివర్ పేరిట, ఇతరత్రా జల సంరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. జీవనోపాధి భద్రత దిశగా కరువు నివారణ కోసం చేపట్టిన ఈ చర్యలన్నిటికీ ఉపాధి హామీ పథకం నిధులు ఒక వనరుగా పనికొచ్చాయి. ఇక 2016–17 ఆర్థిక సంవత్సరంలో 5.66 లక్షల పంటకుంటలతోపాటు 15.47 లక్షల జల సంరక్షణ పనులు పూర్తయ్యాయి. ఉపాధి హామీ పథకం కింద 2015–16, 2016–17 సంవత్సరాలలో 90 లక్షల హెక్టార్లమేర సాగునీటి సామర్థ్యం సృష్టించినట్లు ఈ పథకం అమలు పరిశీలనకు కొత్తగా ప్రవేశపెట్టిన 'వార్షిక పనితీరు ఫలితాల నివేదిక' వెల్లడించింది.

ఉపాధి హామీ పథకం కింద జీవనోపాధి భద్రతలో భాగంగా వ్యక్తిగత ప్రయోజన పథకాలకూ (14.61 లక్షలమంది లబ్ధి పొందారు) భారీగా ప్రోత్సాహం లభించింది. ఈ మేరకు 2016–17లో కోళ్ల పరిశ్రమ, గొర్రెల పెంపకం, పాడి పశుపోషణ, పంటకుంటలు, తవ్వకపు బావులు, గృహనిర్మాణానికి మద్దతు, ఇళ్లలో మరుగుదొడ్ల నిర్మాణం తదితరాలకూ ఆలంబన లభించింది. అలాగే సంయుక్త చొరవలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తమిళనాడులోని 11వేల గ్రామాలలో వ్యర్థాల నిర్వహణకు చర్యలు తీసుకుంది. దీంతోపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాలలో తడి వ్యర్థాల నిర్వహణకోసం 4 లక్షలకుపైగా 'మ్యాజిక్ పిట్'లను నిర్మించింది. నైపుణ్యం లేని ఉపాధి పనివారికి శిక్షణ కోసం గ్రామీణ స్వయం ఉపాధి కల్పన కేంద్రాలలో 29,704 మందికి శిక్షణ ఇప్పించింది. ఈ చొరవతో విద్యార్హతలేవీ లేకపోయినా 3,812 మంది సాంకేతిక నిపుణులుగా రూపొందారు. మరో 3000 మంది వేతనసహిత ఉపాధి ఆధారిత శిక్షణతోపాటు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ గ్రామీణ నైపుణ్య పథకం (DDUGKY) కింద ఉపాధి పొందగా, 'ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస పథకం' కింద గ్రామీణ తాపీ పనివారికీ శిక్షణ లభించింది.

ప్రధానమంత్రి 2016 నవంబరు 20న 'ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస పథకం' ప్రారంభించారు. గ్రామీణుల అవసరాలు, కుటుంబాల ఆకాంక్షలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణమే ఈ కొత్త కార్యక్రమం లక్ష్యం. తదనుగుణంగా ప్రతి ఇంటికీ వ్యయాన్ని పెంచడంతోపాటు స్థానిక ప్రణాళిక మేరకు, స్థానిక సామగ్రితో నిర్మించుకునే వెసులుబాటు కల్పించారు. వంటిల్లు, మరుగుదొడ్డి, వంటగ్యాస్–విద్యుత్ కనెక్షన్లు, సంయుక్త నీటి సరఫరాసహా లబ్ధిదారులు తమ ఇంటి రూపాన్ని తామే తయారుచేసుకుని, తమ

అవసరాల మేరకు నిర్మించుకునేందుకు ఈ కొత్త కార్యక్రమం అనుమతిస్తుంది. నాణ్యమైన నిర్మాణం కోసం గ్రామీణ తాపీ మేస్త్రీలకు శిక్షణ కార్యక్రమం కూడా ప్రారంభించారు.

## ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస పథకం-గృహం నుంచి స్వగృహానికి...

ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస పథకం (PMAY-G) కింద 2016-17 ప్రాధాన్యాల మేరకు లబ్ధిదారుల ఎంపిక, సమాచార సాంకేతికత/ప్రత్యక్ష నగదు బదిలీ వేదిక ఏర్పాటు, అంతరిక్ష పరిజ్ఞాన వినియోగం, గ్రామీణ మేస్త్రీలకు శిక్షణ కార్యక్రమం, ఇళ్ల రూపురేఖల వర్గీకరణ ఖరారు వంటివన్నీ పూర్తయ్యాయి. దీంతోపాటు ఐఏవై కింద నాలుగేళ్లుగా నిలిచిపోయిన 36 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తికీ ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. గ్రామీణ గృహ నిర్మాణంకోసం లోగడ జిల్లాకు 2 నుంచి 20దాకా బ్యాంకు ఖాతాలుండగా పాలన సంస్కరణల్లో భాగంగా రాష్ట్రస్థాయిలో ఒకే ప్రధాన ఖాతాను ఏర్పాటుచేశారు. ఇప్పుడీ ఖాతానుంచి ఆవాస్ సాఫ్ట్-ప్రజాధన నిర్వహణ వ్యవస్థ (PFMS) వేదికద్వారా ఎలక్ట్రానిక్ పద్ధతిలో లబ్ధిదారుల ఖాతాలకు సొమ్ము నేరుగా చేరుతోంది.

ఈ పథకం కింద ప్రాధాన్యీకరణ, పారదర్శక విధానంలో 2022 వరకూ లబ్ధిదారులను ఎంపికచేశారు. మూడు వడపోత ప్రక్రియల ఫలితంగా నిరాశ్రయులు, శిథిలగృహాల్లో నివసించే నిజమైన పేదలే ఎంపికయ్యారు. దుర్బల వర్గాలతోపాటు మహిళలు కూడా పెద్ద సంఖ్యలో ఎంపికయ్యారు. ఇక విపత్తులను తట్టుకోగలిగే గృహ నిర్మాణ రీతులను ఖరారు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని ఉపయోగిస్తున్నాయి. పీఎంఏవై-జి అమలులో మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్నాటక, అసోం రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉండగా ఐఏవై కింద ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేయడంలో బీహార్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, అసోం, జార్ఖండ్, రాజస్థాన్, మహారాష్ట్ర ముందంజ వేశాయి. ఈ నేపథ్యంలో 2017-18లో 51 లక్షల ఇళ్లను పూర్తి చేయగలమని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అంతేగాక 2017-18కిగాను అదనంగా మరో 33 లక్షల ఇళ్లను త్వరలో మంజూరు చేయనుంది. ఇక 2018-19లోనూ ఇంతే సంఖ్యలో ఇళ్లను నిర్మించాలని ప్రతిపాదిస్తూ తద్వారా 2016-19 మధ్య 1.35కోట్ల ఇళ్ల నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవాలని నిర్దేశించుకుంది. దేశంలో 2022నాటికి అందరికీ ఇళ్లు సమకూర్చాలన్న ప్రభుత్వ ధ్యేయం నెరవేరేందుకు ఇది బాటలు పరుస్తుంది.

## దీన్‌దయాళ్ అంత్యోదయ పథకం-జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం (DAY-NRLM)

స్వయం సహాయక సంఘాలలోని 3.6 కోట్ల మంది మహిళల జీవితాలు, జీవనోపాధులలో దీన్‌దయాళ్ అంత్యోదయ పథకం-జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం (DAY-NRLM) వినూత్న మార్పులు తెచ్చింది. స్వయం సహాయక బృందాల కింద ఏర్పడిన మహిళా సమూహాలు, గ్రామీణ సంస్థలు, సముదాయస్థాయి సమాఖ్యలు పరివర్తనాత్మక సామాజిక మూలధనంగా రూపుదాల్చాయి. అంతిమంగా స్త్రీ, పురుష సంబంధాలు, సేవల అందుబాటు, గ్రామసభలు, పంచాయతీరాజ్ వ్యవస్థలలో భాగస్వామ్యం తదితరాల్లోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. సామాజిక సమన్వయ కర్తల తోడ్పాటుతో నైపుణ్యం, సమర్థతలను పెంచుకున్న మహిళలు తమ జీవనోపాధి వైవిధ్యం దిశగా ఆర్థిక కార్యకలాపాల కోసం బ్యాంకు రుణాలు కోరగలిగే విశ్వాసాన్ని ఈ కార్యక్రమం ప్రోదిచేసింది. సామాజిక సమన్వయ కర్తలుగా పనిచేస్తున్న 1.5 లక్షల మంది మహిళలు తాము స్వయంగా పేదరికం నుంచి బయటపడ్డారు. అంతే కాకుండా సుస్థిర వ్యవసాయం, బ్యాంకు సేవలందించడం, పశు సంరక్షణ కోసం అర్ధ పశువైద్య నిపుణులను తయారుచేయడం, ఎస్‌హెచ్‌జీల పుస్తకాలు-ఖాతాల నిర్వహణ వంటి కార్యకలాపాలద్వారా నేడు మార్పునకు ప్రతినిధులుగా మారారు. ముఖ్యంగా గ్రామాల్లో సామాజిక పరివర్తనకు ప్రతినిధులుగా వారు ఎదిగారు.

ఈ కార్యక్రమాన్ని 2011లో ప్రారంభించాక ఎస్‌హెచ్‌జీల సభ్యులు రూ.1.06లక్షల కోట్ల రుణ పరపతి పొందారు. బ్యాంకు అనుసంధానం రీత్యా 2014-15నాటి రూ.20వేల కోట్ల స్థాయినుంచి 2015-16 నాటికి రూ.30వేల కోట్ల స్థాయికి చేరారు. ఇందులో ఈ ఏడాది ఫిబ్రవరి నాటికే రూ.29వేల కోట్లకుపైగా పంపిణీ కాగా, 2016-17లో రుణ పరపతి రూ.35వేల కోట్ల నుంచి రూ.38వేల కోట్ల స్థాయికి చేరుతుందని అంచనా. స్వయం సహాయక సంఘాలు బలమైన వ్యవస్థలుగా, ఉత్తేజకరంగా తయారవడంతో అనేక పేద ఉత్తరాది రాష్ట్రాలుసహా దేశవ్యాప్తంగా బ్యాంకు అనుసంధానం విస్తృతస్థాయికి చేరిందని స్పష్టమవుతోంది. కాగా, దక్షిణాది రాష్ట్రాలలో ఈ సంఘాలు ఇప్పటికే చాలా బలంగా, ఉత్తేజకరంగా ఉన్నాయి. డీఏవై-ఎన్ఆర్ఎల్ఎంలో భాగంగా సుస్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరించడంలో 30లక్షల మందికిపైగా మహిళా రైతులకు మహిళా కిసాన్ సశక్తీకరణ్ పరియోజన (MKSP) కింద మద్దతు లభించింది. కొన్ని రాష్ట్రాల్లో వ్యవసాయ పరికరాలు, పవర్ టిల్లర్లు వంటివి అద్దెకిచ్చేందుకు ఎస్‌హెచ్‌జీల

నేతృత్వంలో "ప్రత్యేక అద్దె కేంద్రాలు" (CHC) కూడా ఏర్పాటయ్యాయి. అలాగే వానపాముల ఎరువు/నాడెప్ గోతుల తవ్వకం వంటివి కూడా ఈ మహిళా రైతులద్వారా వ్యాప్తిలోకి వచ్చాయి. రసాయనరహిత సేద్యంతోపాటు వర్షాధార ప్రాంతాల్లో ఆహారం, పశుగ్రాసం, అడవులు, పండ్లు, పీచు తదితరాల కోసం బహుళ పంటల విధానానికీ వారిద్వారా ప్రోత్సాహం లభిస్తోంది.

దేశంలో దాదాపు మూడింట ఒకవంతు పంచాయతీలకు ఈ కార్యక్రమం విస్తరించగా మరింత విస్తరించేందుకు, పటిష్ఠం చేసేందుకు నిరంతర కృషి సాగుతోంది. ఫలితంగా 2017-18లో 4.5 లక్షల కొత్త ఎస్‌హెచ్‌జీలద్వారా 52 లక్షల కుటుంబాలు జత కలిశాయి. మొత్తం 17 రాష్ట్రాల్లోని 47 సమితుల పరిధిలో అంకుర గ్రామ వ్యవస్థాపన శిక్షణ కార్యక్రమం (SVEP) కింద 84వేల సూక్ష్మ సంస్థల అభివృద్ధికి కార్యాచరణ రూపొందింది. తమిళనాడులోని 11వేల గ్రామాల్లో (దాదాపు 90 శాతం) ఎస్‌హెచ్‌జీల ద్వారా ఘన వ్యర్థాల సంయుక్త నిర్వహణ చేపట్టారు. ఆరు రాష్ట్రాల్లో డీఏవై-ఎన్ఆర్ఎల్ఎం విజయవంతంగా అమలవుతోంది. జీవనోపాధి వైవిధ్యీకరణపరంగా విజయవంతమైన వ్యాపార నమూనాలపై ఈ కార్యక్రమ పర్యవేక్షణ సంస్థ సంగ్రహ సమాచారాన్ని ముద్రించింది. ఏడాది కాలంలో ఉత్తమ ఎస్‌హెచ్‌జీలకు లభించిన జాతీయ అవార్డులు, గుర్తింపు ఆధారంగా అత్యుత్తమ విధానాల సంకలనాన్ని కూడా రూపొందించింది.


జీవనోపాధులలో వైవిధ్యం, వేతన ఉపాధి కల్పన ఆధారిత, స్వయం ఉపాధికి వీలుగా నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. ఆ మేరకు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ నైపుణ్య పథకం (DDUGKY)తో పాటు డీఏవై-ఎన్ఆర్ఎల్ఎం కింద గ్రామీణ స్వయం ఉపాధి-శిక్షణ సంస్థ (RSETI)ల ద్వారా పెద్దఎత్తున ప్రోత్సహించింది. తదనుగుణంగా 2016-17లో డీడీయూజీకేవై ద్వారా 1.6 లక్షల మంది యువత శిక్షణ పొందగా 79,400 మందికి ఉద్యోగాలు లభించాయి. అలాగే స్వీయ ఉపాధి దిశగా 4 లక్షల మంది యువత 585 గ్రామీణ శిక్షణ సంస్థలలో శిక్షణ పొందారు. డీడీయూజీకేవై కింద అత్యంత నాణ్యమైన శిక్షణతోపాటు ఉపాధి కల్పనకు కట్టుబడిన 12 అత్యుత్తమ సంస్థలను ఎంపిక చేశారు. ఇదే సంవత్సరం గ్రామీణ శిక్షణ సంస్థలద్వారా వాహన చోదక (డ్రైవింగ్) శిక్షణను భారీస్థాయిలో ప్రారంభించారు. ఇటీవలే డీఏవై-ఎన్ఆర్ఎల్ఎంపై గ్రామీణ నిర్వహణ సంస్థ-ఆనంద్ తొలి జాతీయ మూల్యాంకనం పూర్తిచేసి ముసాయిదా నివేదిక సమర్పించింది. గ్రామస్థాయిలో మహిళా సంఘాల ద్వారా సామాజిక మూలధనాభివృద్ధిని ఈ నివేదిక గుర్తించింది. ఈ కార్యక్రమ వ్యూహంవల్ల గ్రామీణ పేదలలో అవసరాల వ్యక్తీకరణ ఆసక్తి పెరిగిందని తెలిపింది. వారాంతపు సమావేశాలే కాకుండా ఉత్పాదక కార్యకలాపాలు, సామాజిక సమస్యలపై సామూహిక కార్యాచరణ వంటివి కూడా ఇందుకు దోహదపడినట్లు పేర్కొంది.

7. పేదరికంలోని బహుళ కోణాలను పరిష్కరించడంలో మెరుగైన పాలనకూ అత్యంత ప్రాధాన్యముంది. ఈ దిశగా ప్రతిపాదిత సామాజిక నమోదు సంస్థద్వారా సామాజికార్థిక కులగణన (SECC) ఆధారంగా పేద కుటుంబాల ప్రగతిని అంచనా వేయాలి. అలాగే బహు కోణీయ పేదరికంపై పంచాయతీ దర్పణ్ కిందగల 35 సూచీలను వినియోగించి అధ్యయనం చేయాలి. పేదరికాన్ని తగ్గించడంలో పంచాయతీల పురోగతిని సంబంధిత శాఖ పర్యవేక్షించాలి. మొత్తంమీద సుపరిపాలన చట్రానికి సంబంధించి లబ్ధిదారుల స్వీయ గుర్తింపుపై వారి అంగీకారం మేరకు సంబంధిత శాఖ ఆధార్‌ను ఉపయోగిస్తోంది.

8. పేదరికంలోని బహుళ కోణాలను ఏకకాలంలో పరిష్కరించడం ద్వారా 50వేల పేదరికరహిత గ్రామ పంచాయతీలు/5వేల గ్రామీణ సముదాయాలను అభివృద్ధి చేసి, సంతృప్త స్థితిని సాధించాలని మంత్రిత్వశాఖ ప్రతిపాదించింది. సాంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన (SAGY) విధానం ఆధారంగా గ్రామ పంచాయతీల ప్రగతిపై అవగాహన కోసం మంత్రిత్వశాఖ 36 సూచీలను రూపొందించింది. మౌలిక సదుపాయాలు, అనుసంధానత, సామాజికాభివృద్ధి, సేవలు-బ్యాంకుల అందుబాటు, పొడి-తడి వ్యర్థాల నిర్వహణ, ఆరోగ్యం, విద్య, కరువు నివారణ, పౌష్టికాహారం వంటివాటిని ఈ సూచీలు పర్యవేక్షిస్తాయి. పేదరికరహిత గ్రామ పంచాతీయల కోసం ఓ మిశ్రమ సూచీని రూపొందించడంతోపాటు మూలం నుంచి వాటి ప్రగతిని పర్యవేక్షించాలని మంత్రిత్వశాఖ ప్రతిపాదిస్తోంది. ఈ ప్రక్రియద్వారా 50వేల గ్రామ పంచాయతీలు/5వేల గ్రామీణ సముదాయాలలో కనీస ప్రాథమిక సదుపాయాలు, వసతులు సమకూర్చాలని, అన్ని కుటుంబాలకూ సుస్థిర జీవనోపాధి కల్పించాలని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆకాంక్షిస్తోంది. అదే సమయంలో పంచాయతీలు పేదరిక విముక్తం అయ్యేలా జిల్లాస్థాయిలోని 'దిశ' కమిటీ కూడా పర్యవేక్షిస్తుంది. ■

# డిజిటల్ ఆవిష్కరణలు - వనరుల సమర్థ వినియోగానికి సోపానం

లేఖా చక్రవర్తి, సమీక్షా అగర్వాల్



**ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మన దేశంలో జామ్ త్రివిధోపాయాలను (జన్‌ధన్, ఆధార్, మొబైల్) ప్రవేశపెట్టింది. వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి ఇది ఎంతో ఉపయోగపడుతోంది. 'జామ్' కార్యక్రమాన్ని (జన్‌ధన్, ఆధార్, మొబైల్) అమలు జరపడం ద్వారా ప్రభుత్వం సంక్షేమ పథకాల నిధులు దుర్వినియోగం కాకుండా, దళారుల పాలు కాకుండా అరికట్టడం జరుగుతోంది.**

ఆర్థిక రంగంలో డిజిటల్ ఆవిష్కరణల అంశం స్థూల విధాన నిర్ణేతల నోట్లో నానుతోంది. ముఖ్యంగా, పెద్ద కరెన్సీని రద్దు చేసిన తర్వాత ఆర్థిక రంగంలో ప్రభుత్వం చేసిన మూడు డిజిటల్ ప్రయోగాలు సఫలమయ్యాయి. ముఖ్యంగా, డిజిటల్ ఆర్థిక విధానం వల్ల సమాజంలో అన్ని వర్గాల వారికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయం అందుతోందని ఆర్థిక సర్వే సూచిస్తోంది. డిజిటలైజేషన్ వల్ల లబ్ధిదారులను సక్రమంగా గుర్తించి వారికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందించేందుకు ఎంతో వెసులుబాటు కలిగింది. లబ్ధిదారుల్లో నకిలీలను ఏరివేసేందుకూ, లొసుగులను తొలగించేందుకూ, లబ్ధిదారుల గుర్తింపులో పొరపాట్లను సరిదిద్దేందుక ఈ డిజిటల్ విధానం ఎంతో ఉపయుక్తంగా వుంది. తొలి సర్వే ప్రకారం డిజిటలైజేషన్ విధానం వల్ల మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజి ఎస్) కింద ప్రభుత్వం పంపిణీ చేసే సొమ్ము 41 శాతం, వంటగ్యాస్ సబ్సిడీ (పహల్) కింద 37 శాతం జాతీయ ఉపకార వేతన పథకం కింద 7 శాతం అసలైన లబ్ధిదారులకు అందించగలిగినట్టు 2015-16 ఆర్థిక సర్వే పేర్కొంది. ఆర్థిక విధానంలో మరో కొత్త పథకం ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన పథకం ఎంతో విజయవంతం అయ్యింది. ఆర్థిక రంగంలో అందరినీ కలుపుకుని పోయేందుకు, అందరికీ లబ్ధి చేకూరేట్టు చేసేందుకు ఈ పథకం తోడ్పడింది. జన్‌ధన్ యోజన పథకం ప్రజల్లో పొదుపు మనస్తత్వాన్ని కూడా పెంచింది. ప్రభుత్వ పథకాల ఫలాలను అందించడానికి ఆధార్ కార్డును అనుసంధానం చేయడం వల్ల చాలా లాభాలు చేకూరాయి. దీని వల్ల లబ్ధిదారుల్లో అసలైనవారెవరో, నకిలీలెవరో తెలుసుకోవడం సులభమవుతోంది. ఆధార్ కార్డులను బ్యాంకు ఖాతాలతోనూ, పౌరుల మొబైల్ నెంబర్‌లతోనూ అనుసంధానం చేయడం వల్ల ఎంతో ప్రయోజనం చేకూరింది. మొబైల్ బ్యాంకింగ్ విధానం కూడా ప్రాచుర్యాన్ని పొందింది. బ్యాంకు లావాదేవీలకు మొబైల్ ఫోన్‌ల వినియోగం బాగా పెరిగింది. బ్యాంకులలో లావాదేవీల కోసం ఖాతాదారుల రద్దీ తగ్గింది. డిజిటల్ విప్లవానికి జనధన్ ఖాతాలు, ఆధార్ కార్డులు, మొబైల్ బ్యాంకింగ్ ఎంతో తోడ్పాటునందిస్తున్నాయి.

అసోసియేట్ ప్రొఫెసర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ & పాలసీ, న్యూఢిల్లీ.
E-mail: lekhachakraborty@gmail.com
నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ & పాలసీ, న్యూఢిల్లీ.
E-mail: samiksha.agarwal94@gmail.com

ఆర్థిక రంగంలో డిజిటైజేషన్ వల్ల కెన్యా ఎంతో లాభ పడింది. లబ్ధిదారులు, ఖాతాదారులు ఉండేదెక్కడో గుర్తించేందుకు కూడా ఇది ఎంతో తోడ్పడినట్టు సర్వేలు వెల్లడిస్తున్నాయి. కెన్యాలో ప్రతి ఐదు కిలోమీటర్ల దూరంలో జనానికి దీని ద్వారా ప్రయోజనం చేకూరుతోంది. జనానికి ఆర్థిక పరమైన వెసులుబాటు లభిస్తోంది. మొబైల్ ఫోన్ ఆధారిత లావాదేవీల్లో కెన్యా అగ్రస్థానంలో ఉంది. ఈ మాదిరి లావా దేవీల్లో పదేళ్ళ వ్యవధిలో వయోజనుల శాతం 75 శాతానికి పెరిగింది.

ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మన దేశంలో జామ్ త్రివిధోపాయాలను (జన్‌ధన్, ఆధార్, మొబైల్) ప్రవేశపెట్టింది. వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి ఇది ఎంతో ఉపయోగపడుతోంది. మూడింట ఒకవంతు రాష్ట్రాలలో ఆధార్ కార్డుల పంపిణీ జరిగింది. ప్రభుత్వ ఆర్థిక సర్వే ప్రకారం 90 శాతం ప్రజలకు ఆధార్ కార్డులు అందాయి.

ఈ కింది పట్టికలో జన్‌ధన్ పథకం దేశంలో ఎంత మందికి అందుబాటులోకి వచ్చిందో తెలియజేయడం జరిగింది. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన పథకం కింద నిరుపేద వర్గాల జీరో బ్యాలెన్స్‌తో బ్యాంకుల్లో ఖాతాలు తెరిచారు. సంక్షేమ పథకం కింద నిరుపేద వర్గాలకు అందించే సబ్సిడీ నేరుగా ఈ ఖాతాల్లో జమ అవుతోంది. ఈ పద్ధతి వల్ల అసలైన లబ్ధిదారులకు సబ్సిడీ సొమ్ము చేరుతోంది.

వంటగ్యాస్ సబ్సిడి సొమ్మును నేరుగా లబ్ధిదారులకు బదిలీ చేసే పథకాన్ని ('పహల్'ని) 2014లో తిరిగి ప్రారంభించడం జరిగింది. వంటగ్యాస్ సిలిండర్‌పై వినియోగ దారులకు ఇచ్చే సబ్సిడి సొమ్మును నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నారు. దారిద్ర్యరేఖకు దిగువన నివసించే (బిపిఎల్) నిరుపేదలకు స్వచ్ఛమైన వంట గ్యాస్‌ని సరఫరా చేసేందుకు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ముఖ్యంగా మహిళలకు లబ్ధిచేకుర్చేందుకు దీనిని ప్రవేశ పెట్టడం జరిగింది. నిరుపేద వర్గాలకు చెందిన మహిళలు ఇప్పటికీ పాతకాలం నాటి ఇంధనంతో వంట చేసుకోవడం గ్రామీణ ప్రాంతాలల్లోను, ఓ మాదిరి పట్టణాలలో చూస్తున్నాం. మహిళల ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చేందుకు వంటగ్యాస్ పథకం ఎంతో తోడ్పడుతుంది. వంట చెరకు వినియోగంవల్ల అనారోగ్యం బారిన పడుతున్న నిరుపేద మహిళలు ఎంతో మంది ఉన్నారు. పహల్ పథకాన్ని ప్రవేశపెట్టే వరకు వంటగ్యాస్ సబ్సిడీ పథకాన్ని పట్టణాలు, నగరాలలోని మహిళలు మాత్రమే ఎక్కువ ఉపయోగించుకునేవారు కేంద్ర గణాంకాల సంస్థ సర్వేలో ఈ సంగతి వెల్లడైంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని నిరుపేద వర్గాల మహిళలకు స్వచ్ఛమైన గ్యాస్‌ని అందజేయడం ప్రధానోద్దేశ్యంగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది.

పహల్ పథకం అమలులో 'ఆధార్' అనుసంధానం ద్వారా చెల్లింపులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ పథకం కింద వినియోగదారులు మార్కెట్ ధరకు గ్యాస్ సిలిండర్లను పొందగలుగుతున్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వర్గాలకు వంటగ్యాస్ సబ్సిడీ సొమ్మును వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరుగుతోంది. ఈ సబ్సిడీ సొమ్మును పొందడానికి వినియోగదారులు తమ ఆధార్ నెంబరును బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేయాలి. లేదా బ్యాంకు ఖాతాను 17 డిజిట్ ఎల్పీజి గుర్తింపు నెంబరుకు అనుసంధానం చేయాలి. ఆధార్ నెంబరు లేనప్పుడు ఇలా చేయాలి.

దేశవ్యాప్తంగా 676 జిల్లాల్లో 15.3 కోట్ల మంది వినియోగదారులకు వర్తింప జేయడం ఈ పథకము ముఖ్యోద్దేశ్యం. కాలక్రమంలో ఈ పథకాన్ని దేశ వ్యాప్తంగా అర్హులైన అందరికీ అమలుజేస్తారు. 'పహల్' పథకం విజయవంతం అప్పుడే భారత ప్రభుత్వం ప్రకటించింది. 2015-16 ఆర్థిక సర్వేలో ఈ విషయం స్పష్టం చేయడం జరిగింది. ఎల్పీజి సిలిండర్లపై సబ్సిడిని నేరుగా నగదు బదిలీ పథకం కింది అసలైన లబ్ధిదారులకు అంద జేయడం జరిగింది. ఎల్పీజి సబ్సిడీ లికేజి (అక్రమాలు) 24 శాతానికి తగ్గించబడినట్లు ఆర్థిక సర్వే పేర్కొంది. అసలైన లబ్దిదారులకు సబ్సిడీ సొమ్ము అందుతోంది. ఎల్పీజి సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ ఇప్పుడు సాధ్యం కాదు. తాజా గణాంకాల ప్రకారం 'పహల్' పథకం కింద నగదు బదిలీ రూ. 45,412 కోట్ల వరకు జరిగింది. దేశంలో 1,05,46,388 మంది వంటగ్యాస్‌పై ఇచ్చే సబ్సిడి సొమ్మును

తరువాయి 20వ పేజీలో...

పట్టిక-1 : ప్రజా ఆర్థిక రంగంలో డిజిటైలేషన్ ఆర్థిక సేవల ద్వారా ఆర్థిక సాయం పంపిణి (కోట్లల్లో)

| బ్యాంకు పేరు | గ్రామీణ | పట్టణ | మొత్తం | రూపే కార్డుల సంఖ్య | ఆధార్ అను సంధనం | ఖాతాల్లో బ్యాలెన్స్ |
|---|---|---|---|---|---|---|
| ప్రభుత్వరంగ బ్యాంకు | 12.32 | 10.22 | 22.54 | 17.58 | 14.93 | 49,226.04 |
| ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు | 3.97 | 0.66 | 4.63 | 3.53 | 2.76 | 11,708.05 |
| ప్రైవేటు బ్యాంకులు | 0.55 | 0.37 | 0.91 | 0.84 | 0.44 | 2,157.40 |
| మొత్తం | 16.84 | 11.24 | 28.08 | 21.95 | 18.13 | 63,101.49 |

2017 మార్చి 22 నాటికి ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన కింద తెరవబడిన ఖాతాల సంఖ్య కోట్లలో... ఈ వివరాలను 2017 ఏప్రిల్ 2వ తేదిన సరిచూడబడినవి. ఆధారం భారత ప్రభుత్వం (2017) PMJDY

# నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణల ద్వారా యువత సాధికారత

డాక్టర్ జతిందర్ సింగ్

ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి మరియు పోషించడానికి, వ్యాపార ఇంక్యుబేటర్స్‌కు డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (DST) మద్దతు అందిస్తోంది. స్టాండ్ అప్ ఇండియా పథకం వ్యవస్థాపక ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి, మహిళలకు మరియు షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల సభ్యులకు అంకితం చేయబడింది. స్త్రీలు మరియు SC / ST వ్యవస్థాపకులకు రూ 10 లక్షల నుంచి రూ .1 కోటి వరకూ రుణం ఇవ్వబడుతుంది. ఈ రుణాన్ని ఏడు సంవత్సరాల కాలంలో తిరిగి చెల్లించవచ్చు.

యువత మార్పును తీసుకువచ్చే వనరు, ప్రయోగాత్మకతకు రూపం, క్రొత్త ఆలోచనల సృజనకర్తలు మరియు వృద్ధికి సాధనాలుగా చెప్పవచ్చు. భారతీయ యువత దేశ భవిష్యత్తుగా మాత్రమే కాక అభివృద్ధి చరిత్రలో భాగస్వాములుగా కూడా ఉన్నారు.

భారతదేశాన్ని అభివృద్ధి పథంపై నిలపాలంటే ఈ దేశపు యువతకు కావాల్సిన నైపుణ్యాలను, జ్ఞానాన్ని అందించి, వారిని సాధికారత వైపు నడపాలి. ప్రస్తుతం, చరిత్రలో అత్యుత్తమ సమయంలో భారతదేశం ప్రయాణిస్తూ ఉంది. కారణం 50% పైగా భారత జనాభా ఇపుడు 25 సంవత్సరాల వయస్సులోపు వాళ్ళే. 2020 కు సగటు వయసు 29 అవుతుంది. ఫలితంగా జనాభాలో 47 మిలియన్ మంది పని చేసే వారే ఉంటారు. ఇది ఒక చారిత్రిక సంఖ్యగా చెప్పవచ్చు.

నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకతపై దృష్టి కేంద్రీకరించి యువతను ఆ మార్గాన పయనించేటట్టు చేయవలసిన అవసరం ఇపుడు ఎంతైనా ఉంది. భారతదేశంలో పని చేసే వయసు ఉన్న జనాభా 2040 వరకూ పెరుగుతూనే ఉంటారని ప్రపంచ బ్యాంకు రిపోర్టు చెబుతుంది. ఇందువల్ల భారదేశపు ఉనికి ''అభివృద్ధి చెందుతున్న దేశం నుండి అభివృద్ధి చెందిన దేశం''గా మార్పు చెందుతుందని అంచనా.

యువత అభిలాషలను, ఆర్థిక వృద్ధిని అభివృద్ధి అజెండాలో చేర్చడం అభివృద్ధికి కీలకమైన అంశం. అలాగే పార్శ్వ ఆలోచనలను మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు యువతను నిర్ణయాత్మక కార్యాచరణలో భాగస్వాములను చేయడం ద్వారా దేశ అభివృద్ధి మరియు శ్రేయస్సు కొరకు అనుకూల వాతావరణాన్ని నెలకొల్పడంలో సహాయపడుతుంది. ఇందువల్ల యువతకు ఉద్యోగ సంబంధిత నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వవచ్చు. తత్ఫలితంగా, ఉద్యోగ గిరాకీకి అనుగుణంగా ఉద్యోగుల సరఫరా జరుగుతుంది. ఈ రెంటి మధ్య అసమతుల్యత ఉండదు.

ఈ అసమతుల్యతను అధిగమించడానికి భారత ప్రభుత్వం బహు వ్యూహాత్మక అంకురార్పణ చర్యలను ప్రతిపాదించింది– ఉదాహరణకు మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా మిషన్, స్టార్ట్ అప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా మరియు డిజిటల్ ఇండియా. ఈ అంకురార్పణ కార్యక్రమాలు

కార్యదర్శి, పంజాబ్ – హర్యానా – ఢిల్లీ వాణిజ్యమండలి, న్యూ ఢిల్లీ.
E-mail: jatinder@phdcci.in

కొలువులు సృష్టించడానికి మరియు యువతను వ్యవస్థాపకత విషయంలో ప్రోత్సహించడానికి నిర్దేశించబడ్డాయి.

**మేక్ ఇన్ ఇండియా:**

ఈ ప్రధాన కార్యక్రమం, పెట్టుబడులను పెంచడంలో, ఆవిష్కరణలను సులభతరం చేయడంలో, మేధో సంపత్తిని రక్షించడంలో, విభిన్న విభాగాల్లో లేదా శాఖలలో తయారీ సామర్థ్యాన్ని పెంచి, భారతదేశంలో 2022 నాటికి 100 మిలియన్ కొత్త ఉద్యోగాలు సృష్టించడంలో తోడ్పడనుంది.

భారతదేశంలో మేక్ ఇన్ ఇండియా మిషన్ ఒక శక్తి గుణకంగా పనిచేసి యువతకు అపారమైన జీవనోపాధి అవకాశాలు సృష్టించగలదని భావిస్తున్నారు. ఈ మిషన్ భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చాలని లక్ష్యం కలిగి ఉంది మరియు ఇందులో భారతదేశం GDP వాటా 2022 నాటికి 25 శాతానికి పెరగవచ్చు. ఈ మిషన్ నిర్మాణం, వస్త్రాలు, ఆహార ప్రాసెసింగ్, ఏవియేషన్, రక్షణ పరికరాలు తయారీ మరియు ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో 25 రంగాలు వివిధ నైపుణ్య సెట్లను గుర్తించింది. ప్రభుత్వం దేశీయ మరియు అంతర్జాతీయ సంస్థలు తమ ఉత్పత్తులను భారతదేశంలో తయారు చేయడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా వారి ఉత్పత్తులను అమ్మడాన్ని ప్రోత్సహించడానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను సడలించింది.

కార్యాలయాల్లో ఆధునిక సాంకేతికత వినియోగాన్ని పెంచడంలో మేక్ ఇన్ ఇండియా తోడ్పడుతుంది. వర్తమాన మరియు భవిష్య ఉద్యోగులకు తప్పనిసరిగా అత్యంత ఉన్నతమైన సాంకేతిక నైపుణ్య శిక్షణ అవసరం అవుతుంది. దుకాణ అంతస్తు/షాప్ ఫ్లోర్ సాంకేతిక నిపుణులు, డిజైనర్లు, కార్యక్రమం నిర్వాహకులు, ప్రాజెక్ట్ ప్రణాళికల నిపుణులు మొదలైన విభిన్న నైపుణ్యం ఉన్న కార్మికులు అపారమైన ఉపాధి అవకాశాలు పొందుతారు.

సౌర శక్తి ఉత్పత్తి, ఆకుపచ్చ భవనాల నిర్మాణం, స్మార్ట్ నగరాల నిర్మాణం మొదలైన రంగాల్లో క్రొత్త ఉద్యోగ ప్రొఫైల్స్ ఉద్భవించటానికి వీలు ఉంటుంది. దీనితోపాటు బలమైన పర్యావరణ వ్యవస్థ ఒక సరఫరా గొలుసును మరియు లాజిస్టిక్స్ ను విస్తృత పరచి, విభిన్న ఉద్యోగాలు సృష్టిస్తుంది. ఇందువల్ల భారతదేశం ఒక పోటీతత్వం గల మార్కెట్‌గా మరియు ప్రపంచ ఉత్పత్తి కేంద్రంగా ఉద్భవిస్తుంది.

**స్కిల్ ఇండియా:**

భారతదేశం జనాభా డివిడెండ్ ప్రయోజనాన్ని కలిగి ఉన్నప్పటికీ, మార్కెట్ చలనాత్మకత నైపుణ్యాలు ఒక సవాలుగా నిలుస్తాయి. ప్రతి సంవత్సరం ఉద్యోగాల్లోకి ప్రవేశించే 12 మిలియన్ల జనాభాలో రెండు శాతం మంది మాత్రమే అధికారిక శిక్షణ పొందినవారు ఉంటారు. క్రొత్త మంత్రి మండలిలో నైపుణ్య అభివృద్ధి మరియు వ్యవస్థాపకత శాఖ ఆవిర్భావం వలన నైపుణ్య భారత్ పరిణామం వేగంగా వృద్ధి చెందుతుంది. మేక్ ఇన్ ఇండియా అంకురార్పణ కార్యక్రమం వల్ల మరియు 100 స్మార్ట్ నగరాల మిషన్ వలన ఇది సాధ్యమైంది.

మొదటి సంఘటిత జాతీయ విధానం అయిన నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత 2015, వ్యవస్థాపకతను ముఖ్య భూమికగా చూపిస్తూ విజయవంతమైన నైపుణ్య వ్యూహం కొరకు, యువతను హైటెక్ ఉద్యోగాల కోసం తయారు చేయుటకు రోడ్ మ్యాప్ తయారుచేసింది. దేశంలో నివసించే పౌరులందరికీ సుస్థిర జీవనోపాధి అందించడానికి ఇది ఒక భారీ స్థాయిలో నైపుణ్య కల్పన ద్వారా సాధికారత కొరకు ఒక పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. అధిక ప్రమాణాలతో కూడిన ఆవిష్కరణ ఆధారిత వ్యవస్థాపకత సంస్కృతిని ప్రోత్సహించడానికి కృషి చేస్తుంది.

ఈ అంకురార్పణ కార్యక్రమం కింద బహుళ రంగాలపై దృష్టి సారించి, అనేక నైపుణ్య అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను రూపొందించి శిక్షణ తర్వాత ఉద్యోగం కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుంది.

సాంకేతికత మరియు వ్యాపారాల్లో ఉన్న ఒక అంతరాయం ఉపాధిని ప్రభావితం చేస్తుంది. ఈ దృష్టాంతంలో, స్థిరమైన ఉద్యోగం సృష్టి ఇకపై బ్లూ-కాలర్ లేదా వైట్ కాలర్ గురించి, కాక "కొత్తగా కాలర్" ఉద్యోగాలను గురించి ఉంటుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డేటా అనలిటిక్స్, తదితర కొత్త వ్యవస్థలు హై టెక్ ఉపాధి అవకాశాలు. వీటికి అత్యంత నైపుణ్య శిక్షణ అవసరం. సంస్థలు క్రొత్త విధానాలు కల నైపుణ్యాలను డిమాండ్ చేస్తాయి. మారుతున్న ఉపాధి నమూనాలకు అనుగుణంగా యువతకు ఉత్తమమైన శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భారతదేశాన్ని ప్రపంచ నైపుణ్య రాజధానిగా చేయాలంటే నైపుణ్య కల్పన అంతర్జాతీయ ప్రమాణాల తరహాలో ఉండాలి.

నేషనల్ ఆక్యుపేషన్ స్టాండర్డ్స్ (NOS) కింద పని చేస్తున్న నేషనల్ స్కిల్ డెవల-

ప్మెంట్ కార్పొరేషన్, పరిశ్రమ ఆధారిత సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్‌ను సృష్టించింది. పని చేసే చోట పనిలో ఉద్యోగి సాధించాల్సిన ప్రామాణిక పనితీరును NOS సూచిస్తుంది. స్కిల్ సర్టిఫికేషన్ కొరకు ఇపుడు అన్ని శిక్షణ సంస్థలు NOS కు కట్టుబడి ఉండాలి. భారతదేశ జాతీయ నైపుణ్యాలు అర్హతల ముసాయిదా/నేషనల్ స్కిల్స్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్‌వర్క్ (NSQF) వొకేషనల్ విద్య మరియు సాధారణ విద్య మధ్య అనుసంధానం కల్పిస్తుంది.

ఈ పద్ధతిలో యోగ్యతా స్థాయిలను వ్యక్తపరిచే విధానంపై ఆధారపడి ఫలితం ఉంటుంది. ఈ పద్ధతి యువ జనాభాను తమ ప్రపంచ ప్రతిరూపాలకు పోటీగా తయారు చేసేందుకు దోహదపడే దూతగా వ్యవహరిస్తుంది.

### ఆవిష్కరణ, ఇంక్యుబేటర్స్, స్టార్ట్ అప్ మరియు స్టాండ్ అప్ పర్యావరణ వ్యవస్థ:

భారతదేశం ఎల్లప్పుడూ గొప్ప ఆవిష్కరణల భాండాగారంగా వర్ధిల్లుతూ ఉంది. స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన మంగల్యాన్ విజయం గొప్ప పొదుపు ఆవిష్కరణగా చెప్పవచ్చు. 650 మిలియన్ కి.మీ. దూరంలో ఉన్న అంగారక గ్రహాన్ని చేరడానికి ఇందుకు చేసిన ఖర్చు కిలోమీటరుకు రూ. 7 మాత్రమే! ఇది భారతదేశం యొక్క వివేకవంతమైన వినూత్న సాంకేతికత మరియు నాయకత్వ లక్షణాలను ప్రదర్శిస్తుంది. “భిన్నత్వం ఆవిష్కరణను ప్రోది చేస్తుంది” మరియు భారతదేశపు విశిష్టమైన వైవిధ్యం ప్రపంచ కొలమానంపై నిలుస్తుంది. వివిధ భౌగోళిక ప్రాంతాల్లో నివసిస్తున్న మన యువతలో ప్రకాశవంతమైన ఆలోచనలు నిండి ఉన్నాయి. వారి ఆలోచనలకు మద్దతు మరియు చేయూత అవసరం. ఒక వినూత్న సంస్కృతి సృష్టి పాఠశాలల నుండి ప్రారంభం కావాలి.

మన దేశంలో ఇపుడు వివిధ విద్యా సంస్థలలోనూ, ప్రారంభ దశలో ఉన్న ఆర్థిక సంస్థల్లో చాలా బిజినెస్ ఇంక్యుబేటర్స్ పుట్టుకొస్తున్నాయి. కొన్నింటికి పెద్ద పారిశ్రామిక మిశ్రమాల మద్దతు ఉంది.

ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి మరియు పోషించడానికి, వ్యాపార ఇంక్యుబేటర్స్‌కు డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (DST) మద్దతు అందిస్తోంది. వినూత్న ఆలోచనలు గ్రామీణ యువత నుండే అధికంగా వస్తాయి. ఇపుడు R&D ఫన్నెల్ గ్రామీణ యువ ఆవిష్కర్తల వైపు, MSMEల వైపు చూపును సారించాలి. DSIR, CSIR, DST, NSTEDB, డిబిటి వంటి సంస్థలు మరియు ప్రైవేట్ డొమైన్‌లో అనేక సంస్థలు వివిధ ప్రభుత్వ విభాగాలు భారతదేశంలో సైన్స్, ఆవిష్కరణ మరియు సాంకేతికత కొరకు మద్దతు మరియు నిధులు కల్పిస్తున్నాయి.

అనేక వ్యాపార పెట్టుబడి సంస్థలు, ప్రైవేట్ ఈక్విటీ ఫండ్లు మరియు ఏంజెల్ పెట్టుబడిబడిదారులు ఆవిష్కరణ వ్యవస్థాపకతకు, యువతకు సాంకేతిక మరియు ఆర్థిక అందుబాటును అందించడం కోసం మద్దతును అందిస్తున్నాయి. ప్రారంభ దశల్లో ఇంక్యుబేటర్స్ సహాయపడుతాయి. చాలా స్టార్ట్ అప్స్ కు కుటుంబం మరియు స్నేహితుల నుండి సీడ్ ఫండింగ్ లభిస్తుంది. ఇంక్యుబేటర్స్ అనేవి స్టార్ట్ అప్స్‌కి ముఖ్యమైనవి. నిధుల మంజూరుతో పాటు వారికి స్థలం కేటాయిస్తాయి. అంతే గాక నెట్వర్కింగ్ వేదికలుగా ఉపయోగపడతాయి. అవి వినియోగదారులకు యాక్సెస్ ఇస్తాయి. ఉత్పత్తులను అనుకూలీకరించడానికి మరియు మార్గదర్శకత్వం చేయడానికి ఉపయోగపడతాయి. సలహాదారు హోదాతో మార్కెట్ డిమాండ్ ప్రకారం పరిష్కారాలను సూచిస్తాయి. మూలధనం మరియు మూలధన మార్కెట్లలో యాక్సెస్ కల్పించడానికి సహాయపడతాయి.

భారతదేశంలో చాలా ఇంక్యుబేటర్స్ విద్యా సంస్థల్లో ఏర్పాటు చేయబడ్డాయి. వాటిలో 118 స్టార్ట్ అప్ ఇండియా పథకం కింద కామర్స్ అండ్ ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ ద్వారా గుర్తించబడ్డాయి. స్టార్ట్ అప్ వ్యవస్థాపకతను యువత నచ్చిన వృత్తిగా ఎంపిక చేసుకుంటున్నారు. భారతదేశంలో 10,000 పైగా స్టార్ట్ అప్ ప్రాజెక్టులు ఉన్నాయి. 2020కి ఇవి 11,500 దాటుతాయని అంచనా. ప్రపంచంలోనే భారతదేశం మూడవ అతి పెద్ద స్టార్ట్ అప్ పర్యావరణం కలిగినదిగా పేరుగాంచింది.

ఆవిష్కరణ సంస్కృతులు యువ వ్యవస్థాపకుల్లో బాగా వ్యాప్తి చెందాయి. ఎందుకంటే, పాఠశాలల్లో విద్యార్థులు మరియు ఉన్నత విద్య సంస్థల్లో ఇ-క్లబ్బులు, సంఘాల ఏర్పాటు జరుగుతోంది మరియు అనేక సహ ప్రదేశాల్లో చాలా మంది పని చేస్తున్నారు. ఈ క్లబ్లు మరియు సహ-పని స్థలాలు వ్యవస్థాపకత ఉత్సాహాన్ని ఇనుమడింపజేసి, వ్యాపార చతురతను పెంచుతాయి. కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు పరిశ్రమ మరియు సాంకేతిక వ్యాపార ఇంక్యుబేటర్స్ మధ్య బంధాలు పెంచడానికి సామర్థ్యం గలవి.

భారత కంపెనీల చట్టం, 2013 సెక్షన్ 135 షెడ్యూల్లు VII ప్రకారం, భారతీయ కంపెనీలు వాటి 2% CSR నిధులను ఇంక్యుబేటర్లలో అభివృద్ధి తీసుకొని వచ్చేందుకు వెచ్చించవచ్చు. స్టాండ్ అప్ ఇండియా పథకం వ్యవస్థాపక ప్రాజెక్టులు ప్రోత్సహించడానికి, మహిళలకు మరియు షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల సభ్యులకు అంకితం చేయబడింది. స్త్రీలు మరియు SC / ST వ్యవస్థాపకులకు రూ 10 లక్షల నుంచి రూ .1 కోటి వరకూ రుణం ఇవ్వబడుతుంది. ఈ రుణాన్ని ఏడు సంవత్సరాల కాలంలో తిరిగి చెల్లించవచ్చు. ఈ పథకం సేవలు, ఇ-

మార్కెట్ ప్రదేశాలు మరియు వేదికలపై రిజిస్ట్రేషన్ గూర్చి యువ పారిశ్రామిక వేత్తలకు అవగాహన కలిగిస్తుంది.

**యువత యొక్క శక్తిని ఆవిష్కరించుట:**

యువ జనాభా యొక్క అభిలాషలను తీర్చే క్రమంలో భారతదేశం నేడు క్రాస్ రోడ్స్ వద్ద నిలిచిందని చెప్పవచ్చు. వచ్చే 20 సంవత్సరాలలో పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థల్లో శ్రామిక శక్తి నాలుగు శాతం పడిపోతుంది. కానీ భారతదేశంలో ఇది 32 శాతం పెరుగుతుంది. ప్రపంచ వేదికపై భారతదేశాన్ని ప్రపంచ నిర్మాణ రంగ కేంద్రంగా మరియు నైపుణ్య రాజధానికి మారుపేరుగా నిలబెట్టాలంటే యువత సాధికారత మరియు సామర్థ్య నిర్మాణం అత్యంత ఆవశ్యకం. ఈ రెండూ ఉత్ప్రేరకాలుగా పని చేస్తాయి. యువత ఆలోచనా విధానంలో ఆరోగ్యకరమైన మార్పులను తీసుకువచ్చి, విద్య నుండి ఉపాధికి పరివర్తన జరగడంలో స్కిల్ ఇండియా మరియు స్టార్ట్ అప్ ఇండియా సహాయపడగలవు. యువత ఆలోచనా ధోరణిలో మార్పు తీసుకురావడం మరియు నైపుణ్యాలను మెరుగుపర్చడం వలన యువతను ఉద్యోగార్థి స్థితి నుండి ఉద్యోగ సృజనకర్తలుగా మార్చడాన్నే స్థిరమైన ఎదుగుదలకు మౌలిక ఆవశ్యకతగా చెప్పవచ్చు. అభివృద్ధి అంతర్గతంగా వృద్ధి చెందడానికి యువత వ్యవస్థాపకులుగా/ ఎంటర్ప్రేన్యువర్స్‌గా మారడం ప్రాథమిక అవసరంగా అర్థం అవుతుంది. ఇందుకు స్థిరమైన ఉమ్మడి ప్రయత్నాలు మరియు దూరదృష్టి కలిగిన నాయకత్వం అవసరం అవుతుంది.

ప్రపంచ సవాళ్ళను ఎదుర్కొనే ఆత్మవిశ్వాసం కలిగిన, నైపుణ్యం కలిగిన సమర్థ "నవ భారతాన్ని" నిర్మించేందుకు ప్రభుత్వం, ప్రైవేట్ సెక్టార్ మరియు విద్యా వ్యవస్థలు కలిసికట్టుగా ప్రయాణం చేయాలి. ■

*16వ పేజీ తరువాయి...*

## డిజిటల్ ఆవిష్కరణలు - వనరుల సమర్థ వినియోగానికి సోపానం

వదులుకున్నారు. 'జామ్' కార్యక్రమాన్ని (జన్‌ధన్, ఆధార్, మొబైల్) అమలు జరపడం ద్వారా ప్రభుత్వం సంక్షమ పథకాల నిధులు దుర్వినియోగం కాకుండా, దళారుల పాలు కాకుండా అరికట్టడం జరుగుతోంది. ఈ కార్యక్రమాన్ని మరిన్ని రంగాలకు విస్తరింప జేయనున్నారు. సబ్సిడీ సొమ్ము లికేజిని అరికట్టేందుకు 'జామ్' ఎంతో ఉపయోగపడుతోంది. దీనివల్ల వ్యయం తగ్గుతోంది. సామర్థ్యం పెరిగింది. అయితే, ఈ సంక్షేమ కార్యక్రమాలు అమలులో ఇంకా అనేక సమస్యలు ఉత్పన్న మవుతున్నాయి. నగదు బదిలీలలో వృధాను, అవినీతిని చాలా వరకు అరికట్టడం జరిగింది.

2015-16 ఆర్థిక సర్వేలో విద్యుత్ సబ్సిడీ నిరుపేదలు కాని వారికి అందుతోందని పేర్కొనడం జరిగింది. విద్యుత్ సబ్సిడీలు సంపన్న వర్గాలకు లభిస్తున్నట్లు పేర్కొంది. ఎల్పీజి వినియోగదారులలో 36 శాతం వంతున సబ్సిడీ అందుకుంటున్నారు. నిరుపేద వర్గాలు 9 శాతం మాత్రమే ఎల్పీజిని వినియోగిస్తున్నారు. దీనిని బట్టి 91 శాతం సబ్సిడీలు ధనికులకు అందుతున్నాయి. అందువల్ల ప్రస్తుతం అమలులో ఉన్న విధానంలో కులంకషమైన మార్పులు చేయాల్సిఉంది.

సార్వత్రిక కనీస ఆదాయ విధానం (యూనివర్సిటి బేసిక్ ఇన్‌కమ్ పాలసీ–UBI) పై ఆర్థిక శాస్త్రవేత్తలు చర్చిస్తున్నారు. ఈ విధానం లక్ష్యం ధనిక, పేద తేడా లేకుండా అందరికి బేషరతుగా ఒకేరీతిలో నగదు బదిలీ అయ్యేట్టు చూడడం. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా సొమ్ము జమ చేయబడుతుంది. కనుక లీకేజిలకు ఆస్కారం ఉండదు. సంక్షేమ శాఖ యంత్రాంగం పాత్రను ఇది పరిమిత చేస్తుంది. దారిద్ర్యరేఖలో 75 శాతం మందికి లబ్ధిచేకూర్చడనే ఈ విధానం లక్ష్యమని ఆర్థిక శాస్త్రవేత్త బర్దాన్ పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, పిల్లలకు పౌష్టికాహారం, ఉపాధి హామి పథకం మొదలైన వాటిని కొనసాగించి వలసిందేనని ఆయన స్పష్టం చేశారు.

2014-15 సంవత్సరం ధరలను బట్టి ద్రవ్యోల్బణం సూచిని యూబిఐ కింద పదివేల రూపాయలుగా నిర్ధారిస్తే ఆ ఏడాది స్థూల జాతీయోత్పత్తిలో అది 10 శాతం అవుతుంది. సబ్సిడిలలో లికేజిని అరికట్టడం ద్వారా ఈ సొమ్మును కేటాయించడం సాధ్యమే.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రజా పంపిణి వ్యవస్థ (పిడిఎస్) వంటి పథకాలను సబ్సిడీలను తగ్గించడం దుబారాని తగ్గించడం ద్వారా కొనసాగించవచ్చు. యూబిఐని స్థూల జాతీయోత్పత్తిలో నిర్ణీత దానూషాగా నిర్ధారించవచ్చు. యూబిఐ ద్వారా దేశంలో దారిద్ర్యన్ని నిర్మూలించవచ్చు. ఆధార్, బయోమెట్రిక్ విధానం ద్వారా లబ్దిదారులను గుర్తించి వాటిని అమలు చేయవచ్చు.

నగదు బదిలీ సార్వత్రికం కావడం వల్ల నిర్ణీత వర్గాలను లక్ష్యం చేసుకోనవలసిన అవసరం ఉండదు. ఆర్థికలోటు స్థూల జాతీయత్పత్తి (జిడిపి) కన్నా 3 శాతం తక్కువ ఉండేలా ప్రభుత్వం చూసుకోవాలి. సబ్సిడీల పంపిణీ, నిర్వహణను సరళీకరించేందుకు డిజిలైజేషన్ ఎంతో తోడ్పడుతుంది. వనరుల సక్రమ పంపిణీకి, అన్ని వర్గాల వారికి అభివృద్ధి ఫలాలు అందేట్లు చూడటానికి ఎంతో తోడ్పడుతుంది. ■

# స్వచ్ఛ భారత్ మిషన్: ప్రతి ఒక్కరి బాధ్యత

పరమేశ్వరన్ అయ్యర్



**మునుపటి వరకూ అమలైన పారిశుధ్య పథకాల మాదిరిగా స్వచ్ఛ భారత్ మిషన్ అంటే కేవలం మరుగుదొడ్ల నిర్మాణం ఒక్కటే కాదు. ఇది మానవ ప్రవర్తనలో మార్పునకు ఉద్దేశించిన సామూహిక ఉద్యమం. దేశంలోని అర బిలియన్ ప్రజలకు బహిరంగ మల విసర్జనను వదిలి మరుగుదొడ్లు వాడకంపై అవగాహన కల్పించడం, ఈ దురలవాటును మాన్పించడం అతి పెద్ద కార్యం. స్వచ్ఛ భారత్ సమగ్ర అమలుకు సామర్థ్య పెంపు, మానవవనరులు, పరివర్తన మార్పు, పర్యవేక్షణ, విశ్లేషణ అందజేస్తోంది.**

స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బీఎం) ఒక ప్రజా ఉద్యమంగా రూపాంతరం చెందుతోంది. గణనీయమైన ప్రగతి దిశలో ముందుకు సాగుతోంది. మిషన్ లక్ష్యం ఇంకా సగం ఉండగానే మంచి పురోగతి సాధించింది. స్వచ్ఛభారత్ మిషన్ గురించి గౌరవనీయ ప్రధానమంత్రి ఎర్రకోట నుంచి తొలిసారిగా చేసిన ప్రసంగంలో ప్రతీ మాట కార్యరూపం దాల్చుతోంది. ఆనాడు ప్రధాని చెప్పినట్టుగానే ఎస్‌బీఎం ప్రజాఉద్యమంగా మారుతోంది. 2014వ సంవత్సరం అక్టోబర్ నెలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ఆరంభం నుంచీ నేటివరకూ గ్రామీణ భారతదేశంలో పరిసరాల పరిశుభ్రత 42 శాతం నుంచి 63 శాతం పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన చేసేవారి సంఖ్య 550 మిలియన్ల నుంచి 350 మిలియన్లకు తగ్గింది. బహిరంగ మల విసర్జన రహితంగా (ఓడిఎఫ్) మూడు రాష్ట్రాలను, 130 జిల్లాలను, లక్షా 90 వేల గ్రామాలను గుర్తించారు. భారతదేశాన్ని అక్టోబర్ 2వ తేదీ 2019 నాటికి బహిరంగ మలవిసర్జన రహిత దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో స్వచ్ఛభారత్ మిషన్ ముందుకు దూసుకుపోతోంది.

పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం అనేది మరెన్నో అంశాలకు కీలకమైంది. పారిశుధ్యలేమి వల్ల అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. పారిశుధ్యం లేమి వల్ల అనేక వ్యాధులు ప్రబలుతున్నాయి. ముఖ్యంగా ఐదేళ్లలోపు పిల్లలు డయేరియా బారినపడుతున్నారు. పిల్లల పెరుగుదల లోపిస్తోంది. దీని ఫలితంగా నివారించగల మరణాలపట్ల ఏమీ చేయలేని దుస్థితి ఏర్పడు తోంది. మరో తీవ్రమైన సమస్య ఏమంటే! బహిరంగ మలవిసర్జన కారణంగా మహిళల భద్రత, ఆత్మ గౌరవానికి భంగం వాటిల్లు తోంది. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో తిరుగులేని ఆర్థికశక్తిగా ఎదుగుతున్న మనదేశానికి బహిరంగ మలవిసర్జన అనే దురలవాటు తీవ్ర అవరోధం గానూ, ఆటంకంగానూ నిలుస్తోంది. దీనికి ముగింపు పలకాల్సిన అవసరం ఆసన్నమైంది.

మునుపటి వరకూ అమలైన పారిశుధ్య పథకాల మాదిరిగా స్వచ్ఛ్ భారత్ మిషన్ అంటే కేవలం మరుగుదొడ్ల నిర్మాణం ఒక్కటే కాదు. ఇది మానవ ప్రవర్తనలో మార్పునకు ఉద్దేశించిన సామూహిక ఉద్యమం. ఒక రహదారి, వంతెన,

కార్యదర్శి, కేంద్ర తాగునీరు, పారిశుధ్య మంత్రిత్వశాఖ, న్యూ ఢిల్లీ.
E-mail: param.iyer@gov.in

ఎయిర్‌పోర్ట్ ఏదైనా కానీయండి వీటిని నిర్మించడం చాలా సులువు. తరతరాలుగా తమ పరిసరాలు, జీవితాలలో సమ్మిళితమైన సంక్లిష్టమైన మానవ ప్రవర్తనను మార్పు చేయడం అంత సులభమైన పని కాదు. దేశంలోని అర బిలియన్ ప్రజలకు బహిరంగ మల విసర్జనను వదిలి మరుగుదొడ్ల వాడకంపై అవగాహన కల్పించడం, ఈ దురలవాటును మాన్పించడం అతి పెద్ద కార్యం. క్షేత్రస్థాయిలో చైతన్యం తీసుకొచ్చేందుకు ప్రసార సాధనాలు ఉపయోగపడతాయి. పరిశుభ్రత యొక్క ఆవశ్యకత, మరుగుదొడ్ల వినియోగం వల్ల ప్రయోజనాలను శిక్షణ పొందిన ప్రేరకులు అట్టడుగు స్థాయికి తీసుకువెళ్లగలరు. ఇంటింటికీ వ్యక్తిగతంగా ఈ సమాచారాన్ని, చేరవేయగలరు. దేశంలోని వివిధ రాష్ట్రాలు, జిల్లాల్లో 10 లక్షల మంది ప్రేరకులు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నారు. దేశవ్యాప్తంగా సగటున గ్రామానికి ఒక్క ప్రేరకుడు కార్యక్రమ లక్ష్యాలను వివరించడంలోనూ, ప్రణాళికాబద్ధంగా పరిశుభ్రత మెరుగుపరిచే కార్యక్రమాలపై ప్రజల్ని చైతన్యం చేయాల్సిన ఆవశ్యకత వుంది.

కేంద్ర ప్రభుత్వ తాగునీరు మరియు పారిశుధ్య మంత్రిత్వ శాఖ రాష్ట్రాల్లో స్వచ్ఛభారత్ అభియాన్ సంపూర్ణంగా అమలయ్యే విధంగా సహాయ సహకారాలు అందిస్తోంది. ఈ శాఖ ద్వారా స్వచ్ఛ భారత్ సమగ్ర అమలుకు సామర్థ్య పెంపు, మానవవనరులు, పరివర్తన మార్పు, సమాచారం, విజ్ఞాన బదలాయింపు మరియు పర్యవేక్షణ, విశ్లేషణ అందజేస్తోంది. రాష్ట్రాలు, జిల్లాలు సాంకేతికతను అందిపుచ్చుకుంటూ తమ అనుభవాలు పంచుకోవడానికి స్వచ్ఛభారత్ పోర్టల్ మరియు వర్చ్యువల్ క్లాస్‌రూమ్‌ల రూపకల్పన ద్వారా వివిధ ప్రాంతాలకు చెందిన వేలాది మంది ప్రేరకులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే 'స్వచ్ఛ్ సంగ్రహా'తన వంతు కృషి అందిస్తోంది. ఈ అంశాలు స్వచ్ఛభారత్ మిషన్ అమలులో వ్యవస్థాగత సాంకేతికత మేళవింపునకు ఉదాహరణగా నిలుస్తున్నాయి. వీటికి అదనంగా జాతీయ, రాష్ట్ర స్థాయి కార్యగోష్టులు (వర్క్‌షాపులు) ఇతర కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా ఇందులో భాగం పంచుకుంటున్న అందరిని ఒక దగ్గరకు చేర్చడంతోపాటు వారు శిక్షణ పొందడమే కాకుండా అనుభవాలు పంచుకోవడం ద్వారా ఒకరికొకరు స్ఫూర్తి చెందేలా చేస్తున్నారు. క్రింది స్థాయినుంచి నాయకులైన సర్పంచులు, ముఖ్యంగా మహిళలు ఇందులో భాగస్వామ్యమై ఈ మిషన్ ప్రగతికి దోహదపడుతున్నారు. ఇటీవల మార్చి 8న జరిగిన మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛ్ శక్తి కార్యక్రమంలో దేశవ్యాప్తంగా గల ఆరు వేల మహిళా సర్పంచ్‌లు పాల్గొన్ని స్వచ్ఛభారత్ మిషన్ యొక్క విజయోత్సవాలు జరుపుకున్నారు. గాంధీనగర్‌లో జరిగిన కార్యక్రమంలో మహిళా సర్పంచులను ఉద్దేశించి ప్రధానమంత్రి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్‌తో పాటు ప్రతిష్ఠాత్మక బేటి బచావో బేటి పడావో కార్యక్రమాల విజయంలో మహిళల పాత్రను ప్రశంసించారు. తమ తోటివారికి అదర్శంగా నిలిచిన మహిళలకు స్వచ్ఛ్‌తా ఛాంపియన్ ట్రోఫీలను అందజేశారు. స్వచ్ఛభారత్‌ను ప్రజల ఉద్యమంగా మార్పు చేయడమే కాకుండా ఇది మరుగుదొడ్ల సాంకేతికత, దాని అమలుపై కూడా దృష్టి సారించింది. గ్రామీణ ప్రాంతాలకు తగిన సాంకేతికత, వ్యయం అయినా దృఢం, పునర్వినియోగం లాంటి విషయాలతో ట్విన్-పిట్ నమూనాను తీసుకురావడం జరుగుతోంది. ఈ నమూనాను గ్రామీణ ప్రాంతాల్లో విరివిరిగా వినియోగించేటట్టు చేయాల్సి ఉంది. ఈ నమూనాలో రెండు టాయిలెట్ పిట్‌లలో ఒక పిట్ నిండిపోతే దాన్ని మూసివేసి మరొకటి వినియోగించడం చాలా సులువైన పద్ధతి. ఇది పర్యావరణహితమైనది. పైగా దీనితో రసాయనేతర ఎరువులు తయారు చేసి వ్యవసాయానికి వినియోగించవచ్చు. సీనియర్ అధికారులు, ప్రముఖులు ఈ టాయిలెట్ పిట్లను స్వయంగా ఖాళీ చేసి చూపించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. మరిన్ని గ్రామీణ గృహాల్లో ఈ ట్విన్ పిట్ సాంకేతికత మరింత విరివిగా వినియోగించేలా చర్యలు చేపట్టాల్సి ఉంది.

పరివర్తనలో మార్పుతో పాటు సమగ్ర సాంకేతికత అనుభవాలు జోడించడంతోనే 'స్వచ్ఛ్‌త' ప్రతిఒక్కరి బాధ్యత కాగలదు. దీనితో పాటు అన్ని రంగాలు, ప్రైవేటు రంగం కూడా ప్రాధాన్య పారిశుధ్యంలో భాగం పంచుకోవాల్సి ఉంది. ప్రైవేటు రంగ సంస్థలు కూడా కార్యక్రమంలో భాగం పంచుకుంటున్నాయి. ఉదాహరణకు టాటా ట్రస్ట్ దేశంలోని ప్రతి జిల్లాకు ఒక్కరు చొప్పున ఆరు వందల మంది యువ స్వచ్ఛంద కార్యకర్తలను నియమించడంతో పాటు వారికి నిధులు అందిస్తోంది. వీరు స్వచ్ఛభారత్‌లో జిల్లా కలెక్టర్లకు సహకారం అందిస్తారు. ప్రభుత్వ రంగంలో కూడా ప్రధానమంత్రి పిలుపు మేరకు 'స్వచ్ఛతా పక్షోత్సవాల' పేరిట 15 రోజుల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ స్వచ్ఛతా కార్యాచరణ ప్రణాళికను (ఎస్‌ఎపి)ను రూపొందించి తన దైనందిన కార్యక్రమంలో పారిశుధ్యానికి చోటు కలిపిస్తోంది. వివిధ మంత్రిత్వ శాఖలలో స్వచ్ఛభారత్ దాని కార్యక్రమాలకు 2017-18కి రూ.5 వేల కోట్లను కేటాయించారు. వివిధ ప్రాముఖ్యత గల ప్రాంతాలు,అంటే స్వర్ణ దేవాలయం, తిరుపతి దేవాలయం లాంటి ప్రాంతాల్లో

అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో పారిశుధ్యాన్ని చేపట్టడం జరుగుతోంది. గంగా నదీ పరివాహక గ్రామ పంచాయితీల్లో పూర్తి స్థాయిలో పారిశుధ్య నిర్వహణను వేగవంతం చేయడం జరుగుతోంది.

స్వచ్ఛభారత్‌లో మరోక కీలక అంశం దీని పర్యవేక్షణ మరియు సుస్థిర ఫలితాలు. ఇది ఈ కార్యక్రమం యొక్క విశ్వసనీయతను పెంచుతున్నాయి. ప్రస్తుతానికి వివిధ దశల ప్రక్రియలను అనుసరిస్తున్నారు. జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయిల్లో మూడో సంస్థ (థర్డ్ పార్టీ) ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ విధమైన చర్యలు రానున్న రోజుల్లో మరింత పటిష్టవంతంగా, ప్రణాళికబద్ధంగా చేపట్టాల్సి ఉంది. గత ప్రభుత్వాల కార్యక్రమాల మాదిరిగా కాకుండా బహిరంగ మల విసర్జన రహితాన్ని(ఓడిఎఫ్) సుస్థిరంగా అమలయ్యే విధంగా చూడాలి. ఓడిఎఫ్ స్థాయి సాధించడం ఒక వంతైతే దాన్ని స్థానిక యంత్రాంగం మరిన్ని ప్రోత్సాహకాల ద్వారా సుస్థిరంగా ఉంచడం ఒక వంతు. దీన్ని సుస్థిరంగా ఉంచడానికి కేంద్ర తాగునీరు మరియు పారిశుధ్య మంత్రిత్వ శాఖ ఒక కార్యాచరణ (ప్రోటోకాల్)ను రూపొందించింది. దీన్ని రాష్ట్రాల సహకారంతో పూర్తిస్థాయిలో అమలయ్యేలా చూడాల్సి ఉంది. అలాగే మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమ అమలు ప్రగతిని పర్యవేక్షించ డానికి నిర్వహణ సమాచార వ్యవస్థ (ఎంఐఎస్)ను ఏర్పాటు చేసింది. అలాగే ఈ ఎంఐఎస్‌తో పాటు, స్వచ్ఛభారత్ యాప్, పబ్లిక్ డొమైన్ పని చేస్తున్నాయి. సమగ్ర ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ(సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్–ఎస్ఎల్‌డబ్ల్యూఎం) ఈ మిషన్‌లో ప్రముఖ భాగం. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ ఇప్పటికే దేశంలోని చాలా గ్రామాల్లో ప్రారంభమైంది. ముఖ్యంగా ఓడిఎఫ్ స్థాయి సాధించిన గ్రామాలపై మరింత దృష్టిని కేంద్రీకరించడం జరుగుతోంది. గ్రామ స్వచ్ఛతా సూచికను కేంద్ర తాగునీరు, పారిశుధ్య మంత్రిత్వ శాఖ రూపొందించింది. దీని ద్వారా గ్రామాలు స్వయంగా తమ పురోగతిని గణాంకాలను( స్కోర్) పూర్తి పారిశుధ్యం, పురోగతి అంశాలపై నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ సూచికలో ఓడిఎఫ్ స్థాయి, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ స్థాయి మరియు కనిపిస్తున్న శుభ్రతను నమోదు చేయడం ద్వారా గ్రామాలు ఓడిఎఫ్ ప్లాస్ (ఓడిఎఫ్ స్థాయిని మించి)ను సాధించే దిశగా పురోగమిస్తున్నాయి.

సగం ప్రయాణం పూర్తి చేసిన స్వచ్ఛభారత్ మిషన్ తనదైన మంచి ఫలితాలను సాధించింది. అయితే కేంద్ర, రాష్ట్రాలు మరిన్ని సవాళ్లు తమముందు ఉన్నాయని గుర్తెరగాలి. ప్రధానమంత్రి నాయకత్వంలో అన్ని రాష్ట్రాల రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు, ముఖ్యంగా క్రిందిస్థాయిలో ఉన్న నాయకులు అంటే సర్పంచులు, మహిళలు ఈ ప్రజా ఉద్యమంలో పూర్తిస్థాయిలో భాగస్వామ్యమై దీన్ని విజయవంతం చేయాల్సి ఉంది. ■

## గమనిక

**వ్యాసకర్తలకు సూచన** యోజన మాసపత్రికకు వ్యాసాలు పంపేవారు తమ వ్యాసం సాఫ్ట్ కాపీని పేజిమేకర్ 6.5 లేదా 7 మరియు "అను" 7 ఫాంట్‌లో, వర్డ్‌లోనూ పంపాలి. వ్రాతప్రతిని కూడ హామీ పత్రంతో కలిపి పోస్టుద్వారా పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదం, అనుసరణ కాదనీ, మరే పత్రికకూ పంపలేదనీ, ఇంతకుముందు పుస్తకంగా ముద్రించలేదని పేర్కొనాలి. రచనలు ప్రతి నెలా 15వ తేదీ లోపు మాకు చేరాలి. ప్రచురణకు నోచుకోని రచనలు తిరిగి పంపబడవు. దీనిపై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకూ చోటులేదు. గమనించగలరు.

***సీనియర్ ఎడిటర్***

యోజన తెలుగు మాసపత్రిక, 205, రెండవ అంతస్తు, సి.జి.ఓ. టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్ – 500 080.
E-mail: yojana_telugu@yahoo.co.in - yojana.telugu@nic.in

## సూచన


యోజన చందాదారులకు ప్రతి నెలా ఒకటి, రెండవ తేదీల్లో ఠంచనుగా వారి సంచిక పోస్టులో వెళ్లిపోతుంది. ఎవరికైనా అందకపోతే వారి పోస్టుమ్యాన్‌ను సంప్రదించి చిరునామాను సరిచూసుకోవాలి. సంచిక అందక పోతే యోజన బాధ్యత వహించదు. ఇందులో ఉత్తర ప్రత్యుత్తరాలకు, టెలిఫోన్ సంభాషణలకు అవకాశంలేదు. గమనించగలరు.

***– సీనియర్ ఎడిటర్***

విశిష్ట వ్యాసం

# పారదర్శక ఆర్థిక వ్యవస్థ దిశగా...

ఎం.వి. భానుమతి, రోహిత్ డి. ఝా



**ప్రధానమంత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ అండ్ మానిటరింగ్ సిస్టం, ఈ-నివారణ పోర్టల్‌లో ఒక పేజీ ఐ టీ రిటర్న్ ఫార్మ్ "సహజ" వంటివేగాక "ప్రాజెక్ట్ ఇన్సైర్" పేరిట ఆదాయపన్ను శాఖ చేపడుతున్న కార్యక్రమాలు కూడా పన్ను చెల్లింపు దారుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారాన్ని చూపుతున్నాయి. భారతదేశంలో జరిగే లావాదేవీలలో 98 శాతం నగదు రూపంలోనే జరుగుతుండగా నగదు లావాదేవీల విలువ మొత్తం వ్యవహారాలలో 68 శాతం ఉంటుందని ప్రైస్ వాటర్ హౌస్ కూపర్ సంస్థ 2015లో అంచనా వేసింది.**

"తెలివైన పాలకుడు తన రాజ్యంలో పేదలకోసం ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూనే వారి ఆర్థిక ప్రగతికోసం అవసరమైన వాణిజ్య కార్యకలాపాలను కూడా వేగంగా అమలు చేయగలిగితే రాజ్యంలో పేదరికం సమసిపోవడంవల్ల ప్రజలందరూ శ్రీమంతులై పాలకునిపై ప్రశంసలు కురిపిస్తారు" ...... చాణక్య

గత ఏడాది (2016) ఐక్యరాజ్య సమితి మానవాభివృద్ధి సూచికల ప్రకారం భారత దేశం కనీసావసరాలు తీర్చలేని పేద దేశంగానూ 188 దేశాల మధ్య 131వ స్థానంలో నిలిచిపోయింది. దీన్ని అధిగమించి సుస్థిరమైన ఆర్థికాభివృద్ధిని సాధించడానికి వీలుగా అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి ఈ అట్టడుగు స్థాయినుంచి అభివృద్ధి దిశగా పయనించేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయి. దీనికి మూలస్థంభాలై అభివృద్ధికి దూరంగా ఉన్నవారిని అభివృద్ధి గణాంకాల పరిధిలోకి తీసుకురావడం, పారదర్శకత, వికేంద్రీకరణ చర్యలు చేపట్టడం కీలకమైన అంశాలని ప్రభుత్వం గుర్తించింది. ఈ మూడు కీలక అంశాల్లో సమర్థవంతంగా వ్యవహరించడం వల్ల వారికి మొదటిసారి పేదలకు అభివృద్ధి ఫలాలు నేరుగా అందజేసే అవకాశం లభించింది.

లౌకికమైన ఆర్థికాభివృద్ధి సాధనకు ఈ మూడు కీలకాంశాల్లో కూడా ముందుగా పారదర్శకత ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకోవడం విశేషం. నిష్పాక్షిక విచారణ జరిపినప్పుడు అవినీతి ప్రతి కార్యక్రమంలోనూ ఆశించిన లక్ష్యసాధనలో వైఫల్యాలకు కారణమై, అభివృద్ధి సాధనకు అవరోధంగా నిలుస్తోందని స్పష్టం అవుతున్నది. నల్లధనం ఆవిర్భావానికి అవినీతి కార్యక లాపాలే కారణమన్నది సుస్పష్టం. సంక్షేమ కార్యక్రమాలకోసం కేటాయించిన సొమ్ము పక్కదార్లు పట్టించడం లోనూ, ఆర్థికాభి వృద్ధిలో కీలకమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోలేక పోవడానికి, విదేశీ పెట్టుబడులను ఆకర్షించి కొత్త పథకాలు చేపట్టలేకపోవడానికి, ప్రభుత్వ కార్యకలాపాలకు తగిన సొమ్ము కేటాయిం చలేక పోవడానికి కూడా అవినీతే మూలమని చెప్పక తప్పదు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జీతభత్యాల చెల్లింపుల కంటే ఉద్యోగులకు లభించే అవినీతి సొమ్మే

ప్రిన్సిపాల్ డైరెక్టర్, ఆదాయపన్ను శాఖ (పరిశోధన విభాగం), న్యూ ఢిల్లీ.
E-mail: bhanumathi@incomtax.gov.in

సహాయ సంచాలకుడు, ఆదాయపన్ను శాఖ (పరిశోధన విభాగం), న్యూ ఢిల్లీ.
E-mail: rohit.d.jha@incometax.gov.in

అధికమని, అదే అభివృద్ధిని హరించే ప్రధాన శత్రువని ప్రపంచబ్యాంక్ విశ్లేషించింది. ఈ విశ్లేషణకు భారత దేశం ఏమాత్రం అతీతమైనది కాదు. నల్ల కుబేరులపై దాడులు జరిపే సందర్భంగా పేదప్రజలు అవినీతి నుంచి రక్షించడానికి అత్యాధునిక చర్యలు కూడా చేపడుతుండడం ఆసక్తి కలిగిస్తుంది. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన కీలకమైన చర్యలను ఈ వ్యాసంలో చర్చిద్దాం.

**స్వచ్ఛమైన ఆర్థిక వ్యవస్థ దిశగా :**

భారత దేశపు స్థూల జాతీయోత్పత్తిలో కేవలం 16.6 శాతానికి మాత్రమే పన్ను వర్తిస్తుండగా ఇందులో 5.5 కోట్ల మంది వ్యక్తులు (కంపెనీలు, సంస్థలతో సహా) పన్నుచెల్లింపుదారులుగా గుర్తింపు పొందారు. ఇటీవల వెల్లడైన 2016-17 ఆర్థిక సర్వే ప్రకారం వంద మంది ఓటర్లలో ఏడుగురు మాత్రమే పన్ను చెల్లిస్తున్నారు. గత ఐదేళ్లలో 125 లక్షల కార్లు అమ్ముడు పోగా 2015 సంవత్సరం సుమారు రెండు కోట్ల మంది విదేశీయాత్రలు చేయగా వారిలో కేవలం 1.72 లక్షల మంది మాత్రమే తమ ఆదాయం 50 లక్షల రూపాయల మేరకు ఉన్నట్టు పేర్కొన్నారంటే భారత దేశంలో పన్ను ఎగవేత ఏ స్థాయిలో జరుగుతోందో అర్థం చేసుకోవచ్చు.

పన్నుల ఎగవేత ద్వారా ఉత్పన్నమైన నల్లధనం ఆర్థిక వ్యవస్థకు సవాలు విసరడమేగాక సాంఘిక సమస్యగా కూడా తయారవుతున్నది. ఇలాంటి నల్లధనం లంచాలను పోషిస్తుంది, ఎన్నికల్లో అవినీతిని ప్రోత్సహిస్తుంది, వ్యవస్థీకృత నేరాల పెరుగుదలకు సహకరించడమేగాక అక్రమ కొనుగోళ్ళకు ఆలంబనగా తయారై ప్రణాళి కాబద్ధమైన ఆర్థిక ప్రగతిని విచ్ఛిన్నం చేసి దేశ ఆర్థిక సమగ్రతను దెబ్బతీస్తుంది. ఈ విధంగా దేశంలో ఆర్థిక అసమానతలను పెంచి సాంఘికబంధాలను కూడా తెంచివేసి అసహనానికి, అశాంతికి కారణమవుతుంది. గత మూడేళ్లలో నల్లధనంపై సాగించే యుద్ధ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుంది. శాసనపరంగా చేయవలసిన విధాన నిర్ణయాల్లో మార్పులతో బాటు చట్టాలను పటిష్టంగా అమలు చేయడం, ప్రభుత్వ సిబ్బంది సమర్థతను పెంచడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా కీలకమైన సమగ్ర సమాచారాన్ని సేకరించడం వంటివి ఇందులో ఉన్నాయి. ఇంకా:-

* సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎం.బి.షా నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) ను ఏర్పాటు:
* దేశీయ ఖాతాల్లో చూపకుండా దాచిన విదేశాల్లోని ఆస్తులు, ఆదాయాలను నల్ల ధనంగా పరిగణించి ఆదాయపన్నును విధించడమేగాక, 3 నుంచి 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం కల్పిస్తూ 2015 ఆదాయపు పన్ను చట్టాన్ని తీసుకురావడం.
* పన్ను ఎగవేతను కూడా హవాలా కార్యకలాపాల నిరోధక చట్టం కింద తీవ్ర నేరంగా పరిగణించడం.
* భారతీయులు విదేశీ బ్యాంకుల్లో అక్రమంగా దాచి ఉంచిన సుమారు 8,186 కోట్ల రూపాయల సొమ్మును ఆదాయ పన్ను పరిధిలోకి తేవడంలో ఎదురయ్యే ఇబ్బందులను తొలగించడం.
* పనామా పేపర్స్ వెల్లడించిన అంశాలపై దర్యాప్తును వేగవంతంగా సాగించేందుకు వీలుగా వివిధ శాఖల మధ్య సమన్వయం సాధించగల మల్టీ-ఏజెన్సీ గ్రూప్ (మాగ్)ను ఏర్పాటు చేయడం. వివిధ దేశాలతో ద్వంద్వ పన్నుల నివారణ / పన్నుఎగవేత దారుల సమాచార మార్పిడి/ బహుపాక్షిక సమావేశాల నిర్వహణ ఒప్పందాలపై సంతకాలు చేయడం.
* నల్లధనం నివారణ కోసం ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల మధ్య వెనువెంటనే సమాచార మార్పిడి జరిగేందుకు వీలుగా ఉన్నత స్థాయిలో సమర్థవంతమైన బహుపాక్షిక సమన్వయ సంస్థ ఏర్పాటు కోసం సాగుతున్న ఉద్యమానికి మద్దతు పలకడం.
* అమెరికాలో అమలులో ఉన్న చట్టం కింద విదేశీ ఖాతాలలోని పన్నుల ఎగవేతలకు సంబంధించి సమాచార పంపిణీ కోసం అమెరికాతో ఒప్పందం (ఎఫ్ఏటిసిఏ) కుదుర్చుకోవడం.
* పన్ను ఎగవేతదారుల స్వర్గధామాలుగా పేరెన్నికగన్న మారిషస్, సింగపూర్ సైప్రస్ వగైరా దేశాలతో గతంలో కుదిరిన ఒప్పందాల వల్ల జరిగిన నష్టాన్ని అధిగమించేందుకు వీలుగా సరికొత్త ఒప్పందాలు చేసుకోవడం పై చర్చలు జరపడం.
* విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికే సందర్భంగా నల్లధనం ఆవిర్భావానికి ఆస్కారం కల్పించే పార్టిసిపేటరీ నోట్స్ విషయంలో జాగ్రత్త వహించాలని ప్రత్యేక దర్యాప్తు బృందం చేసిన సూచనలను నిశితంగా పరిశీలించడం.
* పార్టిసిపేటరీ నోట్స్‌ను బదిలీ చేసే సందర్భంగా పెట్టుబడిదారులకు సంబంధించిన సంస్థలలో కీలక వాటాదారుల పెట్టుబడులను వెల్లడించే విషయంలో ప్రస్తుతం ఉన్న పరిమితులను సడలించాలని సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజి బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయడం.

* బినామీ వ్యక్తుల పేరిట ఉన్న ఆస్తులను ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండానే స్వాధీనం చేసుకోవడమేగాక, ఇలాంటి నేరానికి పాల్పడిన వ్యక్తులకు ఏడేళ్లవరకు కారాగార శిక్ష విధించే అవకాశం కల్పిస్తూ బినామీ వ్యవహారాల (నిషేధ) సవరణ చట్టం 2016 అమలులోకి తీసుకుని రావడం కీలకమైన అంశం. రెవిన్యూ శాఖ ప్రకటనల మేరకు ఇప్పటికే 245 బినామీ వ్యవహారాలను గుర్తించగా, వాటిలో 124 కేసులకు సంబంధించి 55 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను స్వాధీనం కూడా చేసుకున్నారు.
* సుమారు లక్ష 37 వేల కోట్ల రూపాయల పన్ను ఎగవేతకు సంబంధించి (ఇందులో ఆదాయ పన్ను శాఖకు సంబంధించి 69,434 కోట్లు, కస్టమ్స్ శాఖకు సంబంధించి 11,405 కోట్లు, సెంట్రల్ ఎక్సైజ్ శాఖకు సంబంధించి 13,925 కోట్లు, సేవా పన్నులకు సంబంధించి 42,727 కోట్లు ఉంటాయని అంచనా) వచ్చిన ఫిర్యాదులలో 23,064 సోదాలు లేదా సర్వేలు (ఇందులో ఆదాయపన్ను శాఖకు సంబంధించి 17,525; కస్టమ్స్ శాఖకు సంబంధించి 2,509; సెంట్రల్ ఎక్సైజ్ శాఖకు సంబంధించి 1,913, సేవాపన్నులకు సంబంధించి 1,120 కేసులు) నిర్వహించారు.

ఆదాయపన్ను శాఖకు సంబంధించిన ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ 2,814 కేసులలో ప్రారంభించిన దర్యాప్తు 3,893 మంది అరెస్టుకు దారితీసింది. 519 కేసులను రిజిస్టర్ చేసి 396 సోదాలు నిర్వహించి, 79 కేసులలో అరెస్టులు చేయడమేగాక 14,933 కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను స్వాధీనపరుచుకున్నారు. అలాగే 2016 స్వచ్ఛంధ ఆదాయ వెల్లడి పథకం కింద 64,275 మంది 65,250 కోట్ల రూపాయల మేరకు ఆదాయాన్ని స్వచ్ఛందంగా ప్రకటించారు.

**నల్లధనంపై ఆర్థిక మంత్రి చేపట్టిన ప్రధానమైన సంస్కరణలు:**

* వ్యాపారంలో నగదు చెల్లింపులను రూ. పది వేల వరకు మాత్రమే అనుమతించడం.
* స్వచ్ఛంద సంస్థలు స్వీకరించే విరాళాలలో ఒక్కొక్కరి నుంచి నగదు చెల్లింపులను రెండు వేల రూపాయల వరకు మాత్రమే పరిమితం చేయడం.
* ఏదైనా కార్యక్రమం కోసం చేసే ఖర్చులో నగదు చెల్లింపులు రెండు లక్షలు మించితే ఆ ఖర్చుకు సమానమైన మొత్తం జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.
* ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో లావాదేవీలను కంప్యూటరీకరించి జిల్లా కేంద్ర సహకార బ్యాంకులతో అనుసంధానం చేయడం ద్వారా వ్యవసాయ రంగపు ఆదాయ మార్గంగా నల్లధనం చేరుకునే అవకాశం లేకుండా నివారించడం.

సెక్యూరిటీ కార్యకలాపాల పన్ను చెల్లించిన వ్యవహారాలకు మాత్రమే దీర్ఘ కాలిక పెట్టుబడులపై వచ్చే లాభాలకు సంబంధించిన పన్ను మినహాయింపును వర్తింపచేయడం. దీనివల్ల పన్నులు ఎగవేసేందుకు చేపట్టే వ్యాపారానికి సంబంధంలేని "కృత్రిమ లావాదేవీల"ను అదుపుచేసే అవకాశం లభిస్తుంది.

* పన్నులు ఎగవేసి విదేశాలకు పారిపోయే వ్యక్తుల ఆస్తులను జప్తుచేసే చట్టం తీసుకొచ్చేటందుకు జరుగుతున్న ప్రయత్నాలు సఫలమైతే వారు వెంటనే దేశానికి తిరిగి వచ్చి చట్టానికి లొంగిపోయే అవకాశం లభిస్తుంది.
* పెర్మనెంట్ అసెస్మెంట్ నెంబర్ (పాన్) కార్డు పొందటానికి, రిటర్న్ దాఖలు చేయడంతో సహా ఆదాయపన్ను చెల్లింపునకు సంబంధించిన అన్ని వ్యవహారాలకు, అలాగే బ్యాంకు ఖాతాలకు సంబంధించి "నో యువర్ కస్టమర్" పత్రంలోను ఆధార్ కార్డు వినియోగాన్ని తప్పనిసరి చేయడం జరిగింది. దీనివల్ల బోగస్ పాన్ కార్డులు, బోగస్ బ్యాంకు ఖాతాలు తెరిచి అక్రమ లావాదేవీలు నిర్వహించే మార్గాలు మూసుకుపోతాయి.

**నిజాయితీపరులకు బహుమతులు :**

ఒకవైపు పన్నుల వసూళ్లను పెంచుకుంటూనే మరోవైపు అభివృద్ధిని చాటిచెబుతూ పెట్టుబడిదారులకు స్పష్టమైన అవగాహన పెంచే విధంగా స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పడమే ప్రభుత్వ ధ్యేయం.

**పెట్టుబడిదారులకు అనువుగా ఉండే పన్నుల విధానం అమలుచేసేందుకు చేపడుతున్న చర్యలు:**

* పన్నుల వసూళ్లపై చట్టబద్ధమైన హక్కును వదులుకోకుండా తాను న్యాయమైన పద్ధతుల్లో వ్యవహరించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది.
* ఏడు ప్రధాన నగరాల్లో ఈ-అసెస్మెంట్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం వల్ల పన్నుచెల్లింపు దారులకు అధికారులకు మధ్య దూరాభారం తగ్గిపోవడంతో బాటు వ్యయప్రయాసలు తగ్గిపోయాయి.
* ఆన్-లైన్ పద్ధతిలో 2015 లో ఈ-సహయోగ్ పద్ధతిని ప్రవేశపెట్టడంవల్ల తప్పొప్పులను తక్షణమే సరిచేసే అవకాశం లభించడంతో చిన్నపాటి పన్ను చెల్లింపుదారులకు వ్యయప్రయాలు లేకుండా పోయాయి.

అలాగే ప్రత్యక్ష పన్నుల కేంద్ర మండలి (సీబీడీటీ), కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సయిజ్ బోర్డు అధికారులు పన్నుచెల్లింపు విధానాల్లో వస్తున్న మార్పులను ఎప్పటి కప్పుడు తమ పరిధిలోని పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు తెలియజేస్తుండడం వల్ల వారు జాగ్రత్తపడి తమ వాటా పన్నులను ముందుగానే చెల్లించే ఏర్పాట్లు కూడా చేసుకోగలుగుతున్నారు.

ఆదాయపన్ను సెటిల్మెంట్ కమిషన్ పరిధిని పెంచటం వల్ల మరింత ఎక్కువ మంది ఈ అవకాశాన్ని వినియోగించుకో గలుగుతున్నారు. ప్రధానమంత్రి కార్యాల యంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ అండ్ మానిటరింగ్ సిస్టం (సీపీజిఆర్ఏఎంఎస్), ఈ-నివారణ పోర్టల్‌లో ఒక పేజీ ఐ టీ రిటర్న్ ఫార్మ్ "సహజ" వంటివేగాక "ప్రాజెక్ట్ ఇన్సైట్" పేరిట ఆదాయపన్ను శాఖ చేపడుతున్న కార్యక్రమాలు కూడా పన్ను చెల్లింపుదారుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారాన్ని చూపుతున్నాయి.

## పెద్ద నోట్ల రద్దు

ఇటీవల 500, 1000 రూపాయల విలువగలిగిన పెద్ద నోట్లను రద్దుచేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థను ఇబ్బందిపెడుతున్న అవినీతి మూలాలపై దెబ్బకొట్టినట్టయింది. దొంగనోట్లను అరికట్టేందుకు, ఆర్థిక కార్యకలాపాలలో నగదు వాడకాన్ని తగ్గించి డిజిటలైజేషన్ దిశగా నడిపించేందుకు, ఆర్థిక లావాదేవీలలో పొదుపు పాటించేందుకు ఆర్థికవ్యవస్థను చక్కదిద్దేందుకు, వీటన్నిటి ఫలితంగా పన్ను చెల్లింపులు కూడా పెరగడంవల్ల స్థూల జాతీయోత్పత్తి పెరిగేందుకు కూడా దోహదపడింది. పెద్ద నోట్ల రద్దు అనంతరం బ్యాంకుల ద్వారా పెద్దఎత్తున జరిగిన నగదు లావాదేవీలపై విచారణ జరిపే అవకాశం ఏర్పడింది. బినామీ నగదు డిపాజిట్లు, పాత తేదీలతో స్థలాలా క్రయ,విక్రయాలు, బంగారు నగలు, ఇతర విలాస వస్తువుల కొనుగోళ్లు, అమ్మకాలు, పాన్ పరిధిలోకి రాకుండా చేసుకునేందుకు విడివిడి నగదు డిపాజిట్లు, చెల్లింపులు, ఇతర కార్యక్రమాలవంటివి ఎన్నో వెలుగులోకి వచ్చాయి. ఇలా సుమారు కోటి 9 లక్షల బ్యాంకు ఖాతాల్లో రెండు నుంచి 80 లక్షల రూపాయల విలువైన వ్యవహారాలు జరగగా వాటి మొత్తం విలువ 5.48 లక్షల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ఆదాయపన్ను శాఖ ఆపరేషన్ క్లీన్ మనీ కార్యక్రమం ద్వారా ఈ వ్యవహారాల్లో నిబద్ధత నిరూపించుకోవాలని కోరుతూ తొలివిడతలో సురు 18 లక్షల మందికి ఈ-మెయిల్స్ ద్వారాను, ఫోన్‌లో టెక్స్ట్ మెసేజ్ రూపంలోనూ సందేశాలు పంపింది. ఇందులో 12 లక్షల ఖాతాలలో జరిగిన లావాదేవీలపై ఆదాయపన్ను శాఖ వెబ్‌సైట్‌పై ఈ-ఫైలింగ్ ద్వారా సమాధానాలు వచ్చాయని, అధికారులు నిర్వహించిన సుమారు 1100 దాడుల్లో 600 కోట్ల రూపాయలకు పైగా విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్టు ఆర్థికమంత్రి రాజ్యసభలో వెల్లడించారు. అక్రమ ఆదాయం కలిగిఉన్న వ్యక్తులు తమ సొమ్మును బ్యాంకులో డిపాజిట్ చేసుకునే సందర్భంగా 50 శాతం పన్ను సొమ్మును పన్నుగా చెల్లించి, 25 శాతం సొమ్మును ఎలాంటి వడ్డీ పొందే వీల్లేని ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన బాండ్లు తీసుకునే అవకాశాన్ని ఈ ఏడాది మార్చి 31 వరకు కల్పించింది. మొత్తం మీద ప్రజలందరివద్ద ఉన్న నగదు ఏదో ఒక రూపంలో లెక్కలోకి అవకాశం రావడం హర్షదాయకం.

## డిజిటల్ ఆర్థిక వ్యవస్థ :

మన ఆర్థిక వ్యవస్థలో పెద్దఎత్తున నగదు లావాదేవీలు జరుగుతుండడమే .పన్ను ఎగవేతకు ప్రధాన కారణమవుతుంది. భారతదేశంలో జరిగే లావాదేవీలలో 98 శాతం నగదు రూపంలోనే జరుగుతుండగా నగదు లావాదేవీల విలువ మొత్తం వ్యవహారాలలో 68 శాతం ఉంటుందని ప్రైస్ వాటర్ కూపర్ సంస్థ 2015లో అంచనా వేసింది. పెద్దనోట్ల రద్దు తర్వాతా డిజిటల్ లావాదేవీలు ఊపందు కున్నాయి. డిజిటల్ లావాదేవీలవల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి. వాటివల్ల వ్యావహారిక పారదర్శకత సాధ్యమవుతుంది. పది శాతం కంటే తక్కువ స్థాయిలో నగదు లావాదేవీలు ఉన్నప్పుడు అవినీతికి అవకాశం లేదని ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ నివేదిక వెల్లడించింది. అవినీతి రహిత దేశాల్లో భారత దేశం 79వ స్థానంలో ఉండడం మనం గమనించదగ్గ అంశం.

నేషనల్ పెమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విజయవంతంగా ప్రవేశపెట్టిన యూనిఫైడ్ పెమెంట్స్ ఇంటర్ఫేస్ ప్లాట్ ఫారమ్ "భీం"ను 196 లక్షల మంది డౌన్లోడ్ చేసుకోగా "ఆధార్‌పే" కూడా అలాంటి సామర్థ్యాన్ని కలిగిఉంది. దీంతో దేశంలో డిజిటల్ లావాదేవీలు మరింత వేగవంత మయ్యే అవకాశం ఉంది. వీటన్నిటి ఫలితంగా 2017 మార్చి నాటికి దేశంలో డిజిటల్ లావాదేవీలు 20% పెరిగాయని అంచనా కాగా వీటి విలువ రెండు వేల కోట్ల రూపాయలకు పైబడినట్టు లెక్కిస్తున్నారు.

రెండు కోట్ల రూపాయలలోపు టర్నోవర్ కలిగిన సంస్థలలో డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు డిజిటల్ కార్యకలాపాలపై ఆదాయపు పన్ను శాతాన్ని 8 నుంచి 6 శాతానికి తగ్గించారు. అంతేగాకుండా మైక్రో ఎటిఎంలు, పిఓఎస్ యంత్రాల కొనుగోలుపై బీసీడీ, ఎక్సయిజ్, సీవీ డ్యూటీ, ఎస్ఏడీ వంటి పన్నుల మినహాయింపునకు అవకాశం కల్పించింది. ఇప్పటికే పాన్ సమాచారాన్ని ఆధార్‌తో అనుసంధానించడమే గాక 50 వేల రూపాయలకు పైగా విలువైన వ్యాపార

*తరువాయి 32వ పేజీలో...*

# విజ్ఞాన విపంచి



ప్రాతూరి పోతయ్య శర్మ

1) ఉత్తరాఖండ్ హై కోర్ట్ , ఇటీవల ఏ నదులకి 'జూరిస్టిక్ / లీగల్ పర్సన్ / లివింగ్ ఎన్టిటి (మానవ) హక్కులు కల్పించింది?
ఎ) గంగ & యమున నదులు
బి) కృష్ణ సి) గోదావరి డి) కావేరి

2) సాహిత్య అకాడమీ అవార్డు గెలుచుకున్న తొలి ఇండియన్ ఇంగ్లీష్ కవి ఎవరు ?
ఎ) R.K. లక్ష్మణ్
బి) జయంత మహాపాత్ర
సి) నీరద్ C. చౌదరి
డి) రవీంద్ర నాథ్ టాగోర్

3) న్యూజిలాండ్ పార్లమెంట్‌లో ఏ నదికి మనవ హక్కులు కల్పించారు, తే అవా తుపువా (Te Awa Tupua) బిల్ ద్వారా ?
ఎ) మిసిసిప్పి నది
బి) వాంగనుయ నది (Whanganui River)
సి) థేమ్స్ నది డి) టైగ్రిస్ నది

4) ఏప్రిల్ 10, 1917 నాడు మహాత్మా గాంధీ పాట్నా (నేటి బీహార్ రాజధాని) వచ్చారు. ఏప్రిల్ 17, 1917 నుండి చంపారణ్ సత్యాగ్రహం ప్రారంభించారు. ఇప్పటికి 100 సంవత్సరాలు పూర్తయ్యింది. చంపారణ్ జిల్లాహెడ్ క్వార్టర్స్ ఏది?
ఎ) మోతీహారి బి) ముజఫర్ నగర్
సి) రాక్సాల్ డి) రాజ్ గిర్

5) షా జహాన్ భార్య ముంతాజ్ మహల్ (ఈమె మరో పేరు అర్జుమన్ బాను) (జూన్ 16–17, 1631 రాత్రి పూట) గౌహర్ ఆరా బేగంకు జన్మనిచ్చి ఎక్కడ మరణించింది?
ఎ) బాద్షాహి ఖిలా, బుర్హాన్ పూర్, మధ్య ప్రదేశ్
బి) ఆగ్రా సి) ఢిల్లీ డి) లాహోర్

6) ఆగ్రాలోని తాజ్‌మహల్‌కి గతంలో గల పేరు ఏది?
ఎ) బిబి–కా–మక్బారా
బి) రౌజా–ఏ–మునావ్వారా
సి) గోల్ గుంబజ్ డి) ఎర్ర కోట

7) ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్? (గ్రంధాలు: రచయితలు)
ఎ) 'మిస్టర్ & మిసెస్ జిన్నా': షీలా రెడ్డి
బి) 'నంబర్స్ డోంట్ లై 61 హిడెన్ క్రికెట్ స్టోరీస్': ఇంపాక్ట్ ఇండెక్స్ & ఆకాష్ చోప్రా
సి) 'హోం అఫ్ ది బ్రేవ్': నితిన్ A. గోఖలే & బ్రిగేడియర్ S.K. చట్టర్జీ
డి) పైవన్నీ

8) ఇటీవల జమ్మూ & కాశ్మీర్‌లో ప్రధాన మంత్రి ప్రారంభించిన సొరంగ మార్గం (టన్నెల్) వివరాలేవీ?
ఎ) పొడవు: 9.28 కి.మి.
బి) ఇది ఉదంపూర్ జిల్లాలోని పర్వతాల్ని, రాంబాన్‌తో కలుపుతోంది
సి) నిర్మాణ వ్యయం రు. 3,720 కోట్లు, దీని నిర్మాణం వల్ల ప్రయాణ సమయం రెండు గంటలు తగ్గుతుంది
డి) పైవన్నీ

9) ఎక్స్ పోర్ట్ ఇంపోర్ట్ బ్యాంకు అఫ్ ఇండియా 2017–18లో గ్లోబల్ మీడియం టర్మ్‌నోట్ (GMTN) పద్ధతిలో ఇంటర్ నేషనల్ మార్కెట్ నుండి ఎంత ధనం తీసుకోదల్చింది? (బిలియన్ US డాలర్లలో )
ఎ) సుమారు 3 బి) 6.5
సి) 10. 5 డి) 5

10) జనరల్ యాంటి ఎవాయ్ డేన్స్ రూల్స్ (GAAR) ఎప్పటి నుండి అమలు లోకి వచ్చాయి ?
ఎ) 1.1.2017 బి) ఏప్రిల్ 1, 2017
సి) 1.7.2017 డి) 26.1.2017

11) ఏప్రిల్, 2017 నాటికీ 150 ఏళ్ళు పూర్తి చేసుకున్న హై కోర్ట్ ఏది ?
ఎ) మద్రాస్ హైకోర్ట్
బి) అలహాబాద్ హైకోర్ట్, UP
సి) ముంబై హైకోర్ట్ డి) పాట్నా హైకోర్ట్

12) 'తీస్తా' నదీ జలాలపై పూర్తిగా ఆధారపడి ఎక్కడి రైతులు పంటలు పండించుకుంటారు ?
ఎ) జల్పాయ్ గురి బి) సౌత్ దీనాజ్‌పూర్
సి) డార్జీలింగ్ డి) పైవన్నీ

13) ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా 2018 నాటకి కొత్త M 3 టైపు/మోడల్ ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్‌లు (EVMs) కొనటానికి ఎంత ఖర్చు పెట్టాల్సివచ్చింది (కోట్ల రూపాయలలో)?
ఎ) 1,940 బి) 500 సి) 300 డి) 200

14) జాతీయ రహదారులు మరియు రాష్ట్ర రహదారులు నుండి ఎంత దూరం లోపల మద్యం దుకాణాలు ఉండరాదని, ['లిక్కర్ ఫ్రీ జోన్' అని] సుప్రీమ్ కోర్ట్ మొదట తీర్పు ఇచ్చింది (ఇది 1.4.2017 నుండి అమలులోకి వచ్చింది)?
ఎ) 500 మీటర్లు బి) 10 మీటర్లు
సి) 50 మీటర్లు డి) ఇవేవి కావు

15) సెప్టెంబర్ 2010 నాటి అలహాబాద్ హైకోర్ట్ తీర్పు ప్రకారం అయోధ్యలోని రామ జన్మ భూమి వివాస్పద 2.77 ఎకరాలలో ఎవరెవరికి భాగాలున్నాయి ?
ఎ) సున్ని వక్ఫ్‌బోర్డు బి) నిర్మోహిఅఖారా
సి) రామ్ లల్లా డి) పై ముగ్గురికి

16) 'నమామి గంగే' ప్రోగ్రాం కింద మార్చ్ 20, 2017 వరకు సాధించిన వివరాలేవీ? ఇతర అంశాలు ఏవి ?
ఎ) రూ. 10,730.71 కోట్లు ఖర్చు కాగల 145 ప్రాజెక్టు మంజూరు చేశారు
బి) 72 ప్రాజెక్ట్ లు: రోజుకి 932.84 లీటర్ల (MLD) న్యూ స్యూయేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు (STP) ఏర్పాటు
సి) 'నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా' ప్రకారం అత్యధికంగా కలుషిత వ్యర్ధ పదార్థాలు పంపే తోళ్ళ పరిశ్రమలు, ఇతర పరిశ్రమలు ఎక్కువగా ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్‌లో ఉన్నాయి. డి) పైవన్నీ

17) నోబెల్ సాహిత్య బహుమతి 2016 అందుకున్న బాబ్ డైలాన్ రాసి, ఆలపించినగీతాలు ఏవి? ఆల్బం ఏది?
ఎ) 'లవ్ సిక్ అండ్ ఫుల్ మూన్'& 'ఎంప్టీ అర్మ్స్'
బి) 'ట్రిప్లి కేట్' :నూతన ఆల్బం
సి) 'బ్లోయింగ్ ఇన్ ది విండ్', 'హరికేన్', & 'మిస్టర్తామ్బోరిన్ మాన్' డి) పైవన్నీ

18) నోబెల్ సాహిత్య బహుమతిగా ఇచ్చే బంగారు మెడల్ మీద ఎవరు రాసిన సాహిత్యం వుంటుంది?
ఎ) వర్జిల్ రాసిన 'ఏ నీడ్' పుస్తకంలోని పంక్తులు
బి) జాన్ మిల్టన్ రాసిన "పారడైజ్ లాస్ట్" పంక్తులు.
సి) షేక్స్పియర్ రాసిన "హామ్లెట్" వాక్యాలు
డి) ఇవేవి కావు

19) UNDP విడుదల చేసిన '2016 హ్యూమన్ డెవలప్మెంట్ ఇండెక్స్'లో భారత దేశ స్థానం ఎంత?
ఎ) 131 బి) 188 సి) 120 డి) 140

20) UNDP విడుదల చేసిన '2016 హ్యూమన్

డెవలప్‌మెంట్ ఇండెక్స్'లో మొదటి మూడు స్థానాల్లో ఉన్న దేశాలేవీ ?
ఎ) నార్వే (0.949)
బి) ఆస్ట్రేలియా (0.939)
సి) స్విట్జర్లాండ్ (0.939)
డి) పైవన్నీ వరుసగా

21) అసియాలోనే అతి పెద్దదైన తులిప్ గార్డెన్, 30 హెక్టార్ల విస్తీర్ణంలో శ్రీనగర్, J&Kలో ఉంది. ఇక్కడ ఏప్రిల్ మాసంలో 1.5 మిలియన్ తులిప్బల్బ్‌లు (మొగ్గలు) వికసిస్తాయి. దీనికి దగ్గర్లో ఉన్న పర్వతాల పేరు ఏది ?
ఎ) కంచగంగా
బి) జబార్ వాన్ పర్వత శ్రేణి
సి) కారకోరం
డి) పూర్వాంచల్

22) 'వయనాడ్ వైల్డ్ లైఫ్ శాన్ క్చువరి' ప్రాంతంలో సంచరించే 'భరతన్ SI' అనే ఏనుగుని 'పరంబికులం టైగర్ రిజర్వు'లోనికి తరలించాలని అనుకుంటున్నారు. ఇది ఏ ప్రాంతంలో ఉంది ?
ఎ) పాలక్కాడ్ జిల్లా (కేరళ – తమిళనాడు సరిహద్దు ప్రాంతం).
బి) కల్లూర్
సి) తొట్టమూల
డి) కోయంబత్తూర్

23) 'కెన్' నది మీద నిర్మించ దలచిన ధౌడన్ డ్యాం ప్రాజెక్ట్ వివరాలేవీ ?
ఎ) ఎత్తు: 77 మీటర్లు బీ వెడల్పు: 2 కిలోమీటర్లు
బి) 230 కి.మీ. పొడవున్న కాలువ తవ్వుతారు
సి) బుందేల్ ఖండ్ (UPలో) & మధ్యప్రదేశ్‌లో ఉన్న 3.64 లక్షల హెక్టార్ల భూమి సాగులోకి వస్తుంది.
డి) పైవన్నీ

24) 'డెబ్బీ'అనే తుఫాన్ ఇటీవల ఏ దేశంలో వచ్చింది?
ఎ) కెనడా
బి) ఆస్ట్రేలియా
సి) UK
డి) జర్మనీ

25) ఇటీవల పెరగ్వే దేశ పార్లమెంట్ (కాంగ్రెస్) బిల్డింగ్ కి కొందరు నిప్పు పెట్టారు . పెరగ్వే దేశ రాజధాని ఏది ?
ఎ) లిమా
బి) అసన్సయాన్
సి) ఆక్రా
డి) కైరో

26) స్మార్ట్ సిటీకి ఉండే స్మార్ట్ లక్షణాలు ఏవి ?
ఎ) స్మార్ట్ఎనర్జీ ; స్మార్ట్ బిల్డింగ్స్
బి) స్మార్ట్ మొబిలిటీ ; స్మార్ట్ హెల్త్ కేర్
సి) స్మార్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్; స్మార్ట్ టెక్నాలజీ; స్మార్ట్ గవర్నెన్స్; స్మార్ట్ ఎడ్యుకేషన్; స్మార్ట్ సిటిజెన్
డి) పైవన్నీ ('స్మార్ట్' అంటే డిజిటల్ టెక్నాలజీని వాడుకుంటూ ప్రజలకు మేలు చేయటం)

27) భివాండిలో ప్రారంభించిన 'కాంప్రేహేన్సివ్ స్కీం ఫర్ పవర్‌లూం సెక్టార్ డెవలప్‌మెంట్' వివరాలేవీ?
ఎ) ఈ పథకాన్ని 47 సెంటర్లలో చేపడతారు.
బి) 2017–18 నుండి రాబోయే 3 ఏళ్ల కాలంలో రూ. 487 కోట్లు ఖర్చు పెడతారు.
సి) ప్రధాన మంత్రి క్రెడిట్ స్కీం కింద సోలార్ ఎనర్జీ ఏర్పాటు చేసుకోవటంలో నేతపని వారికి రాయితీ లభిస్తుంది.
డి) పైవన్నీ

28) SBIలో 5 అసోసియేట్ బ్యాంకులు మరియు భారతీయ మహిళా బ్యాంకు విలీనం అయ్యాక, ప్రపంచంలో ఉన్న అతి పెద్ద 50 బ్యాంకులలో ఒకటిగా SBI ఇటీవల అవతరించింది. నూతన అవతారంలో SBIకి సంబంధించి ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్?
ఎ) ATM ల సంఖ్య : సుమారు 59,000
బి) కస్టమర్ల సంఖ్య : 37 కోట్లు (డిపాజిట్‌లు : రూ. 24 లక్షల కోట్లు)
సి) ఉద్యోగుల సంఖ్య : 2,70,000; & బ్రాంచీల సంఖ్య : 24,000
డి) పైవన్నీ

29) షాంఘై, చైనాలో హెడ్ ఆఫీస్ ఉన్న న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు (NDB) ప్రెసిడెంట్ ఎవరు? (ఈ బ్యాంకు నుండి భారత దేశం US $ 2 బిలియన్‌ల రుణం కోసం ప్రయత్నిస్తోంది)
ఎ) జింయాంగ్ కిం
బి) K.V. కామత్
సి) హిల్లరీ క్లింటన్
డి) వీరెవరూ కారు.

30) ఈ కింది వాటిల్లో ఏవి కరెక్ట్ (తేయాకు పండించే ప్రాంతాలు : రాష్ట్రాలు)?
ఎ) గోలాఘాట్: అస్సాం
బి) జల్ పాయ్ గురి : పశ్చిమ బెంగాల్
సి) కూనూర్ : తమిళనాడు
డి) పైవన్నీ

31) థేని దగ్గర నిర్మించ తలపెట్టిన 'ఇండియా–న్యూట్రినో ప్రాజెక్ట్'కు ఇచ్చిన 'ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ సర్టిఫికేట్'ను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, సదరన్ బ్రాంచ్, చెన్నై, ఏ కారణం చేత తాత్కాలికంగా నిలిపి వేసింది ?
ఎ) ఇడుక్కి జిల్లా , కేరళలో ఉన్న మధికెట్టన్ షోలా నేషనల్ పార్క్ కి 4.9 కి.మి. దూరంలో ఉండటం చేత.
బి) ఇది తమిళనాడు – కేరళ రాష్ట్రాల సరిహద్దుకి ఒక కిలోమీటర్ దూరంలో ఉండటం.
సి) పై కారణాల వల్ల ఇది 'A' కేటగరీ ప్రాజెక్ట్ కావటం
డి) పైవన్నీ

32) ఇటీవల భారత రాష్ట్రపతి ఎవరెవరికి, ఈ కింది అవార్డులు ఇచ్చారు ?
ఎ) పరమ్ విశిష్ట్ సేవా మెడల్ : లెఫ్టి నెంట్ జనరల్ ప్రవీణ్ బక్షి
బి) కీర్తి చక్ర : మేజర్ రోహిత్ సూరి
సి) శౌర్య చక్ర : నాయిబ్ సుబేదార్ విజయ్ కుమార్
డి) పై అందరూ

33) UNO సెక్యూరిటీ కౌన్సిల్‌కి చైర్మన్‌గా రెండు నెలల పాటు ఎవరు ఉంటారు ?
ఎ) నిక్కీ హేలీ (US అంబాసిడర్‌గా UNO లో ఉన్నారు )
బి) బాన్ కీ మూన్
సి) U. థాంట్
డి) ఏంజెలా మెర్కెల్

34) UP గవర్నమెంట్ ఒక లక్ష రూపాయలలోపు వ్యవసాయ రుణాలు మాఫీ చేయదల్చింది. దీనికి స్మాల్ & మార్జినల్ రైతులు అర్హులు . ఎవర్ని మార్జినల్ ఫార్మర్ (రైతు) అంటారు?
ఎ) 5 ఎకరాలు
బి) 2.5 ఎకరాల భూమి ఉన్న రైతు
సి) 10 ఎకరాలు
డి) 15 ఎకరాలు

35) BBIN దేశాలు అని వేటిని అంటారు ?
ఎ) B : బంగ్లాదేశ్ & భూటాన్
బి) I : ఇండియా
సి) N : నేపాల్
డి) పైవన్నీ (SAARC దేశాలలో కనెక్టివిటీ కోసం ఏర్పాటు చేసిన సబ్–గ్రూపింగ్ ఇది)

36) GSTN వివరాలేవీ?
ఎ) గూడ్స్ & సర్వీస్ టాక్స్ నెట్ వర్క్
బి) ఇది దేశవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న టాక్స్ గురించిన ఎలక్ట్రానిక్ బ్యాక్ బోన్ నెట్ వర్క్
సి) దీనిలో 51 శాతం షేర్లు HDFC, ICICI బ్యాంకులకు ఉన్నాయి
డి) పైవన్నీ (దీన్ని మే , 2017లో పరిక్షించనున్నారు )

37) లండన్‌లో ఎవరు 'మసాలా' బాండ్స్‌ను రాబోయే రెండు నెలల్లో జారీచేయబోతున్నారు ?
ఎ) NTPC
బి) నేషనల్ హై వేస్ అథారిటీ అఫ్ ఇండియా
సి) HDFC
డి) LIC

38) ప్రఖ్యాత గాయని కిషోరి అమోంకర్ దేనికి ప్రసిద్ది?
ఎ) జైపూర్ ఘరానా , ఖు మ్రి ; భజనలు
బి) కర్ణాటక సంగీతం
సి) బనారస్ ఘరానా
డి) లక్నో ఘరానా

39) రీజినల్ కాంప్రేహెన్సివ్ ఎకనామిక్ పార్టనర్ షిప్ (RCEP) వివరాలు ఏవి?
ఎ) 16 అసియా–పసిఫిక్ దేశాల మెగా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ ఇది.
బి) దీనిలో 10 ASEAN దేశాలు ఉన్నాయి
సి) భారత్, జపాన్, చైనా, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ఉన్నాయి.
డి) పైవన్నీ

40) సౌత్ ఏషియా సబ్‌రీజినల్ ఎకనామిక్ కోఆపరేషన్ ( SASEC) ఫ్యామిలీలో ఏ దేశాన్ని ఇటీవల చేర్చుకున్నారు ?
ఎ) ఇండోనేషియా
బి) మయన్మార్
సి) ఫిలిప్పీన్స్
డి) బ్రూని

41) ఇటీవల ఇస్లామాబాద్ లో నిర్వహించిన ఇండస్ వాటర్ కమిషన్ మీటింగ్ లో భారత్ & పాకిస్తాన్ ప్రతినిధులు ఏ అంశాలు చర్చించారు?
ఎ) పాకాల్ దల్ బి) లోయర్ కల్నాయ్
సి) మియర్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్లాంట్స్
డి) పైవన్నీ

42) ఏప్రిల్ 6 , 2017 నాడు, RBI రివర్స్ రేపో రేట్‌ని ఎంతగా నిర్ధారించింది?
ఎ) 6% బి) 3% సి) 5% డి) 4%

43) ఇటీవల RBI డిప్యూటీ గవర్నర్‌గా ఎవర్ని నియమించారు ?
ఎ) K.P.కనుంగో (Shri B.P. Kanungo)
బి) R. గాంధీ
సి) ఉషా అనంత సుబ్రహ్మణ్యం
డి) శిఖా శర్మ

44) RBI చేసినప్రతిపాదితస్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ (SDF) ఎందుకోసం?
ఎ) సర్ ప్లస్ క్యాష్ ను డ్రెయిన్ చెయ్యటానికి
బి) రెపోరేట్ కన్నా తక్కువ రేట్‌లో ఉండే పద్ధతిలో ఇవ్వటానికి
సి) ఎలాంటికొల్లేటరల్ హామీలు లేకుండా ఇవ్వటానికి డి) పైవన్నీ

45) డేవిస్ కప్ (టెన్నిస్) పోటీ ఇక్కడ నిర్వహించ దలచారు?
ఎ) నాగ్ పూర్
బి) (KSLTA స్టేడియం) కబ్బన్ పార్క్, బెంగళూరు, కర్ణాటక.
సి) కాన్పూర్ డి) ధర్మశాల

46) భారత రాజ్యాంగపు స్టేట్ లిస్టు (రాష్ట్ర జాబితా)లో 15వ ఎంట్రీ లో ఏమి ఉంది ?
ఎ) పశువుల రక్షణ & కాపాడుట
బి) మద్యపాన నిషేధం సి) వరకట్న నిషేధం
డి) కుటీర పరిశ్రమల ప్రోత్సాహం

47) ఏ రాష్ట్రములో మిధిలా ప్రింట్ వస్త్రాలు ప్రసిద్ధి?
ఎ) ఒడిశా బి) బీహార్
సి) తమిళనాడు డి) కేరళ

48) 'గాంధీ ఇన్ చంపారణ్' అనే పుస్తక రచయిత ఎవరు?
ఎ) మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్
బి) D.G. టెండూల్కర్
సి) APJ అబ్దుల్ కలాం
డి) C. సుబ్రమణియన్

49) 250 సంవత్సరాల క్రితం సర్వే ఆఫ్ ఇండియా ప్రారంభమయ్యింది. ప్రస్తుతం దీని సర్వేయర్ జనరల్ ఎవరు?
ఎ) జార్జ్ ఎవరెస్ట్ బి) స్వర్ణ సుబ్బారావు
సి) S. క్రిస్టోఫర్ డి) రాజీవ్ మేహర్షి

50) UNO ఇంటర్నేషనల్ హాపినెస్‌డే (మార్చ్ 20, 2017) సందర్భంగా విడుదల చేసిన వరల్డ్ హాపినెస్ 2017 రిపోర్ట్ ప్రకారం ఏ దేశం ప్రపంచంలో అత్యంత సంతోషంతో ఉన్న దేశం?
ఎ) నార్వే బి) ఐస్ ల్యాండ్
సి) స్వీడన్ డి) చైనా

51) UNO, వరల్డ్ హ్యాపినెస్ రిపోర్ట్‌ను 2012 నుండి విడుదల చేస్తోంది. దీన్నీ తయారు చేయటానికి ఏ అంశాలు పరిగణనలోకి తీసుకుంటున్నారు?
ఎ) ఇతరులయోగక్షేమాల బాధ్యత వహించటం, స్వేచ్ఛ, దాతృత్వం.
బి) నిజాయితీ, ఆరోగ్యం
సి) ఆదాయం, మంచి పరిపాలన
డి) పైవన్నీ

52) దేన్నీ ట్రిగ్గర్ చేయటం ద్వారా యురోపియన్ యూనియన్ నుండి బ్రిటన్ ఎగ్జిట్ (బ్రె క్సిట్) కాదలిచింది?
ఎ) రోమ్ ట్రియటి
బి) ఆర్టికల్ 50 (లిస్ బాన్ ట్రియటిలో ఇది ఒక సెక్షన్)
సి) జెనీవా ఒప్పందం డి) పారిస్ ఒప్పందం

53) CGST బిల్; IGST బిల్; GST (కాంపెన్సేషన్ టు ది స్టేట్స్) బిల్; యూనియన్ టెర్రిటరీ GST బిల్, 2017 అనే నాలుగు బిల్లులను పార్లమెంట్ & రాష్ట్రపతి ఆమోదించారు. స్టేట్ GST బిల్లులను ఎవరు కూడా ఆమోదించాలి?
ఎ) రాష్ట్ర అసెంబ్లీలు బి)రాష్ట్ర హైకోర్ట్‌లు
సి) జిల్లాపరిషత్తులు డి) గ్రామ పంచాయతీలు

54) ప్రతిపాదిత రైల్ డెవలప్ మెంట్ అథారిటీ (రైల్ రెగ్యులేటర్) వివరాలేవీ?
ఎ) దీని కార్యాలయం ఢిల్లీలో ఉంటుంది.
బి) రూ. 50 కోట్ల నిధితో దీన్ని ఏర్పాటు చేస్తారు
సి) రైల్వే ఆక్ట్, 1989 ప్రకారం దీని విధులు ఉంటాయి. (రైల్వే చార్జీలు వంటివి రెకమెండ్ చేస్తారు)
డి) పైవన్నీ

55) 'జిందగీ నామా' పుస్తకం రాసినందుకు, సాహిత్య అకాడమీ అవార్డు ఎవరికిచ్చారు ?
ఎ) సంజయ్ చోప్రా బి) కృష్ణా సోబ్తీ
సి) నమితా రాయ్ ఘోష్
డి) ఫ్రాంజ్ కాఫ్కా

56) భారత రాజ్యాంగ 123 సవరణ బిల్లు ద్వారా దేనికి/ఏ కమిషన్‌కి రాజ్యాంగ హోదా కల్పించారు (దీన్ని లోక్ సభ మోదించింది)?
ఎ) నేషనల్ కమిషన్ ఫర్ సోషల్లీ & ఎడ్యుకేషనల్లీ బ్యాక్ వార్డ్ క్లాసెస్
బి) GST బిల్లు సి) ఆధార్ బిల్లు
డి) ఫైనాన్స్ బిల్లు

57) ఒడిశా సముద్రతీరంలోని రుషి కుల్యా రూకరీదేనికి ప్రసిద్ధి ?
ఎ) జలగలు
బి) ఇక్కడ ప్రతి ఏటా మార్చ్– ఏప్రిల్ మాసంలో ఆలివ్ రిడ్లీ తాబేళ్లు సముద్రతీర ఇసుకలో గుడ్లు పెడతాయి . కొద్ది రోజులలోనే ఆ గుడ్లు పొదగ బడి పిల్లలు బైటికి వచ్చి, సముద్ర తీరపు ఇసుకలో నడుచు కుంటూ, సముద్రము వైపు వెళ్లిపోతాయి (రూకరీ: తాబేళ్లు గుడ్లు పెట్టె చోటు )
సి) తిమింగలాలు డి) డాల్ఫిన్‌లు

58) ఇటీవల ఏప్రిల్ 2017లో ఢిల్లీలో నిర్వహించిన ఇంటర్–స్టేట్ కౌన్సిల్ మీటింగ్ (ISC)కి ఎవరెవరు హాజరయ్యారు ?
ఎ) రాజ్‌నాద్ సింగ్ బి) అరుణ్ జైట్లీ
సి) రాష్ట్రాల ముఖ్యమంత్రులు / లేకవారి ప్రతినిధులు.
డి) పై అందరూ (గవర్నర్ల అధికారాలు, కేంద్ర – రాష్ట్ర సంబంధాలపై MM పుంఛీ కమిషన్ సూచనలను, తదితర అంశాలను చర్చించారు)

59) మణిపూర్ రాష్ట్రానికి ఏ దేశంతో 358 కి.మీ. పొడవు గల సరిహద్దు ఉంది? (ఇక్కడ గోల్డెన్ ట్రయాంగిల్ ఆకారంలో భూభాగం ఏర్పడి, సారవంతమైన లోయలు, నేలలు ఉన్నాయి.)
ఎ) సింగపూర్ బి) మయన్మార్
సి) ఇండోనేషియా డి) థాయిలాండ్

60) సుమారు 300 సంవత్సరాల చరిత్ర నేపధ్యం గల 'మాతీ తలి కుస్తీ' అనే సినిమా ఇటీవలి 64 జాతీయ సినిమా అవార్డులలో 'బెస్ట్ ఎక్స్‌ప్లో రేషన్/ అడ్వెంచర్ ఫిలిం' గా ఎంపిక అయ్యింది. 'మాతీ తలి కుస్తీ' ఎక్కడ ప్రసిద్ధి?
ఎ) చండీగఢ్
బి) ఛిం ఛే ఢి తాలిం, పూణే, మహారాష్ట్ర
సి) రాయ్ బరేలి డి) పిత్తోర్ ఘర్

## జవాబులు (మే - 2017)

| | | | |
|---|---|---|---|
| 1–ఎ | 16–డి | 31–డి | 46–ఎ |
| 2–బి | 17–డి | 32–డి | 47–బి |
| 3–ఎ | 18–ఎ | 33–ఎ | 48–బి |
| 4–ఎ | 19–ఎ | 34–బి | 49–బి |
| 5–ఎ | 20–డి | 35–డి | 50–ఎ |
| 6–బి | 21–బి | 36–డి | 51–డి |
| 7–డి | 22–ఎ | 37–బి | 52–బి |
| 8–డి | 23–డి | 38–ఎ | 53–ఎ |
| 9–ఎ | 24–బి | 39–డి | 54–డి |
| 10–బి | 25–బి | 40–బి | 55–బి |
| 11–బి | 26–డి | 41–డి | 56–ఎ |
| 12–డి | 27–డి | 42–ఎ | 57–బి |
| 13–ఎ | 28–డి | 43–ఎ | 58–డి |
| 14–ఎ | 29–బి | 44–ఎ | 59–బి |
| 15–డి | 30–డి | 45–బి | 60–బి |

### పన్ను చెల్లింపు, పాన్ కార్డులకు నూతన మొబైల్ అప్లికేషన్:




డిజిటల్ ఇండియా ఉద్యమంలో భాగంగా ఆదాయపు పన్ను లెక్కకట్టడం, చెల్లింపు, సంబంధిత పత్రాల దాఖలు వంటి కార్యక్రమాలకు ఒక నుతన అప్లికేషన్ ను ఆదాయపు పన్ను శాఖ త్వరలో ప్రవేశపెట్టనున్నది. పాన్ కార్డుల జారీకి కూడ ఈ అప్లికేషన్ ఉపయోగిస్తుంది. దీనితో ఇకపై స్మార్ట్ ఫోన్ ద్వారానే అన్ని లావాదేవీలు జరుపవచ్చు, ఆధార ఆధారంగా E-KYCని నిముషాల్లో పొందవచ్చు. ఆర్థిక మంత్రిత్వ శాఖవారి అనుమతితో త్వరలో ఈ అప్లికేషన్, ప్రజలకు అందుబాటులోకి రానున్నది.

### ఇకపై ఎస్.ఎం.ఎస్ ద్వారా రైల్వే టికెట్లు:




ఇకపై పొట్టి సమాచార సేవ, పొ.స.సే. (ఎస్.ఎం.ఎస్) ద్వారా రైల్వే టికెట్లు పొందవచ్చు. 139 నెంబరుకు ఒక పొ.స.సే.ను పంపడం ద్వారా USSD సేవద్వారా టికెట్ పొందవచ్చు. దీనికి అంతర్జాలం అవసరం లేదు. మన ప్రయాణ వివరాలను, అంటే ఎక్కడినుండి ఎక్కడికి, ప్రయాణతేదీ వగైరాలను పంపితే మనకు ఒక ట్రాన్సాక్షన్ ఐడి వస్తుంది. దీనితో ఛార్జీ చెల్లిస్తే టికెట్ పొందవచ్చు. దీనికోసం వ్యక్తులు ముందుగా IRCTC వెబ్‌సైట్‌లో నమోదుచేయించుకోవాలి. ఇలా నమోదు చేసుకున్న ప్రతివ్యక్తికీ, నాలుగంకెల MMID నెంబరును కేటాయిస్తారు. దీనిద్వారా గరిష్టంగా ఆరుగురికి టికెట్ రిజర్వు చేసుకోవచ్చు.

### సాధారణ సేవ కేంద్రాలు:




డిజిటల్ ఇండియా కార్యక్రమంలో సాధారణ సేవాకేంద్రాలు కీలక భూమికను నిర్వహిస్తున్నాయి. ఈ కేంద్రాలనుండే వివిధ సేవలు ప్రజలకందుతాయి. గ్రామీణ ప్రాంతాలలో అయితే, ఇవి కేవలం సమాచారాన్ని అందించే సాధనాలుగా మాత్రమే కాక, కీలక ప్రభుత్వ కార్యకలాపాలలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచుతాయి. స్థానికంగా నివాస ముంటూ, 18 సంవత్సరాలు నిండిన, కనీసం పదవతరగతి పాసయిన, తగిన సాంకేతిక అనుభవమున్న ఎవరైనా ఈ కేంద్రాల సేవలను అందించవచ్చు.

### డిజిటల్ సాక్షరత అభియాన్, డిఎస్ఎ




దేశవ్యాప్తంగా 50 లక్షల మంది యువతకు, మూడు సంవత్సరాలలో కంప్యూటర్ విద్యనందించేందుకు రూ. 450 –500 కోట్ల కేటాయింపుతో కేంద్ర ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని ప్రారంభించింది. గుర్తించిన కొన్ని ప్రైవేటు సంస్థల ద్వారా కొన్ని గుర్తించిన జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ■

## ఏజెంట్లు కావలెను

యోజన తెలుగు మాస పత్రిక పంపిణీకి ఆంధ్రప్రదేశ్‌లో ఏజెంట్‌లు కావలెను. సోల్ సెల్లింగ్ విధానంలో కానీ, జిల్లాల వారీగా కానీ ఏజెంట్‌లు కావలెను.

**వివరాలకు సంప్రదించండి**

ఎడిటర్, **యోజన (తెలుగు),**
హైదరాబాద్.
ఫోన్ 9440406712.
e-mail : yojana_telugu@yahoo.co.in

*27వ పేజీ తరువాయి...*

## పారదర్శక ఆర్థిక వ్యవస్థ దిశగా...

కార్యకలాపాలన్నింటికీ కూడా ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేశారు.

**వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి)**

స్వతంత్రం వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున చేపట్టిన సంస్కరణల్లో పన్నుల విధానంలో తెచ్చిన మార్పుల్లో ప్రధానమైనదిగా వస్తుసేవా పన్నును చెప్పుకోవచ్చు. భారతీయులందరికీ ఒకే మార్కెట్ ఏర్పాటు చేసి పన్నుల విధానాన్ని సంస్కరించి పెట్టుబడులను పెంచేందుకు, ఆదాయాన్ని పెంచుకునేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య పన్నులలో వాటాల పంపిణీకి జీఎస్టీ తోడ్పడుతుంది. జీఎస్టీకి సంబంధించి నాలుగు బిల్లులు పార్లమెంటులో ఆమోదం పొందడం వల్ల జులై ఒకటో తేదీనాటికి ఇది అందుబాటులోకి వచ్చే అవకాశము ఏర్పడింది. జిఎస్టీ అమలు అత్యాధునిక సమాచార సాంకేతిక పరిజ్ఞానంతో ముడిపడి ఉండడంవల్ల పన్ను ఎగవేతదారులను క్షణాల్లో గుర్తించి పెద్దఎత్తున జరిమానా విధించడమేగాక కఠినంగా శిక్షించే అవకాశం కూడా ఉండడంవల్ల పన్నుల వసూళ్లు పెరగడం వల్ల దీర్ఘకాలంలో స్థూల జాతీయోత్పత్తి కూడా పెరిగే అవకాశముంది. అంతేగాకుండా కచ్చితమైన వ్యాపార వ్యవహారాల నమోదువల్ల ప్రత్యక్ష పన్నుల వసూళ్లు కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఏర్పడుతుంది.

**ఎన్నికల నిధుల సేకరణలో సంస్కరణలు:**

**వివిధ రాజకీయ పార్టీలు 2004-05 నుంచి 2014-15 మధ్య కాలంలో 7,833 కోట్ల రూపాయల మేరకు నిధులను సేకరించుకోగా అందులో 69 శాతం సొమ్ము గుర్తుతెలియని మార్గాల ద్వారానే లభ్యమైందంటే ఆ సొమ్ము ఇచ్చినవాళ్లెవరో మనం ఊహించుకోవలసిందే తప్ప మరో గత్యంతరం లేదని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సంస్థ తేల్చిచెప్పింది.**

పారిశ్రామిక, వ్యాపార వర్గాలే తమ ప్రయోజనాలు కాపాడుకునే క్రమంలో రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చడం వల్ల రాజకీయాలకు, వ్యాపారవర్గాలకు మధ్య ఏర్పడే బంధం బలీయమైపోవడంతో రాజకీయ పార్టీలు వ్యాపార ప్రయోజనాలను కాపాడుతూ ప్రజాస్వామ్యాన్ని అణచివేసే శక్తులుగా మారిపోతాయని స్పష్టమైంది. అందువల్ల రాజకీయపార్టీలకు అందే నిధులు పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉంది.

అందులో భాగంగానే 2017 బడ్జెట్‌లో రాజకీయ పార్టీలకు ఒక్కొక్కరి నుంచి లభించే నగదు విరాళాలను రెండు వేల రూపాయలకు పరిమితం చేస్తూ ఒక అడుగు ముందుకేశారు. అలాగే ఎన్నికల వ్యయానికి సంబంధించి కార్పొరేట్ సంస్థల నుంచి వచ్చే నిధులు ఎవరు ఇచ్చారన్న విషయాన్నీ వెల్లడించే అవకాశం లేనప్పటికీ ఎవరి ద్వారా సొమ్ము వచ్చిందో తెలిసే అవకాశం ఉండేలా ఎన్నికల బాండ్లు విడుదల చేయాలనీ ప్రతిపాదించారు.

**అవినీతిని అధిగమించడం :**

స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి అభివృద్ధి ఫలాలు పేదప్రజలకు అందజేయాలన్న ఉద్దేశ్యంతో చేపడుతున్న సంక్షేమ పథకాలపై ఖర్చును ప్రతి ఏటా పెంచుతూ వస్తున్నప్పటికీ అవినీతి పెచ్చు పెరిగిపోవడం వల్ల అవసరమైన వారికి మాత్రం అవి దక్కడం లేదు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 2015 -16 ఆర్థిక సంవత్సరంలో పంపిణీ చేసిన మొత్తంలో సుమారు 40 నుంచి 50 శాతం పక్కదారులు పట్టినట్టు ఆర్థిక సర్వే స్పష్టం చేసింది.

దీన్ని అరికట్టేందుకు సబ్సిడీ సొమ్మును నేరుగా లబ్ధిదారు ఖాతాలోనే వేసేందుకు ప్రభుత్వం "డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్" అనే పద్ధతిని అమలుచేయడం ప్రారంభించింది. ఇందుకోసం ప్రభుత్వం 2014లో జన్-ధన్ ఆధార్ మొబైల్ (జాం) మూడు పథకాలను ప్రారంభించింది. జన్ ధన్ కింద 25.7 కోట్ల ఖాతాలు ప్రారంభం కాగా దేశజనాభాలో 112 కోట్ల మందికి ఆధార్ కార్డులు లభించాయి. వీటి అనుసంధానానికి మొబైల్ ఫోన్లు కూడా తోడ్పడ్డాయి. ఫలితంగా గత మూడేళ్లలో 17 మంత్రిత్వ శాఖలు అమలు చేస్తున్న 84 పథకాలకు సంబంధించి సబ్సిడీలు తదితర ఫలాలను నేరుగా లబ్ధిదారులకు నేరుగా చేరేలా వారి ఖాతాలకు చేర్చడం వల్ల సుమారు 50 వేల కోట్ల రూపాయల ఆదా జరిగింది. అంతేగాకుండా లబ్ధిదారుల జాబితాలను అంతర్జాలంలో ఉంచడంవల్ల ఎవరైనా ఎప్పుడైనా పరిశీలించే అవకాశం ఉంది.

ప్రకృతి వనరుల కేటాయింపులో కూడా అవినీతికి ఆస్కారం లేకుండా చేసేందుకు గనులు, భూగర్భ వనరుల (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టాన్ని సవరించడమేగాక వివిధ ప్రభుత్వ శాఖలకు అవసరమైన వస్తు సేవల కొనుగోళ్ళ కోసం గవర్నమెంట్ ఈ-మార్కెట్ (జెమ్)ను తెరిచి అవినీతికి ఆస్కారం లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తోంది. దీనివల్ల ఎక్కడైనా అవినీతి జరిగితే వెంటనే బట్టబయలయ్యే అవకాశము ఉండటంతో చాలావరకు అందరు జాగ్రత్త వహించాల్సి వస్తోంది.

**పూర్తి కావలసిన ప్రణాళిక:**

''స్వచ్ఛభారత్'' లక్ష్యం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసిస్తూ దీన్ని మరింత వేగిరపరిచేందుకు ఇంకా తీసుకోవలసిన కార్యక్రమాలున్నాయని చెప్పక తప్పదు. అధికారుల

విచక్షణకు, అవినీతికి తావులేని విధంగా న్యాయపరమైన చిక్కులకు అవకాశం లేనివిధంగా పన్నుల చట్టాలను మరింత సరళీకరించడం చాలా అవసరం. ఇప్పటికే సుమారు 5.5 లక్షల కోట్ల రూపాయలకు సంబంధించిన సుమారు మూడు లక్షల కేసులు మొదటి అప్పిలేట్ అధికారుల ముందు పెండింగ్‌లో ఉన్నాయని ఆర్థిక మంత్రి 2016-17 బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు.

ఒకచోట న్యాయబద్ధమైన హక్కులున్న వ్యక్తులను మరోచోట నిరోధించడాన్నీ కూడా అడ్డుకోవలసి ఉంటుంది. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న షెల్ కంపెనీలు చట్టంలోని లొసుగులను దుర్వినియోగపరచకుండా నిరోధించాల్సివుంటుంది. ఒకే చిరునామాతో వందలాది కంపెనీలు పుట్టుకొస్తున్నాయి. అతి తక్కువ పెట్టుబడులున్న వీటన్నింటిలోను వ్యక్తులు అటు ఉద్యోగులుగాని లేదా డైరెక్టర్స్‌గా ఉన్నవారెవరూ గుర్తింపు ఉన్నవారు కాకపోవడం విశేషం. ఇలాంటి కంపెనీలు నకిలీ బిల్లులు సృష్టించడం, బోగస్ మూలధనం లెక్కల్లో చూపడం ద్వారా ఆర్థిక వ్యవహారాలూ నిర్వహించడంలో పండిపోయి ఉంటాయి. వీళ్ళను పట్టుకోవడం గాని, లేదా పట్టుకున్నా వారి నేరం నిరూపించడం గాని ప్రస్తుత సాక్ష్యాధారాల చట్టాలతో సాధ్యం కాదు. 2013-14 నుంచి 2015-16 మధ్యకాలంలో ఆదాయపన్ను శాఖ అధికారులు 1155 కంపెనీలపై దర్యాప్తు చేసి వాటిద్వారా 13,300 కోట్ల రూపాయల మేరకు 22 వేలమంది లబ్ది పొందినట్టు గుర్తించారు. అయితే ఈ కేసులు కోర్టుల ఎదుటకు వచ్చినప్పుడు ఆశించిన ఫలితం లభించలేదు. అందువల్ల బినామీ పేర్లతో పుట్టగొడుగు కంపెనీలను సృష్టించి అక్రమ లావాదేవీలు నిర్వహించే వ్యక్తులను అరికట్టే పటిష్టమైన చట్టాలు చేయవలసిఉంది.

పన్ను విధించే అధికారులకు, చెల్లింపు దారులకు మధ్య వివాదం చెలరేగకుండా చూడాల్సి వుంటుంది. ఏదైనా తగవు ఏర్పడినప్పుడు వెంటనే ఉన్నతాధికారి సమక్షంలో దాన్ని పరిష్కరించుకునే అవకాశం ఉండాలి. ఇందుకోసం ఆదాయ పన్ను శాఖ ఇటీవల ప్రవేశపెట్టిన ఈ-అసెస్మెంట్ విధానం సత్ఫలితాలిస్తుందని ఆశించవచ్చు.

ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులు లేదా సంస్థలకు చెందిన ప్రముఖులు ఏఏ దేశాల్లో ఎలాంటి రాజకీయ అనుబంధాలు కలిగిఉన్నాయో ముందుగా గుర్తించి, అక్కడ ఎదురయ్యే రాజకీయ పరమైన ఒత్తిడులను అధిగమించేందుకు తగిన చర్యలను తీసుకునేలా వ్యవహరించాలని ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక నేరాలను నిరోధించేందుకు ఏర్పాటైన కార్యాచరణ బృందంలో సభ్యత్వం కలిగిన భారత ప్రభుత్వం సిఫార్సు చేసింది. చట్టాలను అమలుచేసే వ్యక్తులు సంస్థలు తిరుగులేని విధంగా వ్యవహరించేందుకు వీలుగా అన్ని దేశాలు పరస్పరం సహకరించుకోవాలని భారత్ సూచించింది.

**నిరంతర కృషి అవసరం :**

అవినీతిని అంతం చేసి ఆర్థిక వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలు నిజంగా అభినందనీయం. ఇదే ఊపుతో మరింత ముందుకు సాగితే పేదరికాన్ని తొలగించడం, సాంకేతిక నైపుణ్యం పెంపొందించి మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడం, వంటి ఎన్నెన్నో లాభాలు సమకూరుతాయి. .అయితే ఈ చర్యలు చేపట్టే సందర్భంగా కొందరికి కొంత బాధ కలగవచ్చు కానీ మొత్తం మీద అందరికీ పెద్దమొత్తంలో లాభం చేకూరేటప్పుడు చిన్నచిన్న బాధలు భరించక తప్పదు. ఎలాంటి త్యాగం లేకుండా ఫలితం లభించదు. బహుళ ప్రయోజనాలు సాధించేందుకు స్వచ్ఛత కలిగిన పారదర్శకమైనఆర్థిక వ్యవస్థను సాధించేందుకు చిన్నపాటి త్యాగాలు చేయక తప్పదని మనం గుర్తించాల్సి ఉంటుంది. ■

**పాఠకులకు మనవి**


**యోజన తెలుగు మాసపత్రిక పాఠకుల స్పందనలను ఆహ్వానిస్తోంది. యోజన పాఠకులు, చందా దారులు, శ్రేయోభిలాషులు పత్రికలో వచ్చే వ్యాసాలపై తమ సందేహాలు, సూచనలు, స్పందనను లేఖలు, ఈ-మెయిల్ (yojana_telugu@yahoo.co.in), ట్విట్టర్ (@yojanatelugu)ల ద్వారా తెలియచేయగలరు. యోజన ప్రమాణాన్ని మరింత మెరుగు పరచడానికి మీ స్పందన మాకు ఎంతో ఉపకరిస్తుంది.**

**The Editor,**
**Yojana (Telugu), Room No. 205,**
**Second Floor, CGO Towers;**
**Kavadiguda, Hyderabad - 500 080.**

**- ఎడిటర్, యోజన**

# డిజిటల్ సాధికారిత లక్ష్యం : జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థ

డాక్టర్ ఓంకార్ రాయ్



**ఐటీ అంటే ఇండియన్ టాలెంట్ అని, ఐటీ అంటే ఇండియన్ టెక్నాలజీ అని, ఐటీ అంటే ఇండియా టుమారో అని సరికొత్త అర్థాలతో యావత్ భారతాన్ని డిజిటల్ రూపంలో అనుసంధానించే బృహత్తర కార్యక్రమం ఇప్పటికే ప్రారంభమైంది. డిజిటల్ ఇండియా కార్యక్రమం ప్రధానంగా మూడు రంగాల్లో పని చేస్తుంది. ప్రతి పౌరుడికి అందుబాటులో డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన, పరిపాలన, డిమాండ్ మేరకు సేవలు, డిజిటల్ సాధికారత లక్ష్యంగా పని చేస్తుంది.**

పారదర్శక, ప్రతి స్పందిత, సమ్మిళిత, భాగస్వామ్య పరిపాలనను సృజిస్తున్న నేపథ్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో సమూల మార్పులను తీసుకొని రావడానికి ప్రతి పౌరుడికీ డిజిటల్ రూపంలో సాధికారతను అందచేస్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో డిజిటల్ ఇండియా కార్యక్రమం సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుంటోంది.

**డిజిటల్ ఇండియా కార్యక్రమం అవసరం:**

ప్రతి ప్రారంభానికి ఒక కారణ ముంటుంది. సమాజంలో పాతుకుపోయిన విశ్వాసాలతో వచ్చిన హక్కులు రూపాంతరం చెందుతూ అపూర్వమైన ఆధునిక వ్యవస్థగా ఏర్పడానికి అవసరమైన ఆలోచనలు మొలకెత్తడానికి ఒక కారణం అవసరం. ప్రస్తుతం భారత్ అంతర్జాతీయ ఆర్థికశక్తిగా ఆవిర్భవిస్తున్న వేళ, దేశంలో భాగస్వామ్య ప్రజాస్వామ్య పురోగతి తప్పనిసరి అయింది. దేశ ప్రజలంతా సరైన సమాచారాన్ని తెలుసుకోవడం, ప్రభుత్వ విధానాలపై చర్చించడం, విధానాల రూపకల్పనలో సాంఘిక, ఆర్థిక అసమానతలతో నిమిత్తం లేకుండా ప్రభుత్వానికి దోహదపడాల్సిన సమయం ఆసన్నమైంది. ఇక ఇప్పుడు పరిపాలన అన్నది ఒక వైపుగా జరిగే ప్రక్రియగా ఎంతమాత్రమూ ఉండజాలదు. సహ ప్రతిపాదనలు, చర్చలు, సమ్మిళతమైన పరిపాలన అవసరం. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో అత్యధిక జనాభా యువత ఉన్న నేపథ్యంలో జాతీయ ఆర్థిక, సామాజిక పురోగతికి అవసరమైన తోడ్పాటును అందించడానికి అవసరమైన చోటల్లా సహేతుకమైన ఆలోచనలు చేయడం అవసరం.

అంతర్జాతీయ పరిణామశీలతలో స్థానిక సమాజాలు ప్రభావితం అవుతున్నప్పుడు, ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరంగా కావాల్సింది.. వేగవంతమైన సాంకేతిక రూపకల్పన ప్రత్యేకించి సమాచార, సాంకేతిక పరిజ్ఞానంలో పురోగతి. అందుకనే ప్రభుత్వం ఐటీ రంగాన్ని ఆధారంగా చేసుకొని దేశంలోని ప్రతి పౌరుడూ డిజిటల్ రూపంలో అనుసంధాన మవుతూ పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తోంది. డిజిటల్ రూపంలో ప్రతి పౌరుడు సాధికారత సాధించడానికి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ పరిపాలనలో అందరినీ భాగస్వామ్యం చేయడానికి,

డైరెక్టర్ జనరల్, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా, న్యూ ఢిల్లీ.
E-mail: rai@stpi.in

తద్వారా వ్యవస్థలో పారదర్శకత సాధించడానికి ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. పేద, ధనిక తేడా లేకుండా దేశంలోని అందరు పౌరులకు సుపరిపాలన అందించడానికి డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని భారీ యెత్తున ప్రారంభిస్తోంది.

**లక్ష్యాలు :**

ప్రతి కార్యక్రమానికి దాని అంతర్గత లక్ష్యాలు చోదకశక్తిగా పనిచేస్తాయి. ఐటిని ఆయుధంగా చేసుకొని ప్రస్తుత పరిపాలనలో మార్పులు, చేర్పులు చేయడానికి డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఐటి అంటే ఇండియన్ టాలెంట్ అని, ఐటి అంటే ఇండియన్ టెక్నాలజీ అని, ఐటి అంటే ఇండియా టుమారో అని సరికొత్త అర్థాలతో యావత్ భారతాన్ని డిజిటల్ రూపంలో అనుసంధానించే బృహత్తర కార్యక్రమం ఇప్పటికే ప్రారంభమైంది. డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా భారత ప్రభుత్వం తన వైఖరిని విస్పష్టంగా వెల్లడించింది. భారత్‌ను డిజిటల్ పరంగా సాధికార సమాజంగా, జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థ తయారు చేయడమే లక్ష్యంగా ప్రకటించింది. డిజిటల్ ఇండియా కార్యక్రమం ప్రధానంగా మూడు రంగాల్లో పని చేస్తుంది. ప్రతి పౌరుడికి అందుబాటులో డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన, పరిపాలన, డిమాండ్ మేరకు సేవలు, డిజిటల్ సాధికారత లక్ష్యంగా పని చేస్తుంది.

ప్రతి పౌరుడికి డిజిటల్ మౌలిక సౌకర్యాల కల్పన అన్నది అందుబాటులో ఉండే లక్ష్యంగా డిజిటల్ ఇండియా విస్తారంగా పనిచేస్తుంది. ఒక దేశం చక్కగా ఉండాలంటే, అంతే చక్కటి అనుసంధానం తప్పనిసరి. మారుమూల గ్రామాలను కూడా డిజిటల్ ఇండియా కార్యక్రమం కింద బ్రాడ్ బాండ్, హైస్పీడ్ ఇంటర్నెట్ ద్వారా అనుసంధానం చేయడమే భారత ప్రభుత్వ కర్తవ్యంగా ఉంది. దీంతో ప్రతి పౌరుడికీ ఈ గవర్నెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చి, సాంఘిక ప్రయోజనాలు, సమ్మిళిత ఆర్థిక సాధికారత సాధ్యమవుతుంది.

రెండో లక్ష్యంగా, డిమాండ్ మేరకు పరిపాలన, సేవలను అందించడంతో పాటు పారదర్శకతపై దృష్టి సారిస్తూ, పరిపాలనలో వేగం పెంచడం ముఖ్యమైంది. కొన్ని దశాబ్దాలుగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే ఈ-గవర్నెన్స్‌ని ప్రారంభించి, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో పౌరులను భాగస్వాములను చేసే కార్యక్రమం ఇప్పటికే కొనసాగుతూ ఉంది.

ఒక మూడో లక్ష్యంగా, ప్రతి పౌరుడికి డిజిటల్ సాధికారతను కల్పించడం. డిజిటల్ అనుసంధానంతో ప్రతి పౌరుడి కార్యకలాపాల స్థాయి మెరుగుపడుతుంది. భౌగోళిక, సాంఘిక, ఆర్థిక స్థితిగతులతో నిమిత్తం లేకుండా ప్రస్తుతం భారతీయులందరూ డిజిటల్ రూపంలో అనుసంధానమై ఉన్నారు. దీనికి ఇంటర్నెట్, మొబైల్ ఫోన్లు కారణమని చెప్పాలి. డిజిటల్ అక్షరాస్యత, డిజిటల్ వనరులు, సంయుక్తంగా పనిచేసే డిజిటల్ వేదికల రూపకల్పనపై దృష్టి పెట్టడం ద్వారా డిజిటల్ సాధికారత ఉన్న సమాజంగా భారత్‌ను మార్చడమే డిజిటల్ ఇండియా ప్రధాన లక్ష్యమని చెప్పాలి.

**డిజిటల్ ఇండియా కార్యక్రమ నిర్మాణం:**

ఏ కార్యక్రమం విజయవంతం కావాలన్నా దానికి సుస్థిరమైన నిర్మాణం అవసరం. డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రభావవంతంగా అమలు చేసే క్రమంలో భారత ప్రభుత్వం ఈ కార్యక్రమానికి తొమ్మిది ప్రధాన నిర్మాణాలను ప్రకటించింది.

బ్రాడ్‌బాండ్ హైవే అన్నది డిజిటల్ ఇండియాకు ప్రథమ స్థంభం వంటిది. దీంతో దేశంలో 2.5 లక్షల గ్రామ పంచాయతీలను నేషనల్ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా అనుసంధానం చేయడం జరుగుతుంది. దీంతో సాధికారత సాధ్యమైన గ్రామ సీమలు ప్రభుత్వ పథకాలను తేలికగా, ప్రభావవంతంగా అందుకోగలుగుతాయి. నేషనల్ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్‌ని తన లక్షిత గమ్యానికి చేర్చడానికి భారత ప్రభుత్వం భారత్ బ్రాడ్‌బాండ్ నెట్‌వర్క్ లిమిటెడ్‌ని రూ. 1000 కోట్ల మూల ధనంతో ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో 6,600 మండలాలు, 641 జిల్లాల్లో వ్యాపించి ఉన్న 2,50,000 గ్రామ పంచాయతీలను అనుసంధానించడం వీలైంది. ఈ ప్రాజెక్టు కారణంగా దేశంలోని అన్ని గ్రామ పంచాయితీల్లోని పౌరులందరికీ డిజిటల్ సమాచారం అందుబాటులోకి వస్తుంది.

ఇక రెండవ స్థంభంగా.. మొబైల్ అనుసంధానంతో విశ్వజనీనత సాకారం చేయడం కారణంగా దేశంలోని అత్యంత మారుమూల ప్రాంతాలకు కూడా మొబైల్ అనుసంధానత సాధ్యమవుతుంది. **ప్రస్తుతం దాదాపుగా 42 వేల గ్రామాల్లో మొబైల్ కవరేజీ లేదు.** నోడల్ ఏజెన్సీగా పనిచేస్తున్న టెలీ కమ్యునికేషన్ శాఖ 2014-18 మధ్య కాలంలో రూ.16,000 కోట్ల నిధులతో మొబైల్ అనుసంధానత సాధించే దిశగా కృషి చేస్తోంది. 2018 నాటికి భారతదేశం మొత్తంగా మొబైల్ అనుసంధానత సాధించే లక్ష్యంగా పనిచేస్తోంది.

మూడో స్థంభంగా ఉన్న 'పబ్లిక్ ఇంటర్నెట్ ఆక్సెస్ ప్రోగ్రామ్' ద్వారా ప్రభుత్వం 2.5 లక్షల సాధారణ సేవా కేంద్రాలను ప్రతి గ్రామ పంచాతీలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తోంది. ఇప్పటికే దేశంలో 1.62 లక్షల గ్రామ పంచాయతీల్లో 2.42 లక్షల సాధారణ సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ సాధారణ సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలతో పాటు ప్రజలు తమ వాణిజ్య అవసరాలను కూడా నెరవేర్చుకోవడం సాధ్యమవుతుంది.

నాలుగో స్థంభంగా సాంకేతికతతో

ప్రభుత్వ పరిపాలన మార్చడంలో ఈ గవర్నెన్స్ సహాయంతో పరిపాలనను మరింత సరళీకృతం చేయడం ద్వారా వివిధ ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం వృద్ధి చెంది.. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత సులువుగా చేరువవుతాయి. డిజిటల్ ఇండియా కార్యక్రమంలో అయిదో స్థంభంగా. ఈ–క్రాంతి– ఎలక్ట్రానిక్ సేవలు కీలకమైనవి. ఈ–గవర్నెన్స్, ఎమ్ గవర్నెన్స్ ద్వారా సుపరిపాలనా సేవలు పౌరులందరికీ అందుబాటులోకి రావడానికి ఈ –క్రాంతి కీలక పాత్ర పోషిస్తుంది. పరిపాలనలో మార్పుల కోసం ఈ గవర్నెన్స్ సాధనంగా ఇది పనిచేస్తుంది. ఇప్పటికే ఈ–క్రాంతి కింద 44 మిషన్ మోడ్ ప్రాజెక్టులు పనిచేస్తు న్నాయి. ఇవాళ ఈ–క్రాంతి 3325 ఈ సేవలను అందిస్తూ భారీ విజయాలను సొంతం చేసుకుంది.

అందరికీ సమాచారం అన్న నినాదం డిజిటల్ ఇండియాలో ఆరో స్థంభం. ఇది ఓపెన్ డేటా ప్లాట్‌ఫారం కింద పరిపాలనలో పారదర్శకతను సాధ్యం చేస్తోంది. వివిధ మంత్రిత్వశాఖలు, ప్రభుత్వ విభాగాలు ఈ ప్లాట్‌ఫారం కింద ప్రజా ప్రయోజన నిమిత్తం సమాచారాన్ని అందచేస్తున్నాయి. ఆన్‌లైన్‌లో సమాచారాన్ని, పత్రాలను అందరికీ అందుబాటులో ఉంచు తున్నారు. డిజిటల్ ఇండియా కార్యక్రమంలో ముఖ్యమైన ఏడో స్థంభం 'ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం'. ఒక ప్రభుత్వ అధ్యయనం ప్రకారం దేశంలో ఎలక్ట్రానిక్ వస్తువుల డిమాండ్ 22 శాతం పెరిగి, అది 2020 నాటికి 400 అమెరిన్ బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని తెలుస్తోంది. అందుకని ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీని వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది. గత రెండేళ్ల కాలంలో ఎలక్ట్రానిక్ రంగంలో రూ.1.28 లక్షల కోట్ల వ్యయంతో 250 పెట్టుబడుల ప్రతిపాదనలు వచ్చాయి.

ఇక ఎనిమిదవ స్థంభంగా ఉపాధికి ఐటీ అన్న నినాదంతో చిన్న పట్టణాలు, గ్రామాల్లో యువతకు ఉపాధి కల్పనకు సమాచార, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గించుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. పట్టణాలు, గ్రామాల్లోని కోటి మంది యువతకు ఐటీలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారికి అదే రంగంలో రానున్న అయిదేళ్ల కాలంలో ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోంది. ఐటీ సేవల విస్తరణలో పని చేయడానికి నైపుణ్యమున్న మూడు లక్షల మంది ఏజెంట్ల తయారీని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా బీపీఓ ప్రోత్సాహక పథకం కింద దేశవ్యాప్తంగా బీపీఓ లేదా ఐటీఈఎస్ కార్యకలాపాల్లో 48,300 ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ప్రోత్సాహాలను ప్రకటించింది. దీంతో దేశంలో గ్రామాలు, చిన్న పట్టణాల్లో 1.5 లక్షల మంది యువతకు ఐటీ ఆధారిత ఉపాధి కల్పన సాధ్యమవు తుంది. ఈ ప్రాజెక్టుకి రూ.493 కోట్లు కేటాయింపులు జరిగాయి. దీంతో పట్టణాలు, గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, రానున్న ఐటీ ఆధారిత అభివృద్ధిలో కీలక భూమిక పోషించడం జరుగుతుంది. ఐటీ, ఐటీఈఎస్ పరిశ్రమ వృద్ధికి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ఈశాన్య ప్రాంతంలో బీపీఓ, ఐటీఈఎస్ కార్యక లాపాలకు ఈశాన్య ప్రాంత బీపీఓ ప్రోత్సాక పథకం కింద ప్రోత్సాహాలను ప్రకటించడం జరిగింది. ఈ ఈశాన్య ప్రాంత బీపీఓ ప్రోత్సాహక పథకం అయిదు వేల సీట్ల లక్ష్యంతో సుమారు 15,000 మందికి యువతకు ఈశాన్య రాష్ట్రాల్లో ఉపాధి కల్పనకు కృషి చేస్తోంది. దీని తోడుగా, టెలీకాం సంబంధ సేవల్లో గ్రామీణ యువతకు శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీంతో అయిదు లక్షల మంది గ్రామీణ యువత ఉపాధి పొందుతారు.

చివరగా, డిజిటల్ ఇండియా కార్య క్రమంలో తొమ్మిదవ స్థంభమైన 'ఎర్లీ హార్వెస్ట్ ప్రోగ్రామ్స్'లో భాగంగా స్వల్ప కాలిక వ్యవధిలో నిర్వహించే ప్రాజెక్టులను సమన్వయం చేయడం జరుగుతుంది. దీని కింద అన్ని విశ్వవిద్యాలయాల్లో సందేశాలు పంపడానికి ఐటీ వేదికలు, వైఫైలు, ప్రభుత్వ వ్యవస్థలో సురక్షితమైన ఈ మెయిల్స్, పబ్లిక్ వైఫై స్పాట్స్, ఎస్ఎమ్ఎస్ ఆధారిత వాతావరణ సమాచారం వంటివి పరిపూర్తి చేయడం జరుగుతోంది.

## సుపరిపాలన కోసం డిజిటల్ ఇండియా

పౌరులకు అందుబాటులో ఉండడం, పారదర్శకత నుంచే సుపరిపాలన ప్రారంభ మవుతుంది. డిజిటల్ ఇండియా కార్య క్రమాన్ని యావత్ దేశంలో ఒక పరివర్తనా కార్యక్రమంగా మార్చడానికి, సుపరిపాలనను అందించడానికి భారత ప్రభుత్వం బహుళస్థాయి వ్యూహాలను, సమ్మిళిత చర్యలను చేపట్టడం జరిగింది. వీటిలో డిజిధన్ అభియాన్, ఆధార్ పే, భీమ్, సీఎస్‌సీ, డిజిలాకర్, దిశా, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్సఫర్, ఈ–పంచాయతీ ముఖ్యమైనవి. నగదు రహిత చర్యలతో నల్లధనంపై ప్రభుత్వం పోరు ప్రారంభించిన నేపథ్యంలో లావాదేవీల్లో నగదు చెల్లింపులపై తక్కువగా దేశ ప్రజలు ఆధారపడేలా చేయడంలో డిజిధన్ అభియాన్ కీలక పాత్ర పోషిస్తోంది. ప్రజలు, వర్తకులు డిజిటల్ రూపంలో లావాదేవీల నిర్వహణను, వాస్తవిక సమయంలో నిరంతర మార్పిడికీ ఆస్కారం కల్పిస్తోంది. దేశవ్యాప్తంగా డిజిధన్ మేళాలను నిర్వహించడం ద్వారా, దేశ ప్రజలు డిజిటల్ లావాదేవీలను నిర్వహించ డానికి వీలుగా వివిధ రకాలైన డిజిటల్ చెల్లింపు వ్యవస్థలను ఉపయోగించుకోవడం సాధ్యమైంది. అదే సమయంలో భారత్ ఇంటర్‌ఫేజ్ ఫర్ మనీ, భీమ్‌ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. భీమ్ ఆధారిత చెల్లింపులు సరళంగా, వేగంగా, సురక్షితంగా

ఉండడానికి యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేజ్, (యూపీఐ)ని అనుసంధానించడం జరిగింది. డిసెంబర్, 30, 2016లో ప్రారంభైన భీమ్ వివిధ స్థాయిల్లో వృద్ధి చెందుతూ వస్తోంది. తాజా నివేదికల ప్రకారం ఇప్పటికే భీమ్‌ని 17 మిలియన్ సార్లు డౌన్‌లోడ్ చేసుకోవడం, 19.37 లక్షల లావాదేవీలు ఫిబ్రవరి, 2017 వరకు జరిగాయని తెలుస్తోంది. 2017 జనవరి, ఫిబ్రవరి మాసాల్లో భీమ్ యాప్ ద్వారా రూ.950 కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి.

ప్రపంచంలోనే అతి పెద్దదైన బయోమెట్రిక్ ఆధారిత గుర్తింపు వ్యవస్థను భారత్ ఏర్పాటు చేసింది. సమ్మిళిత ఆర్థిక సాధికారతకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో సంస్కరణలకు, బడ్జెట్ల నిర్వహణకు, ఆర్థిక వెసులుబాటు కల్పనకు, ప్రజా కేంద్రక పరిపాలన ఏర్పాటుకు ఆధార్ ఆధారిత వ్యవస్థకు కీలక పాత్ర పోషిస్తోంది. నేడు దేశంలో 1.13 బిలియన్ల మంది ప్రజలు ఆధార్‌తో అనుసంధానమై ఉన్నారు. బ్యాంకుల్లో ఖాతాలు తెరవడానికి, బ్యాంకుల ద్వారా నేరుగా ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడానికి ఆధార్ తప్పనిసరిగా మారింది. బయో మెట్రిక్ ఆధారిత గుర్తింపు ప్రక్రియ కారణంగా ఆధార్ ఆధారిత ఖాతాదారులంతా అన్ని బ్యాంకింగ్ లావాదేవీలను ఒక్క వేలిముద్రతో పూర్తి చేసుకోవడం సాధ్యమవుతోంది. ఏప్రిల్, 14, 2017న ప్రారంభమైన ఆధార్ పే కార్యక్రమం దేశంలోని కోట్లాది ప్రజలకు సమీకృత చెల్లింపు వేదికగా మారింది.

అదే సమయంలో డిజిటల్ సమాజ అభివృద్ధికి భారత ప్రభుత్వం తీవ్రస్థాయిలో పని చేస్తూనే, క్షేత్రస్థాయిలో అందరికీ పౌరుల కేంద్రంగా సేవలు అందివ్వడానికి వెసులుబాటు కల్పించే కామన్ సర్వీస్ సెంటర్లను బలోపేతం చేస్తోంది. దీంతో పౌరుల కేంద్రంగా అనేక సేవలు దేశంలో దాదాపు 2.5 లక్షల సీఎస్‌సీల ద్వారా అందనున్నాయి. సీఎస్‌సీ అన్నది లావాదేవీలు, చెల్లింపులు, సేవలు అందించే వేదికగా ఉంటూ ఒకే వేదికపై నుంచి అనేకానేక ఈ సేవలను ప్రజల ముంగిటకి తీసుకెళుతుంది.

భారత్‌ని డిజిటల్ సాధికారత ఉన్న సమాజంగా, జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడానికి భారత ప్రభుత్వం ఏ చిన్న అవకాశాన్నీ వదలడం లేదు. ఇప్పటికే ప్రభుత్వం డిజిలాకర్ డిజిటల్ ఇండియా కార్యక్రమం కింద ప్రవేశపెట్టింది. ఇందులో అన్ని ప్రభుత్వ దస్త్రాలు అందుబాటులో ఉంటాయి. డిజిలాకర్ ద్వారా భౌతికంగా దస్త్రాల తనిఖీ, భద్రత వంటి బాధ్యతలు తప్పిపోతాయి. కేంద్ర ప్రభుత్వం సృష్టించిన డిజి లాకర్ విధానంలో దాదాపు 40 లక్షల డిజి లాకర్లను దేశ పౌరులు తెరుచుకోవడం జరిగింది. దీని కోసం ప్రభుత్వం 20 లక్షల ఈ సంతకాలను జారీ చేయడం జరిగింది. ఈ డిజి లాకర్లను ఆధార్‌తోనూ అనుసంధానం చేసుకోవడం వీలుపడుతుంది. ఈ ఒక ఉదాహరణ ద్వారానే డిజిటల్ ఇండియా కార్యక్రమం ఏ విధంగా, పౌరులు పౌరులుగా, అదే సమయంలో ఏకీకృత అనుసంధానతతో భారత్‌ను డిజిటల్ సాధికారత ఉన్న సమాజంగా వృద్ధి చేస్తుందో అర్థమవుతుంది.

## 2017-18 బడ్జెట్‌లో డిజిటల్ ఇండియాకి కేటాయింపులు:

డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం 2017-18 ఆర్థిక బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు చేసింది. దేశంలో డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి అనువైన చర్యలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను విస్తరించడానికి ఆప్టికల్ ఫైబర్ నెట్ వర్క్ ఏర్పాటుకు పెద్ద పీట వేసింది. వివిధ రకాలైన డిజిటల్ చెల్లింపు వేదికలైన యూపీఎల్, యుఎస్ఎస్‌డి, ఆధార్ పే, ఐఎమ్‌పిఎస్, డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా 2017-18 ఆర్థిక సంవత్సరంలో 2,500 కోట్ల లావాదేవీలు జరపాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మార్చి, 2017 నాటికి బ్యాంకులు అదనంగా 10 లక్షల కొత్త పోస్ మిషన్లను అందించాలని లక్ష్య నిర్దేశం చేసింది. సెప్టెంబర్, 2017 నాటికి 20 లక్షల ఆధార్ ఆధారిత పోస్ యంత్రాలను అందించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. దేశంలో 1.5 లక్షల గ్రామ పంచాయతీలకు ఆప్టికల్ ఫైబర్ ద్వారా హై స్పీడ్ ఇంటర్నెట్‌ను అందిస్తూ హాట్‌స్పాట్స్ ద్వారా తక్కువ ధరలకే డిజిటల్ సేవలను 2018 నాటికి అందివ్వాలన్న లక్ష్యం పెట్టుకుంది. భారత్ నెట్ కింద 1.55 లక్షల కిలోమీటర్ల పొడవునా ఆప్టికల్ ఫైబర్ కేబుల్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోంది. దీనికి కోసం బడ్జెట్‌లో భారత్ నెట్ ప్రాజెక్ట్‌కి రూ.10,000 కోట్లు కేటాయింపులు జరిగాయి.

## ముగింపు

ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, కృషి కారణంగా డిజిటల్ ఇండియా కార్యక్రమ లక్ష్యాలను అందుకోవడంలో గణనీయమైన విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో పౌరులు సహకారం కూడా కీలకమైనదేనని చెప్పాలి. దీంతో దేశం డిజిటల్ ఆధారిత సమాజంగా ఆవిర్భవించడం పెద్ద కష్టమైన పనేం కాదని చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం, భారత పౌరులు సంయుక్తంగా రాబోయే రోజుల్లో డిజిటల్ రూపంలో అభివృద్ధి చెందిన జాతిగా ఆవిర్భవించడానికి డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకొని పోవడానికి సరికొత్త లక్ష్యాలను చేరుకుంటారని ఆశించవచ్చు. ■

# ఆర్థిక మాంద్యంలోనూ అధిక వృద్ధి రేటు నమోదు చేసిన ఉత్తేజం

డి.ఎస్.మాలిక్



**దేశంలోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహం విలువ చూస్తే... 2013-14లో 43.6 బిలియన్ డాలర్లు కాగా, 2014-15లో 51.8 బిలియన్ డాలర్లకు, 2015-16లో 59.5 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఇక నికర విదేశీ పెట్టుబడుల రీత్యా చూస్తే... 2015-16లో 27.2 బిలియన్లు రాగా, 2016 (ఏప్రిల్-డిసెంబరు)లో నికరంగా వచ్చిన విదేశీ పెట్టుబడుల విలువ 31.2 బిలియన్ డాలర్లుగా నమోదైంది. విదేశీమారక ద్రవ్య నిల్వలు 2016 సెప్టెంబరునాటికి ఎన్నడూ ఎరుగనంత రికార్డు స్థాయిలో 371.9 బిలియన్ డాలర్ల స్థాయికి చేరాయి.**

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక నిస్తేజం నెలకొన్న పరిస్థితుల్లోనూ ప్రధాన దేశాలతో పోలిస్తే సమున్నతంగా నిలిచిన వర్ధమాన ఆర్థిక వ్యవస్థలలో భారతదేశం కూడా ఒకటి. మన దేశం 2013-14లో 6.5 శాతం, 2014-15లో 7.2 శాతం వంతున వృద్ధిని సాధించగా 2015-16లో 7.9 శాతం వృద్ధిని నమోదు చేసింది. దేశంలో 2014-15, 2015-16 వర్ష రుతువులలో సాధారణంకన్నా తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ వృద్ధి అసాధారణ స్థాయిలో ఊపందుకుంది. దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాల సాధన లక్ష్యంగా అధిక విలువగల కరెన్సీ నోట్లను రద్దు చేసినప్పటికీ 2016-17లో భారత్ 7.1 శాతం వృద్ధిని నమోదు చేయగలదని అంచనాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా 2017-18లోనూ భారత్ వృద్ధి శాతం మరింత మెరుగుపడగలదని ప్రముఖ సంస్థలు అంచనాలు ప్రకటించాయి. ప్రపంచ ఆర్థిక వేదిక (WEF) 2016-17కుగాను 138 దేశాలకు సంబంధించి రూపొందించిన భౌగోళిక పోటీతత్వ సూచీ (GCI)లో భారత్‌కు 39వ స్థానం దక్కింది. అయితే, 2013-14లో మొత్తం 148 దేశాలకు సంబంధించిన ఇదే సూచీ (GCI)లో మన స్థానం 60 కావడం ఈ సందర్భంగా గమనార్హం. గడచిన మూడేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ స్థూలస్థాయి ఆర్థిక స్థిరత్వం మెరుగుదలకు కింది పట్టికలోని సూచీలే నిదర్శనం:


| | 2011-12 నుంచి 2013-14 వరకు (3ఏళ్ల సగటు) | 2014-15 నుంచి 2015-16 వరకు (2ఏళ్ల సగటు) | 2016-17* |
|---|---|---|---|
| ద్రవ్యోల్బణం సీపీఐ (ఎన్ఎస్) | 9.8 | 5.4 | 4.6 |
| ద్రవ్యోల్బణం డబ్ల్యూపీఐ | 7.4 | -0.2 | 3.5 |
| సీఏడీ (జీడీపీలో శాతం) | -3.6 | -1.2 | -0.7 |
| జీడీపీ వృద్ధి (%) | 6.0 | 7.6 | 7.1 |
| ప్రపంచ జీడీపీ వృద్ధి (%) | 3.7 | 3.3 | 3.1 |
| విదేశీ మారక నిల్వలు (అమెరికా డాలర్లు బిలియన్లలో) | | 350.9 | 362.8 |
| నికర ఎఫ్‌డీఐ (బిలియన్ డాలర్లు) | 21.1 | 33.6 | 21.3 |
| ద్రవ్యలోటు(జీడీపీలో %) | 5.1 | 4.0 | 3.5 |

*(*)*: 2016-17కు, ఫిబ్రవరి 2017దాకా సీపీఐ ద్రవ్యోల్బణం, డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 2016 డిసెంబరుదాకా, 2016 డిసెంబరుదాకా సీఏడీ, నికర ఎఫ్‌డీఐ 2016-17 హెచ్1దాకా, విదేశీమారకం నిల్వలు ఫిబ్రవరి 2017దాకా, జీడీపీ వృద్ధి తొలి ముందస్తు అంచనా ప్రకారం.. ద్రవ్యలోటు 2016-17 బడ్జెట్ అంచనాల ప్రకారం.

అదనపు డైరెక్టర్ జనరల్, పత్రికా సమాచార కార్యాలయం (PIB), న్యూఢిల్లీ.
E-mail: dprfinance@gmail.com

## ఆర్థిక పరిస్థితి

2014-15 స్థూల దేశీయోత్పత్తిలో భారత ప్రభుత్వ ద్రవ్యలోటు 4.1 శాతం కాగా, 2015-16లో 3.9 శాతం, 2016-17లో 3.5 శాతం (సవరించిన అంచనాలు) వంతున తగ్గుతూ రాగా, 2017-18లో ద్రవ్యలోటును 3.2 శాతంగా బడ్జెట్‌లో చూపారు.





## ద్రవ్యోల్బణం

దేశాన్ని విడవకుండా పీడిస్తున్న ద్రవ్యోల్బణం... ప్రత్యేకించి ఆహార ద్రవ్యోల్బణం అత్యధిక స్థాయికి చేరిన పరిస్థితుల నడుమ 2014 మే నెలలో ప్రస్తుత ప్రభుత్వం పాలన బాధ్యతలు స్వీకరించింది. గడచిన మూడేళ్లుగా అత్యంత కుశాగ్ర బుద్ధితో ఆహారధాన్యాల నిర్వహణ, ధరల పర్యవేక్షణ ద్వారా ఎంతకూ లొంగని మొండిఘటంలాంటి ఈ ద్రవోల్బణాన్ని ప్రభుత్వం నియంత్రణలోకి తెచ్చింది. కాబట్టే వినియోగ ధరల సూచీ (CPI) ఆధారిత ద్రవ్యోల్బణం వరుసగా మూడో ఏడాది నియంత్రణలో ఉంది. ఆ మేరకు 2013-14లో 9.5 శాతంగా ఉన్న వినియోగ ధరల సూచీ ఆధారిత (సంయుక్తంగా) సగటు ద్రవ్యోల్బణం 2014-15లో 5.9 శాతానికి, 2015-16లో 4.9 శాతానికి దిగివచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2017 ఫిబ్రవరి నాటికి ఇది మరింత తగ్గి, 4.6 శాతానికి చేరగా, ఆహార ద్రవ్యోల్బణం ఒక్కసారిగా పతనం కావడంవల్ల ఫిబ్రవరిలో 3.7 శాతం వద్ద నిలిచింది. ఇక 2012-14 మధ్య రెండంకెల్లో ఉన్న వినియోగ ఆహార ధరల సూచీ (CFPI) ఆధారిత ద్రవ్యోల్బణం 2014-15లో ఏకంగా 6.4 శాతానికి, 2015-16లో 4.9 శాతానికి దిగివచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2017 ఫిబ్రవరి నాటికి అది మరింత తగ్గి 4.4 శాతానికి చేరగా, ఫిబ్రవరి నెలలో 2.0 శాతంవద్ద నిలిచింది.

## వాణిజ్యం

ప్రపంచవ్యాప్త వృద్ధి, వాణిజ్యం నిస్తేజంగా ఉండటానికి తగినట్లే భారత ఎగుమతులు కూడా 2014-15, 2015-16 సంవత్సరాల్లో వరుసగా 1.3 శాతం, 15.5 శాతం వంతున పడిపోయాయి. అయితే, ఈ ప్రతికూల ప్రగతి ధోరణి 2016-17 (ఏప్రిల్-ఫిబ్రవరి)లో కొంతమేర వెనక్కు మళ్లి, 2015-16 నాటి ఇదే వ్యవధి (ఏప్రిల్-ఫిబ్రవరి)తో పోలిస్తే 2.5 శాతం వృద్ధి నమోదు చేసి, 239.4 బిలియన్ డాల్లర స్థాయినుంచి 245.4 బిలియన్ డాలర్ల స్థాయికి పెరిగింది. సెప్టెంబరు 2016 నుంచి నెలవారీ ఎగుమతుల వృద్ధి శాతాలు సానుకూల సరిహద్దులోనే కొనసాగాయి. ఇక 2014-15తో పోలిస్తే 448.0 బిలియన్ డాలర్లుగా ఉన్న భారత దిగుమతులు 2015-16లో 15.0 శాతం తగ్గి 381.0 బిలియన్ డాలర్లకు చేరాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధరల పతనమే ఇందుకు ప్రధాన కారణం కాగా, 2016-17 (ఏప్రిల్ - ఫిబ్రవరి)లో దిగుమతులు అంతకుముందు సంవత్సరం ఇదే వ్యవధితో పోలిస్తే 3.7 శాతం తగ్గి, 353.7 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 340.7 బిలియన్ డాలర్లకు పరిమిత మయ్యాయి.

భారత వాణిజ్య లోటు 2012-13లో 190.3 బిలియన్ల డాలర్ల మేర అత్యధిక స్థాయిని నమోదు చేసింది. అయితే, 2014-15లో 137.7 బిలియన్ డాలర్లుగా




మూలం: సీఎస్‌వో


ఉన్న ఈ లోటు 2015-16లో 13.8 శాతం తగ్గి, 118.7 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇక 2016-17 (ఏప్రిల్-ఫిబ్రవరి)లో వాణిజ్య లోటు అంతకుముందు సంవత్సరం ఇదే వ్యవధితో పోలిస్తే 114.3 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 95.3 బిలియన్ డాలర్లకు పరిమితమైంది.

### చెల్లింపుల బకాయిలు

ఎగుమతులు పరిమితస్థాయికి చేరినా, దేశం బయటి రంగంలో భారత్ పరిస్థితి సౌకర్యవంతంగానే ఉంటూ వచ్చింది. ఆ మేరకు 2012-13లో 88.2 బిలియన్ డాలర్లు (జీడీపీలో 4.8 శాతం)గా ఉన్న వర్తమాన ఖాతా లోటు (CAD) 2015-16లో 22.2 బిలియన్ డాలర్లకు (జీడీపీలో 1.1 శాతానికి) కుదించుకు పోవడం సానుకూలాంశం. సంచిత ప్రాతిపదికన 2015-16 ఏప్రిల్-డిసెంబరు మధ్య జీడీపీలో 1.4 శాతంగా ఉన్న వర్తమాన ఖాతా లోటు కాస్తా వాణిజ్య లోటు పూడిన నేపథ్యంలో 2016 ఏప్రిల్-డిసెంబరు మధ్య 0.7 శాతానికి కుదించుకుపోయింది.

### విదేశీ పెట్టుబడులు

దేశంలోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహం విలువ చూస్తే... 2013-14లో 43.6 బిలియన్ డాలర్లు కాగా, 2014-15లో 51.8 బిలియన్ డాలర్లకు, 2015-16లో 59.5 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఇక నికర విదేశీ పెట్టుబడుల రీత్యా చూస్తే... 2015-16లో 27.2 బిలియన్లు రాగా, 2016 (ఏప్రిల్- డిసెంబరు)లో నికరంగా వచ్చిన విదేశీ పెట్టుబడుల విలువ 31.2 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇక 2015-16 తొలి అర్ధభాగంలో వివిధ రంగాల్లో విదేశీ (నికర) పెట్టుబడుల (FPI) విలువ (-) 3.5 బిలియన్ డాలర్లు కాగా, 2016-17 తొలి అర్ధ సంవత్సరంలో అది 8.2 బిలియన్ డాలర్లకు దూసుకుపోయింది. అయితే, 2016 డిసెంబరు, 2017 జనవరి నెలల్లో వివిధ రంగాల నుంచి వెలుపలికి ప్రవహించిన విదేశీ పెట్టుబడులు 5.8 బిలియన్లు, 0.5 బిలియన్ డాలర్లుగా నమోదైంది. అమెరికా కేంద్ర బ్యాంకు తమ ద్రవ్య విధానం కింద వడ్డీ రేట్లను పెంచడమే ఇందుకు ప్రధాన కారణమని చెప్పవచ్చు. కాగా, ఇలా విదేశీ పెట్టుబడులు బయటకు ప్రవహించడమన్నది భారత మార్కెట్లకు మాత్రమే పరిమితం కాలేదు. అభివృద్ధి చెందిన దేశాల్లో పెట్టుబడులపై హెచ్చు లాభాలు వచ్చే వీలుండటంతో విదేశీ పెట్టుబడిదారులు వర్ధమాన మార్కెట్ ఆర్థిక వ్యవస్థల (EME)నుంచి పెట్టుబడులను వెనక్కు తీసుకున్నారు.




ఆధారం: రిజర్వు బ్యాంకు అంచనాలు.

### విదేశీమారక ద్రవ్య నిల్వలు

విదేశీమారక ద్రవ్య నిల్వలు 2016 సెప్టెంబరునాటికి ఎన్నడూ ఎరుగనంత రికార్డు స్థాయిలో 371.9 బిలియన్ డాలర్ల స్థాయికి చేరాయి. అయితే, విదేశీ మారక విపణిలో రూపాయి విలువను స్థిరీకరించడం కోసం రిజర్వు బ్యాంకు తీసుకున్న చర్యలవల్ల 2016 నవంబరు ఆఖరునాటికి 361.1 బిలియన్ డాలర్ల స్థాయికి తగ్గాయి. అంతేగాక 2013 సెప్టెంబరు-నవంబరు మధ్య జమ అయిన ప్రవాస భారతీయుల విదేశీ కరెన్సీ బ్యాంకు డిపాజిట్లను వారి కోసం ప్రత్యేక మార్పిడి అవకాశం నేపథ్యంలో వాపసు చేయాల్సి రావడమూ ఇందుకు దారితీసింది. ఈ పరిణామాల తర్వాత 2016 డిసెంబరు ఆఖరునాటికి విదేశీ మారక నిల్వలు 358.9 బిలియన్ డాలర్లకు తగ్గిపోయినా, మళ్లీ 2017 జనవరి ఆఖరుకల్లా 363.0 బిలియన్ డాలర్ల స్థాయికి చేరడంతో భారత్ ప్రస్తుతం సౌకర్యవంతమైన స్థాయికి చేరింది. దీనివల్ల ఎలాంటి అంతర్జాతీయ సూక్ష్మ ఆర్థిక కల్లోలం, అనిశ్చితి తలెత్తినా మారకం విలువలో ఒడుదొడుకుల నుంచి బయట పడగల వెసులుబాటు ఉంది.

### రూపాయి మారకం విలువ

అమెరికా డాలరుతో సగటు నెలవారీ రూపాయి మారకపు విలువ 2016-17 (ఏప్రిల్-ఫిబ్రవరి)లో రూ.67.2గా ఉంది. మునుపటి సంవత్సరం ఇదే వ్యవధితో పోలిస్తే ఇది 2.8 శాతం తగ్గుదలను సూచిస్తోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలతోపాటు ఆ దేశపు కేంద్ర బ్యాంకు తన ద్రవ్య పరపతి విధానాన్ని కట్టుదిట్టం చేయడంవల్ల ప్రపంచవ్యాప్తంగా డాలరు బలపడటమే ఇందుకు ప్రధాన కారణాలు. కానీ, 2016-17లో ఇప్పటివరకూ ఇతర

వర్ధమాన మార్కెట్ ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే రూపాయి పనితీరు మెరుగ్గానే ఉంది. రూపాయి విలువ తగ్గి, డాలరు బలపడి నప్పటికీ సాధారణంగా అయితే ఆర్థిక వ్యవస్థపై ప్రభావాన్ని వాస్తవ ప్రభావిత మారకపు విలువ ఆధారంగా అంచనా వేస్తారు. స్థానిక ద్రవ్యం, ఇతర విదేశీ ద్రవ్యాలతో సాపేక్ష విలువ తేడాను సర్దుబాటు చేసుకునే నామమాత్రపు మారకపు విలువల భౌగోళిక రేఖాగణిత సగటుగా దీన్ని నిర్వచిస్తారు. దీని ప్రకారం చూస్తే 2015-16 (ఏప్రిల్-జనవరి)తో పోలిస్తే 2016-17 (ఏప్రిల్-జనవరి)లో రూపాయి మారకపు విలువ 1.7 శాతం పెరిగిందని చెప్పవచ్చు.

### విదేశీ రుణాలు

మన విదేశీ రుణభారం 2016 మార్చి ఆఖరునాటితో పోలిస్తే 2016 సెప్టెంబరు నాటికి 0.8 బిలియన్ డాలర్ల మేర (0.2 శాతం) తగ్గి 484.3 బిలియన్ డాలర్లవద్ద నిలిచింది. కీలక విదేశీ రుణ సూచీలలో అధికశాతం 2016 సెప్టెంబరు నాటికి మెరుగుపడ్డాయి. మొత్తం విదేశీ రుణాలలో స్వల్పకాలిక రుణాల వాటా 2016 మార్చి ఆఖరునాటికి 17.2 శాతం కాగా, 2016 సెప్టెంబరు నాటికి 16.8 శాతానికి తగ్గింది. మొత్తం విదేశీ రుణాలలో 2016 మార్చి ఆఖరునాటికి 74.3 శాతాన్ని భారత విదేశీమారక నిల్వలు భర్తీ చేయగా, 2016 సెప్టెంబరు ఆఖరునాటికి 76.8 శాతం రుణాలను భర్తీచేశాయి. రుణభారం మోస్తున్న వర్ధమాన దేశాలను కీలక రుణ సూచీల రీత్యా పరిశీలిస్తే భారతదేశం తక్కువ దుర్బలత కలిగినదిగా నేటికీ కొనసాగు తోంది. వర్ధమాన దేశాల విదేశీ రుణ భారానికి సంబంధించి 2015కుగాను ప్రపంచ బ్యాంకు రూపొందించిన "అంతర్జాతీయ రుణ గణాంకాలు-2017" ప్రకారం... స్థూల జాతీయ ఆదాయం (GNI)లో 23.4 శాతంవిదేశీ రుణ నిష్పత్తితో ఐదో తక్కువ భారంగల దేశంగా భారత్ పరిగణనలోకి వచ్చింది. ఇక విదేశీ రుణాలకు దన్నుగా నిలిచే విదేశీ మారక ద్రవ్య నిల్వల శాతం రీత్యా భారత దేశం 69.7 శాతంతో ఆరో అగ్రదేశంగా నిలిచింది.

### వ్యవసాయం, ఆహారధాన్యాల నిర్వహణ

జాతీయాదాయంపై 2017 ఫిబ్రవరి 28న విడుదల చేసిన రెండో ముందస్తు అంచనాల ప్రకారం... వ్యవసాయం, దాని అనుబంధ రంగాల స్థూల విలువ జోడింపు (GVA) 2016-17లో 4.4 శాతంగా నమోదైంది. అంతకుముందు 2015-16లో ఇది 0.8 శాతం కాగా, 2014-15లో (-) 0.2 శాతం. ఇక ఆహారధాన్యాల ఉత్పాదనపై వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ 2017 ఫిబ్రవరి 15న విడుదల చేసిన రెండో ముందస్తు అంచనాల ప్రకారం... 2016-17లో ఉత్పత్తయ్యే మొత్తం ఆహారధాన్యాలు 271.98 మిలియన్ టన్నులు. అయితే, 2015-16లో (తుది అంచనాలు) 252.02 మిలియన్ టన్నులు కాగా, 2014-15లో ఇది 252.02 మిలియన్ టన్నులు.

### పారిశ్రామిక రంగం

కేంద్ర గణాంక శాఖ 2016-17 జాతీయాదాయంపై 2017 ఫిబ్రవరి 28న విడుదల చేసిన రెండో ముందస్తు అంచనాల మేరకు... పారిశ్రామిక రంగంలో స్థూల విలువ జోడింపు (GVA) 5.8 శాతంగా నమోదైంది. అంతకుముందు 2015-16లో ఇది 8.2 శాతం కాగా, 2014-15లో 6.9 శాతం. ఇక 'తయారీ రంగం'లో స్థూల విలువ జోడింపు (GVA) 2016-17లో 7.7 శాతం కాగా, 2015-16లో 10.6 శాతం, 2014-15లో 7.5 శాతంగా నమోదైంది.

దేశంలోని ఎనిమిది కీలక పరిశ్రమల (ముడిచమురు, సహజవాయువు, పెట్రోలియం శుద్ధి ఉత్పత్తులు, బొగ్గు, విద్యుత్, సిమెంటు, ఉక్కు, ఎరువులు) సూచీలు 2016-17 (ఏప్రిల్-డిసెంబరు)లో 4.8 శాతం వృద్ధిని నమోదు చేశాయి. కాగా, ఇదే వ్యవధిలో 2015-16లో 3.4 శాతం, 2014-15లో 4.5 శాతం వృద్ధి నమోదైంది.

విద్యుత్ రంగంలో ప్రభుత్వం 2015లో 'ఉదయ్' పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత అనేక రాష్ట్రాలు గణనీయంగా కృషిచేసి, మొత్తం సాంకేతిక, వాణిజ్య పరమైన నష్టాలను తగ్గించాయి. అంతేగాక ఈ పథకంవల్ల 2014-15నాటికి రాష్ట్రాల్లోని విద్యుత్ పంపిణీ సంస్థల రుణభారంలో 62 శాతం పరిష్కారమైంది.

ఉపరితల రవాణా-జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ 2016లో విడుదల చేసిన సంవత్సరాంతపు సమీక్ష-2016 ప్రకారం... 2016 నవంబరు వరకు మంజూరు చేసిన రహదారుల పొడవును 5,688 కిలోమీటర్లుగా పేర్కొంది. ఇందులో 2016 నవంబరు నాటికి నిర్మాణం పూర్తిచేసిన రహదారుల పొడవు 4021 కిలోమీటర్లు కాగా, 2015-16లో ఇది 6029 కిలోమీటర్లు, 2014-15లో 4,410 కిలోమీటర్లుగా ఉంది.

భారత ఆర్థిక వ్యవస్థ వివిధ రంగాల్లో సాధించిన ప్రగతి గురించి ఇప్పటిదాకా ముచ్చటించుకున్నాం. పైన పేర్కొన్న విజయాలే కాకుండా చరిత్రాత్మక పరోక్ష పన్నుల వ్యవస్థ "వస్తుసేవల పన్ను"-GST ఈ ఏడాది జూలై 1 నుంచి అమలులోకి రాబోతోంది. ఈ నేపథ్యంలో రానున్న ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ మరిన్ని విజయాలను సాధించగలదని ఘంటాపథంగా చెప్పవచ్చు. ■

# జీఎస్‌టీ: దేశ పన్నుల విధానంలో ఓ మైలు రాయి!

ప్రొఫెసర్ ఆర్.సుదర్శనరావు

**జీఎస్‌టీ అమలుతో మాయమయ్యే పన్నులన్నీ పరోక్ష పన్నులేనని గుర్తించాలి. ప్రత్యక్ష పన్నులకు జీఎస్‌టీ అమలుకు ఎలాంటి సంబంధముండదు. ఇక జీఎస్‌టీ అమలుతో కనుమరుగు అయ్యే పన్నులు కూడా సరుకులు, సేవల ఉత్పత్తి పంపిణీ, వినియోగానికి చెందినవిగానే ఉంటాయి. ఈ మాయమయ్యే పన్నులన్నీ రాష్ట్రాల్లో, రాష్ట్రాల మధ్య పన్నుల చెల్లింపును సులభతరం చేస్తాయి. ఇక జీఎస్‌టీలో మరో అదనపు ప్రయోజనం ఏంటంటే, పన్ను విధానం సరళతరం కావడంతో పన్ను చెల్లింపులు పెరుగుతాయి.**

ఈ ఏడాది మార్చి 30న భారత పార్లమెంటు జీఎస్‌టీకి చెందిన నాలుగు బిల్లులకు ఆమోద ముద్ర వేయడంతో సరుకులు సేవా పన్నుగా పిలవబడే ఆ పరోక్ష ఏకీకృత పన్ను విధానం దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. ఆ నాలుగు బిల్లుల్లో.. సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసెస్ పన్ను బిల్లు, 2017 (సిజీఎస్‌టి), సమగ్ర సరుకులు, సేవా పన్ను బిల్లు, 2017 (ఐజీఎస్‌టీ), కేంద్ర పాలిత సరుకులు, సేవా పన్ను బిల్లు 2017, సరుకులు, సేవా బిల్లు (రాష్ట్రాలకు పరిహారం) బిల్లు 2017. భారత రాష్ట్రపతి కూడా జీఎస్‌టీకి ఆమోదముద్ర వేయడంతో జూలై, 1వ తేదీ, 2017 నుంచి ఈ సరికొత్త పన్ను చట్టాన్ని అమలు చేయడానికి కేంద్రం ప్రభుత్వం అన్ని అడ్డంకులను విజయవంతంగా తొలగిస్తోంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్‌జీఎస్‌టీ బిల్లును వాటి శాసనసభల్లో వీలైనంత తొందరగా ఆమోదముద్ర వేయాల్సి ఉంది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు ఈ బిల్లుకి ఆమోదముద్ర వేయడం లేదా వేసే క్రమంలో ఉన్నాయి. 122వ రాజ్యాంగ సవరణ ద్వారా అమల్లోకి వచ్చిన ఈ పన్ను విధానంతో ఇప్పటికే ప్రపంచంలో జీఎస్‌టీని అమలు చేస్తున్న 150కి పైగా దేశాల సరసన భారతదేశం నిలవనుంది.

1990ల్లో పన్ను సంస్కరణలు అమల్లోకి రావడానికి ముందు పరోక్ష పన్ను విధానం అత్యంత లోపభూయిష్టంగా ఉండేది. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో వ్యాట్‌ని ప్రవేశపెట్టడం ద్వారా అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పాలి. నిజానికి వ్యాట్‌ని ఝా కమిటీ (1974) సిఫార్సు చేయగా జీఎస్‌టీ లేదా వ్యాట్‌ని 1991లో చల్లయ్య కమిటీ సిఫార్సు చేయగా దాన్ని నాటి కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన మోడిఫైడ్ వ్యాట్, 1986, యూనీఫాం సేల్స్ ట్యాక్స్, 2000, సెన్‌వ్యాట్, సెంట్రల్ సేల్స్ ట్యాక్స్ 2007 వంటివాటి కాలపరిమితి అయిపోయింది. దీంతో 2008 నాటి పన్ను నివేదికను సమర్పించడానికి ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం, 2008లో జీఎస్‌టీ తీసుకొని రావడం వంటి అనేక పన్ను సంబంధిత పరిణామాలు ఈ జీఎస్‌టీ అమలు కావడానికి ముందు జరిగాయి. రాష్ట్రాల స్థాయిలో విలువ ఆధారిత పన్నును, సెన్ వ్యాట్‌ని అమలు చేయడంలో సాధించిన విజయోత్సాహంతో కేంద్ర ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రణాళిక సంఘ సభ్యుడు.
E-mail: srrokkam@icloud.com

సరుకులు, సేవా పన్నును దేశంలో ప్రవేశపెట్టాలని తలపోసింది. 2007 కేంద్ర బడ్జెట్ ఉపన్యాసంలో నాటి ఆర్థికమంత్రి జీఎస్‌టీ అమలు తేదీని కూడా ప్రకటించడం విశేషం.

అయితే, జీఎస్‌టీని అమలు చేసే తేదీ పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. వివిధ రాష్ట్రాలు జీఎస్‌టీకి సంబంధించిన పలు అంశాలతో అంగీకరించకపోవడంతో వాయిదాల పర్వం కొనసాగింది. మొదట్లో ఒకే జీఎస్‌టీని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించింది. అయితే అనేకమైన ఫెడరల్ నిర్మాణాలున్న భారత్ వంటి దేశంలో జీఎస్‌టీని అమలు చేయడం ఏకీకృత దేశంలా ఉండదు. ఏకీకృత జీఎస్‌టీని అనేకమైన ఫెడరల్, ఆర్థిక, పాలన పరిమితుల దృష్ట్యా సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. అయితే, కేంద్రంలో వరసగా వచ్చిన ప్రభుత్వాలు జీఎస్‌టీని అమలు చేయడానికి నిరంతర ప్రయత్నాలు చేశాయి.

గత మూడు సంవత్సరాలుగా సంబంధిత వ్యవస్థలు, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, సాధికారిక ఆర్థిక మంత్రుల కమిటీలతో కేంద్ర ప్రభుత్వం విస్తృతస్థాయిలో సమావేశాలు నిర్వహించింది. ప్రస్తుతం అన్ని ఆమోదముద్రలు పొంది అమలులోకి రానున్న జీఎస్‌టీకి రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జీఎస్‌టీ కౌన్సిల్, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ పోషించిన పాత్ర అభినందనీయం. దీంతో దశాబ్దిన్నర కాలంగా జీఎస్‌టీపై జరిగిన వాదాలు, వివాదాలు, అసంతృప్తులకు చరమవాక్యం పలికినట్లైంది. ఇప్పుడు సగటు పౌరుడు అడుగుతున్న సందేహాలకు సమాధానాలు చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. జీఎస్‌టీపై ప్రజా బాహుళ్యంలో సవివరమైన అవగాహన పెంచడం, అందులోని సంక్లిష్టమైన అంశాలను మినహాయినస్తూ అందరికీ అర్థమయ్యే రీతిలో జీఎస్‌టీపై ప్రచార పర్వానికి తెరతీయాల్సిన సమయం వచ్చింది.

**జీఎస్‌టీ లక్ష్యాలు:**

కింద పేర్కొన్న అంశాలు జీఎస్‌టీ లక్ష్యాలుగా చెప్పాలి.

1) ఉత్పత్తి, పంపిణీలో పన్ను అసమానతల ప్రభావాన్ని తొలగించడం.
2) కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో బహుళ పన్నుల వ్యవస్థను రద్దు చేయడం.
3) భారత్‌ను ఒక ఏకీకృత మార్కెట్‌గా రూపొందించడం.
4) అంతర్జాతీయ మార్కెట్‌లో మన ఎగుమతి దారుల సేవలు, ఉత్పత్తుల పోటీ తత్వాన్ని పెంచడం.
5) వ్యవహారాలను తేలిక పరచడానికి వీలుగా దేశంలో పరోక్ష పన్ను విధానాన్ని క్రమబద్ధీకరించడం.

సరుకులు, సేవలపై ప్రతి దశలో విలువ ఆధారంగా పన్ను విధించడాన్నే జీఎస్‌టీ అంటారు. ఒక నిర్ధారిత పన్ను రేటు ప్రకారం కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో సరుకులు, సేవలపై రెండు స్థాయిల్లో జీఎస్‌టీ కింద పన్ను విధింపు ఉంటుంది. చివరి చిల్లర వర్తకుడి వరకు ఉత్పత్తిదారు, సేవాదారు వరకు నిరంతర వరస ప్రయోజనాలను అందించడానికి జీఎస్‌టీని సమగ్రంగా రూపొందించారు. ట్యాక్స్ క్రెడిట్ యంత్రాంగం ద్వారా అందరికీ ఉపశమనం కలిగించే వ్యవస్థ జీఎస్‌టీలో నిబిడీకృతమై ఉంది. సరుకులు, సేవల లావాదేవీల్లోని అన్ని దశలు దాటి చివరి డీలరు విధించే పన్నును వినియోగదారుడు భరించాల్సి ఉంటుంది. అయితే రియల్ ఎస్టేట్, కస్టమ్స్ డ్యూటీ, విద్యుత్, మానవ వినియోగ ఆల్కహాల్ వంటి సరుకులు, సేవలు మినహ మిగిలిన పన్ను విధించే అన్ని సరుకులు, సేవల్లో సమగ్రమైన లక్షిత పన్ను విధింపుగా జీఎస్‌టీని చెప్పుకోవాలి. అయితే జీఎస్‌టీ మండలి నిర్ణయం తీసుకొనే వరకు పెట్రోలియం ఉత్పత్తులకు ప్రస్తుతానికి మినహాయింపు ఉంది.

**ఉపయోగాలు:**

జీఎస్‌టీ పన్ను ప్రవేశపెట్టడంతో దేశ ఆర్థిక రంగంతో భాగస్వాములైన వినియోగ దారులు, వ్యవసాయదారులు, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామికవేత్తలకు పలు ప్రయోజనాలు చేకూరనున్నాయి. ఇందులో మొదటి ప్రయోజనంగా ఈ కొత్త పన్ను విధానం తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే బహుళ పన్ను వ్యవస్థ కనుమరుగవుతుంది. కేంద్ర స్థాయిలో సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ, మెడిసినల్, టాయిలెట్రీస్ తయారీ చట్టం కింద విధించే ఎక్సైజ్ డ్యూటీ, సేవా పన్ను, కౌంటర్‌వీలింగ్ డ్యూటీగా పిలువబడే అదనపు కస్టమ్స్ డ్యూటీ, సెసెస్, సర్‌చార్జెస్, కస్టమ్స్‌పై ప్రత్యేక అదనపు డ్యూటీ వంటి పన్నులన్నీ మాయం అవుతాయి. ఇటు రాష్ట్ర స్థాయిల్లో వాట్ సేల్స్ ట్యాక్స్, వినోద పన్ను (అది స్థానిక ప్రభుత్వం విధించింది కాకపోతే), లాటరీ, బెట్టింగ్, గ్యాంబ్లింగ్, సెసెస్, సర్‌చార్జెస్ అక్ట్రాయ్‌కి కిందకి రాని ఎంట్రీ ట్యాక్స్‌పై విధించే లగ్జరీ ట్యాక్స్‌లు మాయం అవుతాయి. అయితే జీఎస్‌టీ అమలుతో ఇలా మాయమయ్యే పన్నులన్నీ పరోక్ష పన్నులేనని గుర్తించాలి. ప్రత్యక్ష పన్నులకు జీఎస్‌టీ అమలుకి ఎలాంటి సంబంధముండదు. ఇక జీఎస్‌టీ అమలుతో కనుమరుగు అయ్యే పన్నులు కూడా సరుకులు, సేవల ఉత్పత్తి పంపిణీ, వినియోగానికి చెందినవిగానే ఉంటాయి. ఈ మాయమయ్యే పన్నులన్నీ రాష్ట్రాల్లో, రాష్ట్రాల మధ్య పన్నుల చెల్లింపును సులభతరం చేస్తాయి.

రెండవదిగా, వరస పన్నుల మోత భారంతో ప్రభావితమయ్యే ధరాభారం పెరగకుండా వినియోగదారులకు జీఎస్‌టీ

ఉపశమనం కలిగిస్తుంది. అయితే మొదట్లో కొన్ని వస్తువులు, సేవల ధరలు పెరిగే అవకాశముంది. అయితే స్థూలంగా వినియోగదారులపై ధరా భారం తగ్గుతుంది. అత్యవసర సరుకులు, సేవల మినహాయింపును బట్టి వినియోగదారులకు మరింత ప్రయోజనం చేకూరుతుంది. సెంట్రల్ సేల్స్ ట్యాక్స్ రద్దు కానుండడంతో అది వినియోగదారుడికి ప్రయోజనం కలిగిస్తుంది. ఉత్పత్తి, పంపిణీకి సంబంధించి వివిధ దశల్లో చెల్లించే పన్నులు రద్దు కావడం, చివరి డీలర్ వద్ద మాత్రమే విధించే పన్నును మాత్రమే వినియోగదారుడు చెల్లించడం జీఎస్‌టీ కీలక ప్రయోజనంగా చెప్పాలి.

మూడవదిగా, వాణ్యిం, పరిశ్రమ, వ్యవసాయ రంగాలు సెంట్రల్ సేల్స్ ట్యాక్స్ కనుమరుగు కావడం, వివిధ దశల్లో పన్నులు రద్దు కావడం, సమగ్రమైన, పారదర్శకమైన ఇన్‌పుట్ ట్యాక్స్ చెల్లింపు, సర్వీస్ ట్యాక్ తొలగింపుతో లబ్ధి పొందనున్నాయి. వీటన్నింటితో పన్ను వసూళ్లు విస్తారమవుతూ, మెరుగైన పన్ను రూపంతో వాణిజ్య, పరిశ్రమ, వ్యవసాయ రంగాల్లోని డీలర్లపై పన్ను భారం తగ్గుతుంది.

నాలుగవదిగా, జీఎస్‌టీ రాజ్యంలో ఎగుమతులపై పన్ను శూన్యంగా ఉండడం ఎగుమతి రంగం ఊపందుకుంటుంది. దీంతో మన దేశీయ ఎగుమతులు, ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో మరింతగ పోటీ పడే సామర్థ్యం సాధిస్తాయి. దీంతో అంతర్జాతీయ ఎగుమతి మార్కెట్‌లో భారత్ వాటా మెరుగుపడనుంది.

అదే విధంగా, జీఎస్‌టీ రాజ్యంలో సరుకులు, సేవల పరిమితిని పెంచడం ద్వారా చిన్న వ్యాపారుల ప్రయోజనాలు రక్షించబడతాయి. జీఎస్‌టీ రాజ్యంలో థ్రెష్‌హోల్డ్ లిమిట్ రూ.20 లక్షలు మరియు రూ.10 లక్షలుగా ప్రధాన రాష్ట్రాల్లో, హిమాలయ, ఈశాన్య రాష్ట్రాల్లో వరసగా నిర్ణయించడం జరిగింది. దీంతో వేలది మంది చిన్న వ్యాపారులకు ఎంతో ప్రయోజనకారిగా ఉంటుంది. అందుకనే జీఎస్‌టీ వ్యవస్థ అన్నది చిన్న వ్యాపారుల పాలిట కల్పతరువుగా చెబుతారు. రిజిస్ట్రేషన్, టర్నోవర్ పరిమితులు నిర్ణయించుకోవడంలో చిన్న వ్యాపారులకు జీఎస్‌టీ ఎంతో వెసులుబాటు కల్పిస్తుంది.

ఇక జీఎస్‌టీలో మరో అదనపు ప్రయోజనం ఏంటంటే, పన్ను విధానం సరళతరం కావడంతో పన్ను చెల్లింపులు పెరుగుతాయి. యావత్ దేశం ఏకీకృత మార్కెట్‌గా అవతరించడంలో కీలకభూమిక పోషించనున్న జీఎస్‌టీ ఆర్థిక వ్యవహారాలు మరింత సరళీకృతమవుతూ, పన్ను చెల్లింపు వ్యవస్థలోని అన్ని సంక్లిష్టతలను సరళీకృతం చేయనుంది.

సేవలపై రాష్ట్రాలు సైతం పన్నులు విధించే అవకాశంతో పాటు, పన్ను చెల్లింపులు మరింత విస్తారం కానుండడం కారణంగా పెరిగే పన్ను ఆదాయంతో దీర్ఘకాలంలో రాష్ట్రాలు కూడా జీఎస్‌టీ కారణంగా లబ్ధి పొందనున్నాయి. అయితే మొదటి సంవత్సరాల్లో రాష్ట్రాలు జీఎస్‌టీ అమలుతో కొంతమేరకు నష్టపోయే అవకాశం ఉంటుంది. అందుకనే గతంలో జీఎస్‌టీని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అభ్యంతరాలు తెలిపాయి. ఇప్పుడు అమలులోకి రానున్న జీఎస్‌టీ చట్టంలో రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోయే పన్ను ఆదాయాన్ని కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ మండలి సిఫార్సు చేసిన విధంగా అయిదేళ్ల పాటు నూటికి నూరు శాతం పరిహారం రూపంలో చెల్లించడానికి అవసరమైన అంశాలు ఇమిడి ఉన్నాయి. ఈ పరిహారానికి సంబంధించి పద్నాలువ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సుల మేరకు జీఎస్‌టీలో సవరణలు చేయడం జరిగింది.

దేశంలో ఫెడరల్ వ్యవస్థ నిర్మాణాన్ని దృష్టిలో పెట్టుకొని జీఎస్‌టీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటివాటి పరిధుల్లో రెండు దశల్లో సరుకులు, సేవల్లో అమలు చేసే అధికారం కల్పించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ జీఎస్‌టీని రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర జీఎస్‌టీని వాటి పరిధుల్లో అంగీకరించిన పన్ను రేటు ప్రకారం అమలు చేయనున్నాయి. సమగ్ర జీఎస్‌టీ మాత్రం అంతర్ రాష్ట్ర వాణిజ్యం, అంతర్గత ఎగుమతులు, దిగుమతులపై జీఎస్‌టీ మండలి నిర్ణయించిన మేరకు పన్ను విధింపు ఉంటుంది.

**సవాళ్లు:**

జూన్, 2017 నుంచి అమలులోకి రానున్న అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న పన్ను సంస్కరణ అయిన జీఎస్‌టీ చట్టంలో అవసరమైన అన్ని విధానాలను, వ్యవస్థలను పొందుపరిచినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణలో ఎదురయ్యే అనేక సవాళ్లను ఎదుర్కోవడంలో ఏకతాటిపైకి రావాల్సి ఉంటుంది.

ఇందులో మరీ ముఖ్యంగా జీఎస్‌టీ మండలి రూపొందించిన పన్ను నిర్మాణం కీలకమైంది. లాభనష్టాలతో నిమిత్తం లేని పన్ను నిర్మాణాన్ని అమలు చేయడం జీఎస్‌టీ మండలికి కష్టతరమైన కార్యంగా చెప్పాలి. ఇకపోతే ఇక్కడ పేర్కొనాల్సిన అంశమేంటంటే జీఎస్‌టీ కింద అత్యధికంగా 28 శాతం వడ్డించబోతున్నారు. ఇక్కడే పన్ను వ్యవస్థలోని అందరు భాగస్వాములు, రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదం పొందడం జీఎస్‌టీ మండలి ముందు పెద్ద సవాలుగా నిలవనుంది.

ఇక పన్ను రేటు నిర్మాణంలో, మినహాయింపుల్లో, దిగువ రేటు తదితరాల్లో ఏకీకృత విధానం లేకపోవడం జీఎస్‌టీలో లోపంగా చెప్పాలి. ప్రపంచవ్యాప్తంగా అమలు అవుతున్న జీఎస్‌టీకి మన జీఎస్‌టీకి ఇక్కడే

చాలా తేడా కనిపిస్తుంది. ఉదాహరణకి, సింగపూర్, న్యూజీలాండ్ వంటి దేశాలు జీఎస్‌టీ కింద ఒకే పన్ను శాతాన్ని నిర్ణయిస్తే ఇండోనేషియాలో మాత్రం జీరో రేట్‌తో పాటు ఆరు పన్ను రేట్లు మరియు ముప్పై రకాల మినహాయింపులున్నాయి. అదే చైనాలో సేవల్లో జీఎన్‌టీ పన్ను ఏకీకృతంగా ఉండదు. రిపేర్లు, రిప్లేస్‌మెంట్, ప్రాసెసింగ్ వంటి గుర్తింపు సేవలకు పన్ను ఉంటుంది. వివిధ దేశాల మధ్య పన్ను రేటును పోల్చి చూస్తే అత్యధిక జీఎస్‌టీ పన్ను రేటు 20 నుంచి 25 శాతం మధ్యగా ఉంది. ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, కెనడా, జర్మనీ, జపాన్, సింగపూర్, స్వీడెన్, న్యూజీలాండ్ వరసగా 10, 19.6, 5, 19, 5, 7, 25, 15 శాతంగా జీఎస్‌టీ పన్నును నిర్ధారించాయి. ఇకపోతే మే 18 నుంచి 19వ తేదీల్లో శ్రీనగర్‌లో నిర్వహించే జీఎస్‌టీ మండలి సమావేశంలో వివిధ సరుకులు, సేవలపై సహేతుకమైన పన్ను రేట్లను నిర్ణయిస్తారని ఆశిద్దాం. పన్ను రేట్లు మినహాయింపులకు సంబంధించి, మధ్యంతర కాలానికి జీఎస్‌టీ అమలులో తలెత్తే లోపాలను సరిచేసుకుంటూ, సవరణలకు వీలు కల్పించే పద్ధతిని జీఎస్‌టీ మండలి అవలంభించే అవకాశముంది. అదే విధంగా, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోయే పన్ను ఆదాయాన్ని గణించడం, అదే మొత్తాన్ని తిరిగి చెల్లించడం జీఎస్‌టీ మండలికి పెద్ద సవాలుగా మారనుంది.

జీఎస్‌టీ ముందు మరో సమస్య ఉంది. తయారీ, ఎగుమతి చేసే రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడడం కోసం రెండేళ్ల పాటు ఒక శాతం పన్ను విధింపు ప్రతిపాదనపై జీఎస్‌టీ మండలి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ ఒక శాతం పన్ను కాలపరిమితిని జీఎన్‌టీ మండలి పొడగిస్తే ఇతర రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకతను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇంత అతి భారీ పన్ను సంస్కరణల అమలు సరిపడా ఐటీ మౌలిక సౌకర్యాల అనుసంధానం ఏర్పాటు చేయడం కూడా కీలకంగానే చెప్పాలి. దీని కోసం భారీగానే నిధుల వ్యయం అవసరం అవుతుంది. జీఎన్‌టీని సరైన దిశగా నిర్దేశించడానికి అవసరమైన సాంకేతిక అనుసంధానత ఏర్పాటుకి దోహదపడే ప్రాజెక్ట్ సాక్ష్యంకి రూ.2256 కోట్లు కేటాయించడం జరిగింది.

దీంతోపాటు సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను కూడా చేపట్టడం ద్వారా జీఎస్‌టీ చట్టం, రూపురేఖలు, పన్ను రేటు సంక్లిష్టతలు, ఫైలింగ్, రిటర్న్స్, రీఫండ్, అకౌంటింగ్ వ్యవస్థలు వంటి తదితరాలపై అవసరమైన నైపుణ్యం, అనుభవం పెంచుకోవాలి.

ఈ అతి గొప్ప పన్ను సంస్కరణ అమలులోకి రానుండడంతో అందులో భాగంగా రాష్ట్రాలు అమలు చేసే ఎస్‌జీఎస్‌టీ కారణంగా తలెత్తే ఫెడరల్ సమస్యల పరిష్కారంలో ఆయా రాష్ట్రాలు సానుకూలంగా స్పందిస్తూ సహకారం అందించాల్సి ఉంటుంది. నిస్సందేహంగా జీఎస్‌టీ మండలి దీనికి అవసరమైన అన్ని చట్టపరమైన అంశాలను పొందుపరిచిందనే చెప్పాలి. పారిశ్రామిక, వాణిజ్య, వ్యవసాయ, వినియోగదారుల సమస్యలు, సందేహాల నివృత్తికి తగిన స్నేహపూరిత యంత్రాంగాన్ని జీఎస్‌టీ సిద్ధం చేసుకుందని చెప్పాలి. ఈ సరికొత్త పన్ను వ్యవస్థను దేశంలో బలోపేతం చేయడానికి జీఎన్‌టీ అమలును నిరంతరంగా, ప్రభావంతంగా జీఎస్‌టీ మండలి పర్యవేక్షిస్తూ తగిన సమయంలో చర్యలు తీసుకోవడం అత్యవసరంగా చెప్పాలి.

**ముగింపు:**

దేశంలో పరోక్ష పన్ను వ్యవస్థలో జీఎస్‌టీ పారదర్శకతను తీసుకొస్తుంది. పన్ను వ్యవస్థను సరళతరం చేస్తుంది. పన్ను వసూళ్లలో ఉత్పాదకతను పెంచుతుంది. చెల్లింపుదారులకు, వసూలు దారులకు అనుకూలంగా ఉంటుంది. దీర్ఘకాలంలో పన్ను వ్యవస్థలోని అందరు భాగస్వాములు కూడా తప్పకుండా లబ్ధి పొందుతారు. తగిన, సమర్థవంతమైన వ్యవస్థలతో సమృద్ధమైన జీఎన్‌టీ అమలుతో దేశంలో వేగం పుంజుకోనున్న ఆర్థికాభివృద్ధితో విదేశీ పెట్టుబడులు సైతం ఆకర్షించబడతాయి. దీంతో సమీప భవిష్యత్‌లోనే అదనంగా రెండు శాతం అభివృద్ధి నమోదవుతుంది.


యోజన

జూన్, 2017 సంచిక

వెల్లువెత్తుతున్న భారతీయ యువ శక్తి

# వ్యవసాయానికి కీలకం ఉపకరణాలు

ప్రొఫెసర్ వసంత్ పి. గాంధీ

వ్యవసాయ రంగం



**పెరుగుతున్న సాగునీటి వనరుల కొరతను అధిగమించేందుకు నీటి సంరక్షణ, విచక్షణాయుత నీటి వినియోగ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళాలి. ఎరువుల వినియోగంలో ఇటీవలి తగ్గుదల ధోరణి భూసారం తగ్గిపోవడానికి పోషక విలువలు పడిపోవడానికి దారితీయవచ్చు. కనుక ఎరువుల విధానం, సబ్సిడీ విధానాలకు సంబంధించి తక్షణ సంస్కరణలు అవసరమయ్యాయి. ఉత్పత్తి పెంపుదలకు ఆధారమైన సాగు నేల కరువై దిగుబడుల పెంపుపై ఆధారపడే పరిస్థితి ఏర్పడి. ఫలితంగా, దిగుబడులు పెంచడానికి విస్తృత సాంకేతిక పరిజ్ఞానంపై ఎక్కువగా దృష్టి పెట్టవలసి వచ్చింది.**

భారతదేశ వ్యవసాయంలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు ఉపకరణాలు ఎంతగానో దోహదపడుతున్నాయి. ఉపకరణాలు భారత వ్యవసాయానికి వెన్నెముకగా ఉన్నాయి. ఈ ఉపకరణాలతోనే భారత్‌లో హరితవిప్లవం సాకారమైంది. ముఖ్యంగా అధిక దిగుబడి రకం విత్తనాలు, ఎరువులు, సాగునీరు వంటి ఉపకరణాలు దిగుబడులు పెంచడంలోనూ, దేశ ఆహారోత్పత్తిని శీఘ్రగతిన పెంచడంలోనూ పెద్ద పాత్రనే పోషించాయి. ఈ క్రమంలో, ఉపకరణాల వాడకం ఎంతో పెరిగింది. ఉదాహరణకు.. గోధుమ సాగులో ఎరువుల వాడకం 1950-51లో హెక్టారుకు 2 కేజీల కంటె తక్కువ వుండగా, 1998-99లో హెక్టారుకు 137 కేజీలకు పెరిగింది. అధిక దిగుబడి విత్తనాలయితే 1950-51 నుంచి 1960-61 వరకు 88 శాతం విస్తీర్ణంలో అసలు వాడకమే లేదు. గోధుమ పంటకు నీటివాడకం 34 శాతం నుంచి 89 శాతానికి పెరిగింది.

జనాభా, ఆదాయాల పెరుగుదలతో వ్యవసాయ ఆధునికీకరణకు ప్రధాన సహజవనరులైన భూమి, నీరుకు కొరత ఏర్పడింది. ఉత్పత్తి పెంపుదలకు ఆధారమైన సాగు నేల కరువై దిగుబడుల పెంపుపై ఆధారపడే పరిస్థితి ఏర్పడి. ఫలితంగా, దిగుబడులు పెంచడానికి విస్తృత సాంకేతిక పరిజ్ఞానంపై ఎక్కువగా దృష్టి పెట్టవలసి వచ్చింది. దీనితో అనేక పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞాన పరిణామాలు, ఉపకరణాలు అందుబాటులోకి వచ్చాయి. ఇవి..

* మెరుగైన జన్యు ఎరువులు/అధిక దిగుబడి రకం విత్తనాలు.
* ఎరువుల ద్వారా ఉత్తమ సస్య పోషకాలు
* వాటర్ సోర్సింగ్ టెక్నాలజీ, మేనేజ్‌మెంట్ ద్వారా ఉత్తమ నీటి వనరుల లభ్యత.
* క్రిమి సంహారక మందుల ద్వారా ఉత్తమ చీడ పీడల నివారణ.
* మెరుగైన భౌతిక, సమయ సామర్థ్యానికి వ్యవసాయ విద్యుత్, యంత్ర పరికరాలు.

ఇటీవలి కాలంలో ప్రభుత్వ వ్యవస్థలు, సంస్థలు మాత్రమే గాక, ప్రైవేటు రంగ పరిశ్రమలు, వ్యాపార సంస్థలు కూడా వ్యవసాయ అభివృద్ధికి పెట్టుబడులు, పరిశోధనలు, ఆవిష్కరణల ద్వారా ముమ్మర

ప్రొఫెసర్, ఐఐఎం, అహ్మదాబాద్.
E-mail: gandhi@iima.ac.in

ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ప్రయత్నాలు వివిధ నూతన వ్యవసాయ పరిశ్రమలు, వ్యవసాయ వ్యాపారాల అభివృద్ధికి దోహద పడుతున్నాయి.

విత్తన పరిశ్రమ, ఎరువుల పరిశ్రమ, నీటి విడుదల యంత్ర పరికరాల తయారీ పరిశ్రమ, వ్యవసాయ రసాయన పరిశ్రమ, వ్యవసాయ యంత్ర పరికరాల తయారీ పరిశ్రమ మొదలైనవాటి సేవలు అందు బాటులోకి వస్తున్నాయి. ఇవన్నీ వ్యవసా యంలో భూమి, వనరుల అడ్డంకులను అధిగమించడానికి ఎంతో దోహదపడు తున్నాయి. ఈ కీలక పరిశ్రమల గణనీ యమైన సేవలు లేకుండా ఇప్పుడు, భవిష్యత్ లోనూ కూడా ప్రపంచానికి ఆహారం అందిం చడం సాధ్యంకాని విషయం. నీరు, ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ విద్యుత్/యంత్ర పరికరాలు సహా ప్రధాన వ్యవసాయ ఉపకరణాల పెరుగుదల/లభ్యత, ఇటీవలి ధోరణులను ఈ వ్యాసం విశ్లేషించింది.

## 2. నీరు, సాగు

వ్యవసాయానికి ప్రధాన ఆధారం నీరు. 1980-81లో నికర సాగు విస్తీర్ణం 38 మిలియన్ హెక్టార్లు కాగా, 2012-13లో 66 మిలియన్ హెక్టార్లకు పెరిగింది. నికరసాగు విస్తీర్ణంలో సంవత్సరాల పాటు స్థిరంగా ఉన్న తరువాత 2010-11 నుంచి ఏడాదికి 1.90 శాతం చొప్పున పెరుగుదల నమోదవుతోంది. 1980-81లో 49 మిలియన్ హెక్టార్లు ఉన్న గరిష్ఠ సాగు ప్రాంతం 2012-13 నాటికి 92 మిలియన్ హెక్టార్లకు పెరిగింది. 1980, 1990 దశకాలలో పెరుగుదల చాలా వేగంగా ఏడాదికి 1.8 శాతం చొప్పున తగ్గింది. తిరిగి 2010-11 తరువాత 2.88 శాతానికి పుంజుకుంది. సాగు కాబడిన గరిష్ఠ విస్తీర్ణ శాతం 1980-81లో 28.8 శాతం నుంచి 2012-13లో 47.6 శాతానికి పెరిగింది. కాగా, 2000-01 నుంచి 2010-11 వరకు ఈ విస్తీర్ణం శాతం 1.14 శాతానికి తగ్గింది. కానీ, 2010-11 తరువాత 2.88 శాతానికి పెరుగుదలను నమోదు చేసింది. సాగునీటికి సంబంధించి ఇటీవలి వృద్ధి పునరుద్ధరణను సానుకూల సంకేతంగా భావించాలి. ఇటీవలి సంవత్సరాలలో నీటి వనరుల సంరక్షణ సద్వినియోగం దిశగా జరుగుతున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయనడానికి ఇది సంకేతం. భాగస్వామ్య సాగునీటి యాజమాన్యం వాటర్‌షెడ్ అభివృద్ధి, నీటి సంరక్షణ, పొదుపు, టెక్నాలజీల (డ్రిప్, స్ప్రింక్లర్) వినియోగం వంటివి ఈ ప్రయత్నాలలో ప్రధానమైనవి.

ప్రస్తుతం దాదాపు 24 శాతం విస్తీర్ణం మాత్రమే కాల్వల ద్వారా సాగవుతుండగా, 62 శాతం విస్తీర్ణం బావుల ద్వారా సాగవుతోంది. కాల్వల ద్వారా సాగు విస్తీర్ణం 0-15 శాతం ప్రతికూలత నుంచి 2000-01, 2010-11 మధ్య 0.74 శాతం సానుకూలతకు చేరింది. మరోవైపు, బావులు (భూగర్భ జలం) ద్వారా సాగు విస్తీర్ణం 1980, 1990 దశకాలలో

ఈ కింది పట్టిక 1980 ప్రారంభం నుంచి 2014-15 వరకు కొన్ని ప్రధాన వ్యవసాయ, ఉపకరణాల వ్యాపారం, వృద్ధిని సూచిస్తుంది.

పట్టిక: ఎంపికచేసిన వ్యవసాయ ఉపకరణాల ఇటీవలి పెరుగుదల

| సంవత్సరాలు | సర్టిఫైడ్ క్వాలిటీ విత్తనాల అమ్మకాలు (లక్ష క్వింటాళ్ళు) | ఎరువుల వినియోగం పోషకాలలో (లక్ష టన్నులు) | క్రిమిసంహారక మందులు టెక్నికల్ గ్రేడ్ మెటీరియల్ అమ్మకాలు (వేయి టన్నులు) | భూగర్భ జలం సాగు (బావులు, గొట్టపు బావులు) నికర సాగు ప్రాంతం (లక్షల హెక్టార్లు) | ట్రాక్టర్ అమ్మకాల సంఖ్య వేలల్లో |
|---|---|---|---|---|---|
| 1981-82 | - | 60.6 | 47.0 | 187.4 | - |
| 1983-84 | 45.0 | 77.1 | 55.0 | 193.9 | 74.3 |
| 1991-92 | 57.5 | 127.3 | 72.1 | 260.4 | 150.6 |
| 2001-02 | 91.8 | 173.6 | 47.0 | 351.8 | 225.3 |
| 2005-06 | 126.8 | 203.4 | 39.8 | 360.7 | 296.1 |
| 2010-11 | 277.3 | 281.2 | 55.5 | 390.6 | 545.1 |
| 2011-12 | 294.9 | 277.9 | 53.0 | 405.4 | 607.7 |
| 2012-13 | 313.4 | 258.0 | 45.6 | 412.6 | 590.7 |
| 2013-14 | 301.4 | 239.6 | 58.2 | - | 696.8 |
| 2014-15 | - | 255.8 | - | - | 626.8 |
| పెరుగుదల (మల్టిపుల్) | * 6.7 | * 4.2 | * 1.2 | * 2.2 | * 8.4 |

శీఘ్రగతిన 3 శాతంగా పెరుగుతూ వచ్చింది. కానీ, తిరిగి 2000-01, 2010-11 మధ్య 1.5 శాతానికి పడిపోయింది. తరువాత 2.63 శాతానికి పెరిగింది. దీనికి భిన్నంగా గొట్టపు బావుల ద్వారా సాగు విస్తీర్ణం 1980, 1990 దశకాలలో 4 శాతానికి పైగా చాలా శీఘ్రంగా విస్తరించింది. కానీ, తరువాత 2000-01, 2010-11 మధ్య 2.21 శాతానికి పడిపోయింది. తరువాత మళ్ళీ 3.36 శాతానికి పెరిగింది. మొత్తం మీద ఈ అధ్యయనాన్ని బట్టి ఇటీవలి దశాబ్దాలలో భూగర్భ జల సాగుపై ఆధారపడడం పెరిగినట్టు కనబడుతోంది. 2000-01, 2010-11 మధ్య కొంచెం తగ్గినా, 2010-11 తరువాత భూగర్భ జలసాగు పెరగడం భూగర్భ జలాల సమర్థ నిర్వహణ, సమర్థ వినియోగ సూచనగానే పరిగణించాలి.

కొన్ని ప్రాంతాలలో చెక్ డ్యామ్‌ల నిర్మాణం ద్వారా కూడా భూగర్భ జలాన్ని పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇతర ప్రాంతాలలో వాటర్ షెడ్ అభివృద్ధి కార్యకలాపాలు ఊపందుకున్నాయి. వీటికితోడు సమర్థవంతమైన బిందు తుంపర వంటి సేద్యపు విధానాలు అమలవుతుండడంతో భూగర్భ జల సాగు విస్తీర్ణం ఆశాజనకంగా పెరుగుతోంది.

### 3. ఎరువులు

దిగుబడులు సాధించడంలో క్లిష్టమైన భూసార సమస్యలు పరిష్కరించగల ఎరువు వ్యవసాయానికి అత్యంత ప్రధానమైన ఆధునిక ఉపకరణం. ఎరువుల వినియోగం 1980-81, 2014-15 మధ్య 4.5 శాతం చొప్పున త్వరితగతిన పెరుగుతూ 55 మిలియన్ టన్నుల నుంచి 255 మిలియన్ టన్నులకు పెరిగింది. అయినా, 1980 దశకంలో ఎరువుల వినియోగం మరీ వేగంగా ఏడాదికి 8 శాతానికి పైగా పెరిగింది. వెనువెంటనే 1990 దశకంలో ఏడాదికి 4 శాతం చొప్పున తగ్గిపోయి 2000-01, 2010-11 మధ్య కొంత మేర దాదాపు 6 శాతం పెరిగింది. 2010-11 తరువాత ఎరువుల వాడకంలో ప్రతికూల ధోరణి కానవచ్చింది. వినియోగం పెరుగుదల రేటు -2.06 శాతానికి పడిపోయింది. ఫాస్పేట్ ఎరువుల వినియోగం -6.44 శాతం చొప్పున, పొటాష్ ఎరువుల వినియోగం -10.50 శాతం చొప్పున క్షీణించింది. చివరకు నత్రజని ఎరువుల వినియోగం పెరుగదల రేటు కూడా 1.31 శాతానికి పడిపోయింది.

ఈ మార్పులు ఎరువుల సబ్సిడీ, ధరల విధానంలో వచ్చిన మార్పులకు సంబంధించినవిగా కనబడతాయి. పోషక విలువల ఆధారిత సబ్సిడీ (ఎన్‌పిఎస్) విధానానికి మళ్ళడంతో ఫాస్పేటిక్ (పి), పొటాసిక్ (కె) ఎరువులపై సబ్సిడీ మొత్తం గణనీయంగా తగ్గిపోయింది. ఇదే సమయంలో వాటి ధరలపై నియంత్రణలు తొలగిపోయాయి. ఈ మార్పుల ఫలితంగా పి మరియు కె ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి. అందుచేత వాటి వినియోగం బాగా తగ్గిపోయింది. ఫలితంగా తలెత్తిన అసమతూకం ఎన్ ఎరువుల ఉత్పత్తిపై కూడా ప్రభావం చూపింది. తద్వారా వాటి వాడకమూ తగ్గింది. ఈ దృష్ట్యా భారత్‌లో వ్యవసాయం అతిపెద్ద పోషక, భూసార సంక్షోభం దిశగా పయనించే అవకాశం ఉంది. ఇది వ్యవసాయ ఉత్పత్తిని తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు. కనుక ఎరువుల ధరల విధానంలో సంస్కరణ చాలా అవసరం.

పట్టిక: భారత్‌లో పోషక ఎరువుల వినియోగం

| సంవత్సరం | నత్రజని ఎరువులు (ఎన్) | ఫాస్పేటిక్ ఎరువులు (పి) | పొటాసిక్ ఎరువులు (కె) | మొత్తం ఎరువులు |
|---|---|---|---|---|
| 1980-81 | 36.78 | 12.14 | 6.24 | 55.16 |
| 1990-91 | 79.97 | 32.21 | 13.28 | 125.46 |
| 2000-01 | 109.20 | 42.15 | 15.67 | 167.02 |
| 2005-06 | 127.23 | 52.04 | 24.13 | 203.40 |
| 2010-11 | 165.58 | 80.50 | 35.14 | 281.22 |
| 2011-12 | 173.00 | 79.14 | 25.76 | 277.90 |
| 2012-13 | 180.36 | 59.55 | 18.13 | 258.04 |
| 2013-14 | 165.25 | 54.58 | 19.76 | 239.59 |
| 2014-15 (పి) | 169.45 | 60.98 | 25.32 | 255.76 |
| వార్షిక పెరుగుదల రేటు | | | | |
| 1980/81 2014/15 | 4.32 | 4.87 | 4.54 | 4.49 |
| 1980/81 1990/91 | 7.66 | 10.17 | 6.96 | 8.18 |
| 1990/91 2000/01 | 4.10 | 4.17 | 3.36 | 4.08 |
| 2000/01 2010/11 | 4.79 | 7.03 | 9.98 | 5.95 |
| 2010/11 2014/15 | 1.31 | -6.44 | -10.50 | -2.06 |

### 4. విత్తనాలు

వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలకు నాణ్యమైన, ప్రామాణిక సంస్థల ఆమోద ముద్ర (సర్టిఫైడ్) పొందిన విత్తనాలు మరో ముఖ్యమైన ఉపకరణం. విత్తన పంపిణీ 2012-13 సంవత్సరంలో 313 లక్షల క్వింటాళ్ళ అత్యధిక స్థాయిని చేరింది. ఇందులో 204 లక్షల క్వింటాళ్ళతో తృణ ధాన్యాల విత్తనాలదే సింహ భాగం. 1990-91, 2003-14 మధ్య విత్తనాల వినియోగం ఏడాదికి 8.4 శాతం చొప్పున త్వరత్వరగా పెరిగింది. ప్రత్యేకించి, 2000-01, 2010-11 మధ్య మొత్తంగా 13 శాతం పెరిగింది. పప్పు ధాన్యాలకు సంబంధించి 17 శాతం, నూనె గింజలకు సంబంధించి 16 శాతం వినియోగం పెరిగింది. అయితే, ఇదే సమయంలో పీచు (ఫైబర్స్) విత్తనాల విషయంలో -0.93 శాతం తగ్గుదల నమోదైంది. ఖరీదైన బి.టి విత్తనాల వైపు మొగ్గు చూపడం బహుశ ఇందుకు కారణం కావచ్చు. 2010-11 తరువాత మొత్తం పెరుగుదల రేటు 13.13 శాతం నుంచి 3.15 శాతానికి పడిపోయింది. పప్పు ధాన్యాలు, నూనె గింజల విత్తనాలలో చాలా మందకొడి పెరుగుదల ఇందుకు కారణం. కానీ కూరగాయలతో సహా తక్కువ పరిణామమే అయినప్పటికీ ఇతర విత్తనాల వినియోగం భారీగా పెరిగింది. మొత్తం మీద సర్టిఫైడ్ విత్తనాల వినియోగం 2010-11, 2013-14 మినహా ఆరోగ్యప్రదమైన పెరుగుదలను నమోదు చేసింది. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, నాణ్యమైన విత్తనాలను ఉపయోగించడానికి ఆసక్తి చూపడం ఇందుకు కారణం. తక్కువ వర్షాలు, తక్కువ లాభదాయకత తృణ ధాన్యాల పరంగా ఇటీవలి మాంద్యానికి కారణం కావచ్చు.

### 5. క్రిమిసంహారక మందులు

తెగుళ్ళు, చీడ పీడల నుంచి పంటల రక్షణకు క్రిమి సంహారక మందుల వినియోగం తప్పనిసరి. 1980-81లో క్రిమిసంహారక మందుల వినియోగం 45 వేల టన్నులు ఉండగా, 1990-91లో 75 వేల టన్నులకు పెరిగింది. అయితే 2005-06లో 40 వేల టన్నులకు తగ్గింది. తిరిగి 2013-14లో 58 వలే టన్నులకు పెరిగింది. మొత్తంగా పెరుగుదల రేటు -0.82 శాతం ప్రతికూలతను నమోదు చేసింది. 2010-11 తరువాత కూడా స్వల్పంగా ప్రతికూల ధోరణే కొనసాగుతోంది. పురుగు మందులకు సంబంధించిన పర్యావరణ సమస్యలు, ఎక్కువ పురుగు మందులు అవసరంలేని బీటీ కాటన్ వంటి రకాల అభివృద్ధి ఇందుకు కారణంగా కనిపిస్తోంది. దీనికి తోడు, ఎక్కువ సమర్ధవంతమైన, తక్కువ మోతాదు మందులు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి.

2006-07, 2013-14 మధ్య క్రిమి సంహారక మందుల వినియోగం -3.39 ప్రతికూల మెరుగుదల రేటును నమోదు చేయగా, శిలీంధ్ర నిర్మూలన మందుల వినియోగం రేటు 12.4 శాతం పెరుగుదల రేటును నమోదు చేసింది. అలాగే, కలుపు మొక్కల నివారణ మందుల వినియోగం కూడా పెరిగింది. క్రిమి సంహారక మందులు విషపూరిత లక్షణాలు కలిగి ఉండడంతో పర్యావరణ ఆందోళనతో వాటి వినియోగం తగ్గించినట్టు కనబడుతోంది. అలాగే, చీడపీడలను తట్టుకునే బీటీ కాటన్ వంటి రకాల లభ్యత వల్ల కూడా వీటి వినియోగం తగ్గింది.

### 6. వ్యవసాయ యంత్రాలు, పరికరాలు

వ్యవసాయ యంత్రాలు, యంత్ర పరికరాలు కూడా వ్యవసాయానికి ప్రధాన ఉపకరణాలుగా ప్రాధాన్యతను ఏర్పరచుకున్నాయి. ట్రాక్టర్ల విషయానికి వస్తే, 1980-81లో ట్రాక్టర్ల అమ్మకం 70 వేలు

| పట్టిక: వ్యవసాయ యంత్ర పరికరాలు | | | | |
|---|---|---|---|---|
| సంవత్సరం | డీజిల్ ఇంజన్ పంపుసెట్ | ఎలక్ట్రిక్ పంపుసెట్ | పవర్ టిల్లర్ | వ్యవసాయ ట్రాక్టర్లు |
| 1981-82 | 3353 | 3977 | 273 | 489 |
| 1986-87 | 5968 | 6349 | 701 | 1580 |
| 2091-92 | 6892 | 9324 | 1071 | 3764 |
| 2096-97 | 8890 | 9160 | 1671 | 6797 |
| 2001-02 | 14261 | 18448 | 3261 | 15463 |
| 2006-07 | 13180 | 12714 | 2895 | 31279 |
| 2011-12 | 30082 | 22761 | 7954 | 61133 |
| వార్షిక పెరుగుదల రేటు | | | | |
| 1980/82 2011/12 | 7.33 | 5.79 | 11.49 | 16.85 |
| 1981/82 1991/92 | 6.77 | 8.05 | 13.23 | 20.39 |
| 1991/92 2001/02 | 6.83 | 6.40 | 10.65 | 13.71 |
| 2001/02 2011/12 | 7.02 | 1.93 | 8.44 | 13.31 |

కాగా, 2013–14లో 10 రెట్లు అంటే 700 వేలకు పెరిగింది. 1980/81–2014/15లో వృద్ధిరేటు 6.87 శాతంగా ఉంది. 2000/01–2010/11లో 9.93 శాతం పెరిగింది. 2010–11 తరువాత ఇందులో సగం 4.25 శాతానికి తగ్గింది. అలా ఇటీవలి సంవత్సరాలలో ట్రాక్టర్ల అమ్మకాలలో వృద్ధి క్షీణించింది. 2012, 2014లో ఈ క్షీణతకు వర్గాలు లేకపోవడం కారణంగా చెప్పు కోవచ్చు. రుణాల లభ్యతలో ఇబ్బందులు కూడా ఇందుకు తోడయ్యాయి. డీజిల్ పంపుసెట్లను ఉపయోగించే యంత్రాల వాడకం 7 శాతం చొప్పున స్థిర పెరుగుదలను సూచిస్తుండగా, విద్యుత్ పంపుసెట్లను ఉపయోగించే యంత్రాల వాడకం 1981/82–2011/12 మధ్య 5.79 శాతం పెరుగుదలను నమోదు చేశాయి. అయితే, 2001/02–2011/12లో 1.93 శాతానికి తగ్గాయి. ఇదే విధంగా పవర్ టిల్లర్స్‌ను ఉపయోగించే యంత్రాలు, ట్రాక్టర్ల వినియోగం పెరుగుదల రేటు కూడా 2001/02–2011/12లో 8.44 శాతం, 13.31 శాతం క్షీణతను నమోదుచేశాయి. ఈ పెరుగుదల రేట్లు మొత్తం మీద సత్వర పెరుగుదల రేటును సూచిస్తున్న ఇటీవలి సంవత్సరాలలో పెరుగుదల మందగింపునకు అద్దం పడుతున్నాయి. విద్యుత్ పంపుల వినియోగం తగ్గడానికి, పలు రాష్ట్రాలలో విద్యుత్ కోతలు, సరఫరా సమస్యలు కారణం కావచ్చు. అయితే, డీజిల్ పంపు సెట్లకు పరిస్థితి అనుకూలంగా ఉంది.

### 7. ముగింపు

వివిధ రకాల ఉపకరణాల వినియోగం స్థాయి వ్యవసాయ ఉత్పత్తిని, ఉత్పాదకతను నిర్ధారిస్తాయి. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం, ఉపకరణాలు భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలలో ఎంతో కీలకంగా మారాయి. ముఖ్యంగా హరిత విప్లవం తరువాత వీటి ప్రాధాన్యం మరింత పెరిగింది. జనాభా పెరుగుదల, ఆదాయాల పెరుగుదలతో భూమి, నీరు వంటి వివిధ సహజవనరులకు కొరత ఏర్పడింది. దీనితో ఉత్పాదకత పెంపు కోసం సైన్స్, టెక్నాలజీపై గట్టిగా దృష్టి పెట్టవలసి వచ్చింది. ఫలితంగా జన్యు/అధిక దిగుబడి రకం విత్తనాల అభివృద్ధితో సహా నూతన వ్యవసాయ ఆవిష్కరణలకు దోహదపడే పరిశోధనలు పెద్ద ఎత్తున మొదలయ్యాయి.



ఎరువుల ద్వారా మెరుగైన పోషకాలు, నీటి వనరుల సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణ ద్వారా మెరుగైన సాగునీటి లభ్యత, క్రిమిసంహారక మందుల ద్వారా ఉత్తమమైన తెగుళ్ళ నియంత్రణ పద్ధతులు, మెరుగైన వ్యవసాయ విద్యుత్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చాయి. ఈ ఉపకరణాల అవసరం, గిరాకీ వివిధ పరిశ్రమలు, వ్యవసాయ వ్యాపార సంస్థల పెరుగుదలకు దారితీసింది. విత్తన పరిశ్రమ, ఎరువుల పరిశ్రమ, సాగునీటి యంత్రాల తయారీ పరిశ్రమ, వ్యవసాయ రసాయనాల పరిశ్రమ, వ్యవసాయ యంత్ర పరికరాల తయారీ పరిశ్రమ ఇలా ఎన్నో సంస్థలు ఈనాడు భారత వ్యవసాయాభివృద్ధిలో విశేష సేవలు అందిస్తున్నాయి.

ఈ అధ్యయనాన్ని బట్టి అధిక భాగం వ్యవసాయ ఉపకరణాలు 2010–11 వరకు ఆరోగ్య ప్రదమైన పెరుగుదల రేటును కనబరిచాయి. అయితే చాలా ఉపకరణాల వినియోగ పెరుగుదల రేటు ఇటీవలి సంవత్సరాలలో తగ్గుదలను నమోదు చేశాయి. సాగునీటి విషయానికి వస్తే, 1.7 నుంచి 2.0 శాతంతో ఆరోగ్యప్రదమైన వినియోగ పెరుగుదలను కనబరుస్తోంది. ముఖ్యంగా గొట్టపు బావుల భూగర్భ నీటి సేద్యం 3.0 నుంచి 4.0 శాతం పెరిగింది. ఎరువుల వినియోగం ఇటీవలి సంవత్సరాలలో బాగా తగ్గింది. అలాగే సర్టిఫైడ్ విత్తనాల వాడకం కూడా తగ్గింది. వ్యవసాయ యంత్రాల వినియోగం 1980 దశకం నుంచి మంచి పెరుగుదలను కనబరచినా, ఇటీవలి సంవత్సరాలలో గణనీయంగా తగ్గిపోయింది.

వ్యవసాయ భూములను ఇతర అవసరాలకు, వాణిజ్య ప్రయోజనాలకు మళ్ళించడం ఈ రంగం అభివృద్ధికి మరో అవరోధంగా ఉంది. దీని నియంత్రణకు విధానపరమైన మార్పులు అవసరం. కార్మికులు, కూలీల కొరత కూడా వ్యవసాయ రంగానికి విఘాతం కలిగిస్తోంది. యంత్రాలు, యంత్రీకరణతోపాటు శ్రామిక వనరుల కొరత నివారణపై కూడా తక్షణం దృష్టి పెట్టాలి. పెరుగుతున్న సాగునీటి వనరుల కొరతను అధిగమించేందుకు నీటి సంరక్షణ, విచక్షణాయుత నీటి వినియోగ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళాలి. ఎరువుల వినియోగంలో ఇటీవలి తగ్గుదల ధోరణి భూసారం తగ్గిపోవడానికి పోషక విలువలు పడిపోవడానికి దారితీయవచ్చు. కనుక ఎరువుల విధానం, సబ్సిడీ విధానాలకు సంబంధించి తక్షణ సంస్కరణలు అవసరం. విత్తనాల విషయంలో బయోటెక్నాలజీతో సహా కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఖచ్చితంగా అన్వయింపు చేసుకోవడం అవసరం. దీనితో అనేక పరిష్కారాలు లభిస్తాయి. కూరగాయలు, పండ్లు, పశుగణోత్పత్తులు వంటి ఉన్నత విలువలు గల ఉత్పత్తుల దిశగా వ్యవసాయం, ఆహార అవసరాలను గుర్తించి తదనుగుణ చర్యలు చేపట్టడం కూడా తక్షణ కర్తవ్యం. ■

# పెట్టుబడులు, వ్యాపారాలకు సౌలభ్యం ప్రభుత్వ సేవల సరళీకరణ

దానిష్ ఎ హషీం, ఐశ్వర్య నహతా




**వ్యాపారానుకూల ప్రభుత్వ సేవల సరళీకరణకు సంబంధించి ప్రపంచ బ్యాంకు ర్యాంకింగ్స్‌లో భారత్ స్థానం నిరుత్సాహ కరంగా కనిపించినా, ప్రభుత్వమే కదనోత్సాహంతో సరళీకరణను, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి పెద్దఎత్తున చేపట్టడం హర్షణీయం. అది చేపట్టడమే కాక రాష్ట్రాల మధ్య పోటీ వాతావరణాన్ని సృష్టించడానికి వార్షిక సమీక్షలు, ర్యాంకింగ్‌లు ఇవ్వడంతో రెండేళ్ళలోనే గణనీయమైన మార్పు లొచ్చాయి. సరళీకరణ సంస్కరణల అమలు జాతీయ సగటు నిరుడు 32 శాతం ఉండగా, ఇప్పుడది 48.9 శాతానికి పెరిగింది.**

ఆర్థిక సంస్కరణలు అనేమాట తరచుగా వింటూంటాం. వీటిలో చాలా ముఖ్యమైనది– వ్యాపారాలకు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి ప్రభుత్వ నియంత్రణను వీలయినంతగా తగ్గించడం. అంటే నిబంధనలను సడలించడం, అనుమతులు త్వరగా వచ్చేటట్లుచేయడం, పదహారుచోట్ల తిరగాల్సిన అవసరం లేకుండా ఒకటి రెండు ప్రభుత్వ విభాగాల్లోనే వారికి కావాల్సిన పత్రాలు జారీ చేయడం వంటివి. దీనిని క్లుప్తంగా వాణిజ్య సౌలభ్యం అంటారు. అంటే 'వ్యాపారానుకూలంగా ప్రభుత్వసేవల సరళీకరణ' అని చెప్పుకో వచ్చు. మన దేశంలో ఇవి చేపట్టిన తరువాతనే ఆర్థికంగా బాగా నిలదొక్కుకుం టున్నాం. కానీ ఈ అభివృద్ధిని ఇతర దేశాలతో పోల్చిచూసు కుంటే మాత్రం బాగా వెనకబడిఉన్నాం. ఒక్క మన దేశ జిడిపిలో పారిశ్రామిక రంగం వాటా 2014లో 24.2 శాతం ఉంది. అదే చైనాలో ఆ సమయంలో 43.9 శాతం, దక్షిణ కొరియాలో 38.7 శాతం, మలేషియాలో 34.7 శాతం ఉంది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత్‌లో తయారీ (మేక్ ఇన్ ఇండియా) విజయానికి కీలకంగా పని చేయాల్సిన తయారీ రంగంలో 'ప్రభుత్వ సేవల సరళీకరణ' ఆశించినంతమేరకు లేక ఆ రంగాన్ని బాగా ప్రభావితం చేసింది.

ఆర్థిక వ్యవస్థను చురుగ్గా ఉంచేది మౌలిక సదుపాయాల రంగం. ప్రభుత్వసేవల సరళీకరణ (EoDB) సరిగా లేకపోవడంతో ఇది కూడా మందగమనంతోసాగుతూ పోతున్నది. స్పష్టంగా అర్థమయ్యేటట్లు చెప్పాలంటే – మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ ఒకటి చేపట్టాలంటే ముందుగా 19 ప్రభుత్వ శాఖలనుంచి పర్యావరణం, భద్రత వంటి 56 రకాల అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఇవన్నీ అనుకున్నవి అనుకు న్నట్లుగా రావాలంటే తక్కువలో తక్కువ 24 నెలల సమయం పడుతుంది.

అందుకే ప్రభుత్వసేవల సరళీకరణలో 190 దేశాల ప్రపంచ ర్యాంకింగ్స్‌లో మన స్థానం పైనుంచి 130వది. మరికొన్ని ప్రమాణాలనుబట్టి అయితే ఇంకా ఘోరం. నిర్మాణ అనుమతుల్లో 185వ ర్యాంకు, పన్నుల్లో 172, కాంట్రాక్ట్‌లఅమలులో 172, వ్యాపార ఆరంభాలకు 195, సరిహద్దులకు అటూఇటూ నిర్వహించేవాటిలో 143, ఆస్తుల రిజిస్ట్రేషన్‌లో 138, దివాళా పరిష్కారాల్లో 136. ఈ ర్యాంకులు కూడా

డైరెక్టర్, భారతీయ పరిశ్రమల సమాఖ్య (సిఐఐ), న్యూఢిల్లీ. E-mail: Danish_hashim@yahoo.com
కన్సల్టెంట్, భారతీయ పరిశ్రమల సమాఖ్య (సిఐఐ), న్యూఢిల్లీ. E-mail: aishwarya.nahata@gmail.com

మన దేశంలోని మొత్తం పరిస్థితిని ప్రతిబింబించేవి కావు, కేవలం ఢిల్లీ, ముంబయిలవి మాత్రమే. రాష్ట్రాల్లో, కేంద్రపాలితప్రాంతాల్లో ఇది ఇంకెలా ఉంటుందో ఊహించుకోవచ్చు.

దీనివల్ల మనం ఆర్థికాభివృద్ధి అవకాశాలు చాలాకోల్పోయాం. ముఖ్యంగా ఉత్పాదక, తయారీరంగాల్లో పెద్దఎత్తున రావాల్సిన పెట్టుబడులేవీ రాలేదు. అభివృద్ధి కుంటుపడడమేగాక ఉపాధి అవకాశాలు కూడా బాగా తగ్గాయని పలు నివేదికలు ఘోషిస్తున్నాయి. దీనికి మరో ప్రధాన కారణం-పెట్టుబడుల అంశం రాష్ట్రాల పరిధిలో ఉండడం. పెట్టుబడులు, పారిశ్రామిక రంగం దేశంలోని ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కోవిధంగా ఉండడం అనికూడా ఈనివేదికలు పేర్కొన్నాయి.

దీనితో కేంద్ర ప్రభుత్వం అనుమతులు, సేవల సరళీకరణ కార్యక్రమాన్ని ఇటీవలి కాలంలో పెద్దఎత్తున చేపట్టింది. నిబంధనలను బాగా సడలించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఎక్కువగా వినియోగిస్తున్నది. ఇంకాస్త ముందుకుపోయి 'ప్రభుత్వ పాత్ర తక్కువ- పాలనా ప్రభావం ఎక్కువ' కనిపించేలా చర్యలు చేపట్టింది. చాలా శాఖల కార్యకలాపాలను 'ఆన్‌లైన్' లోకి మార్చింది. లైసెన్స్‌జారీ, రిజిస్ట్రేషన్‌లవంటి 20 మంత్రిత్వ శాఖల అనుమతులను ఒకే ఇ-బిజ్ ప్లాట్‌ఫామ్‌కు అనుసంధానం చేసింది.ఒక కంపెనీ కొత్తగారిజిస్టర్ చేసుకోవాలంటే లోగడ చాలా జంఝాటా లుండేవి. పేరు లభ్యతకే చాలారోజులు పట్టేది. ఇప్పుడు ఒకటి రెండురోజుల్లో పని ముగించేస్తున్నారు. ఇలాగే మిగిలిన అనుమతులు కూడా.

లక్షలాది వ్యాపారులకు సౌకర్యవంతంగా ఉండేవిధంగా కూడా ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నది. కేంద్ర ఎక్సైజ్, కస్టమ్స్ మండలి (CBEC) - ఏకగవాక్ష పద్ధతిని ప్రవేశపెట్టింది. దీనికి ముందు దిగుమతిదారులు 6 ప్రభుత్వ సంస్థలతో లావాదేవీలు జరపడానికి 9 రకాల ఫారాలను నింపాల్సి వచ్చేది. ఇప్పుడుదానిని ఒకే పోర్టల్ (ICEGATE) ద్వారా చేసి మూడుకు కుదించేసారు. ఇటువంటి సౌకర్యమే త్వరలో ఎగుమతిదారులకు కూడా అందుబాటులోకి రానుంది.

ఇక రాష్ట్రాల విషయానికొస్తే వాటి మధ్య ఆరోగ్యకరపోటీ వాతావరణాన్ని సృష్టించడానికి కూడా కేంద్రం ఇటీవల పలు చర్యలు ప్రారంభించింది. పారిశ్రామిక విధాన ప్రోత్సాహక విభాగం (DIPP) 2015లో వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక (BRAP) ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు కేవలం ఢిల్లీ, ముంబాయిలను పరిగణనలోకి తీసుకుని భారత్‌కు ర్యాంకు కేటాయించగా- ఇది మాత్రం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తించేలా సమీక్షలు జరిపి ర్యాంకులు నిర్ణయించి, బహిరంగంగా ప్రకటిస్తున్నది. ఇటువంటి తొలి సమీక్షను 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు 2015లో 98 ప్రామాణికాంశాల్లో జరపగా, రెండో సమీక్షను 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 340 సంస్కరణల ప్రామాణికాంశాలపై నిర్ణయించింది.

ఈ సమీక్షలపై పారిశ్రామిక రంగం స్పందనను, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుంటూ వాటిని సరిదిద్దడానికి సరైన చర్యలు తీసుకుంటూ జరిపిన సమీక్ష ఫలితాలను 2016 అక్టోబరు 31న వెల్లడించింది. ఇవి ఐఆక్రా పోర్టల్‌లో కూడా చూడవచ్చు. ఇప్పుడు ఈ వ్యాసంకూడా ఈ ఫలితాలపై చర్చకే పరిమితం చేస్తున్నాం.

**రాష్ట్రాలు చేపట్టిన సరళీకరణ సంస్కరణల విశ్లేషణ :**

340 వ్యాపార సరళీకరణ సంస్కరణలకు సంబంధించి రాష్ట్రాలు సాధించిన స్కోరు ఆధారంగా విశ్లేషించి చూస్తే.....36 రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో తొలి సగం (సంస్కరణల్లో ముందున్నవి) సగటున 90 శాతం స్కోరు సాధించాయి. రెండో సగం (వెనుకబడినవి) కేవలం 8 శాతం స్కోరు మాత్రమే సాధించాయి. సరళీకరణ ప్రమాణాల్లో తొలి పదింటిని సూచికలుగా తీసుకున్నప్పుడు - ముందున్న రాష్ట్రాలు పర్యావరణ రిజిస్ట్రేషన్‌లో 99 శాతం సగటు సాధించగా వాణిజ్య వివాదాల పరిష్కారంలో 66 శాతం స్కోరు సాధించాయి. అదే వెనుకబడిన రాష్ట్రాలు- వాణిజ్య వివాదాల పరిష్కారాల్లో సగటున 33 శాతం స్కోరు సాధించగా, తనిఖీ సంస్కరణల్లో రెండు శాతం కంటే తక్కువ స్కోర్ సాధించాయి. ఆసక్తి కలిగించే విషయం ఏమిటంటే - ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు తయారీ రంగంలో వాటి బలాబలాలపైగాక, పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నంలో సరళీకృత సంస్కరణలు ప్రవేశపెట్టి బలాన్ని పెంచుకున్నాయి. మొదటి సర్వేతో పోలిస్తే చాలా రాష్ట్రాలు సరళీకృత సంస్కరణల విషయంలో తమ స్కోరును బాగా మెరుగు పరుచుకున్నాయి. వీటిలో ప్రధానంగా చెప్పుకోవలసినది తెలంగాణ రాష్ట్రం-13వ ర్యాంకు నుండి 2వ ర్యాంక్‌కు ఎగబాకింది. అలాగే హర్యానా 14 నుండి 6కు, ఉత్తరాఖండ్ 23 నుండి 9కి, పంజాబ్ 16నుండి 12కు, బీహార్ 21నుండి 16కు ఎగబాకాయి. ఇదిలాఉంటే-తొలి సర్వేలో అగ్రస్థానంలో నిలిచిన గుజరాత్ రెండో సర్వేలో 3వ స్థానానికి పడిపోయింది.

**మరింత అర్థవంతంగా సంస్కరణలు :**

వ్యాపార అనుకూల సరళీకరణ సంస్కరణలు గత సంవత్సరకాలంలో ప్రశంసనీయమైన ప్రగతి సాధించాయి.వీటి అమలులో జాతీయసగటు 2016లో 32

శాతం ఉండగా ఇప్పుడది 48.9 శాతానికి పెరిగింది. మొదటి సర్వేలో అగ్రస్థానంలో ఉన్న గుజరాత్ స్కోర్ 71.1 శాతం కాగా, రెండవ సర్వేలో అగ్రస్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణల స్కోరు ఏకంగా 98.8 శాతం. దీన్నిబట్టి ఈ సంస్కరణల అమలులో పోటీ ఎంత ఆరోగ్యకరంగా ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. 16 రాష్ట్రాలు 75 శాతం కంటే ఎక్కువ స్కోరు సాధించాయి. దీనివల్ల ప్రపంచ దేశాల పోటీలో కూడా భారత్ తన స్థానాన్ని బాగామెరగు పరుచుకోగలిగింది. ప్రపంచ ఆర్థిక ఫోరమ్ వెల్లడించిన 138 దేశాల జాబితాలో భారత్ 16 స్థానాలు ఎగబాకి 39వ స్థానానికి చేరుకోగలిగింది.



**2. చాలారాష్ట్రాల్లో పరిస్థితి ప్రోత్సాహకరం :**

వ్యాపారానుకూల సరళీకరణకు నిర్దేశించిన 10 ప్రామాణిక సూచికల విషయంలో చాలా భాగం వాటిని ముందున్న 18రాష్ట్రాలు చాలా బాగా అమలు చేసాయి. 8 సూచికల్లో సగటున ఇది 75%కి పైగా, 6 సూచికల్లో 89% స్కోరుసాధించాయి. వాణిజ్య వివాదాల పరిష్కారం, భూమి లభ్యత తాలూకు అంశాల విషయంలో మాత్రం పరిస్థితి ఇంకా మెరుగువడాల్సిన అవసరముంది.

**3. వెనుకబడిన రాష్ట్రాలపట్ల విభిన్న దృక్పథం :**

వెనుకబడిన 18 రాష్ట్రాలు 50%కంటే తక్కువ స్కోరు సాధించాయి. సరళీకరణకు నిర్దేశించిన 9 ప్రామాణికాల్లో అయితే 16%కూడా సాధించలేక పోయిన రాష్ట్రాల్లో / కేంద్ర పాలిత ప్రాంతాల్లో లక్షద్వీప్, అండమాన్ నికోబార్‌దీవులు, మేఘాలయ, చండీగఢ్, జమ్మూ కాశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, మిజోరం, మణిపూర్, నాగాలాండ్‌వంటివి ఉన్నాయి.

పైన తెలిపినవివరాలను బట్టి చూస్తే ముందున్న రాష్ట్రాలు ఈ ప్రామాణికాల అమలును చాలా సులభంగా అమలు చేస్తుండగా,వెనుకబడిన రాష్ట్రాలకు కష్టసాధ్యంగా ఉంది. అంటే వెనుకబడిన రాష్ట్రాల్లోని పరిస్థితులను నిశితంగా పరిశీలించి ప్రత్యేక దృక్పథంతో వీటిపట్ల వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

**4. ఢిల్లీ వెనుకబడింది :**

రెండో సర్వే ప్రకారం ప్రామాణికాల అమలులో ఢిల్లీ 48 శాతం స్కోరు సాధించి 19వస్థానంలో ఉంది. ఢిల్లీలో తయారీ రంగం పెద్ద ఎత్తున ఉండదనే విషయం తెలిసిందే అయినా, ప్రపంచ బ్యాంకు ర్యాంకింగ్‌లను నిర్ణయించే సమయంలో ఢిల్లీ, ముంబయిల పరిస్థితి వల్లే భారత్ 130వ స్థానంలో నిలబడింది.

**ముగింపు :**

వ్యాపారానుకూల ప్రభుత్వ సేవల సరళీకరణకు సంబంధించి ప్రపంచ బ్యాంకు ర్యాంకింగ్స్‌లో భారత్ స్థానం నిరుత్సాహకరంగా కనిపించినా, ప్రభుత్వమే కదనోత్సాహంతో సరళీకరణను, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి పెద్దఎత్తున చేపట్టడం హర్షణీయం. అది చేపట్టడమే కాక రాష్ట్రాల మధ్య పోటీ వాతావరణాన్ని సృష్టించడానికి వార్షిక సమీక్షలు, ర్యాంకింగ్‌లు ఇవ్వడంతో రెండేళ్ళలోనే గణనీయమైన మార్పు లొచ్చాయి. సరళీకరణ సంస్కరణల అమలు జాతీయ సగటు నిరుడు 32 శాతం ఉండగా, ఇప్పుడది 48.9 శాతానికి పెరిగింది.

అయితే ఇక్కడ విశేషంగా పేర్కొనవలసిన అంశం ఏమిటంటే- ప్రపంచ బ్యాంక్ ఇచ్చిన ర్యాంకులు వినిమయదారుల (పరిశ్రమల) కోణంలోంచి సమీక్షించినవి కాగా, డిఐపిపి చేసిన సమీక్షలు-రాష్ట్రాల్లో ఈ సంస్కరణల అమలుకు సంబంధించి అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు సమర్పించినవి. అంటే డిఐపిపి -340 సంస్కరణలను పేర్కొని వాటి అమలుపై అక్కడి ప్రభుత్వాలు పంపిన నివేదికల ఆధారంగా ర్యాంకులు ఇచ్చింది.

| నం | సరళీకరణ ప్రామాణిక సూచీలు | :90-100% సాధించిన తొలి మూడు రాష్ట్రాలు |
|---|---|---|
| 1. | అందుబాటులో సమాచారం-పారదర్శకత | : ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ |
| 2. | సింగిల్ విండో | : హర్యానా, ఉత్తరాఖండ్, పంజాబ్ |
| 3. | భూమి లభ్యత | : గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ |
| 4. | నిర్మాణాల పర్మిట్లు | : హర్యానా, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ |
| 5. | తనిఖీ సంస్కరణలు | : ఉత్తరాఖండ్, రాజస్థాన్, జార్ఖండ్ |
| 6. | పర్యావరణ రిజిస్ట్రేషన్ | : పంజాబ్, హిమాచల ప్రదేశ్, హర్యానా |
| 7. | కార్మికచట్టాల హేతుబద్ధీకరణ | : హర్యానా, ఉత్తరాఖండ్, పంజాబ్ |
| 8. | విద్యుచ్ఛక్తి కనెక్షన్ | : ఉత్తరాఖండ్, రాజస్థాన్, జార్ఖండ్ |
| 9. | వాణిజ్య వివాదాల పరిష్కారాలు | : తెలంగాణ |

ప్రామాణిక సూచీల్లో 90-100 % స్కోరుసాధించి తొలి మూడుస్థానాల్లో నిలిచిన రాష్ట్రాలు.

వీటి ప్రకారం చూసినా దాదాపు సగం రాష్ట్రాల్లో 90 శాతం నగటు స్కోరు సాధించగా, మిగిలిన సగం రాష్ట్రాలు బాగా తక్కువ సగటు 8 శాతం సాధించాయి. అంటే ఈ రెండు తరగతుల మధ్య ఇంత అంతరం ఉండ డానికి గల కారణాలను సమీక్షించి వెనకబడిన రాష్ట్రాల విషయంలో ప్రత్యేక సంస్కరణలు, తగిన సహాయ సహకారాలు అందించడంవంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

అన్నిటికీమించి రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన నివేదికలకు, వాస్తవంగా అక్కడ ఉన్న పరిస్థితులకు, పారిశ్రామికవేత్తల దృక్పథానికి పొంతన ఉండడం లేదు. అందువల్ల సంస్కరణలకు సంబంధించి రాష్ట్రాలకు ప్రామాణిక సూచీలను తయారు చేసేటప్పుడు పరిశ్రమల దృక్పథానికి కూడా చోటు కల్పించాలి. సంస్కరణలు, సరళీ కరణలతో మాత్రమే పెట్టుబడిదారులు ఆకర్షితులుకారు. రాష్ట్రాల జాబితాలోని అంశాలు, ఉమ్మడి జాబితాలోని అంశాలు తమకు ప్రోత్సాహకరంగా ఉన్నప్పుడే వారు ముందడుగు వేస్తారు. అందువల్ల ఆ దిశలో చర్యలు చేపట్టాలి.

అలాగే డిఐపిపి – కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో సంస్కరణలు, సరళీకరణ అమలు తీరుతెన్నులపై కూడా సమీక్షలు జరపాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వ పరంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు అసాధారణమైనవే గాక, గట్టి సంకల్పంతో అమలు పరుస్తున్నందున వచ్చే మూడేళ్ళలో ప్రపంచ ర్యాంకింగ్స్‌లోని తొలి 50 స్థానాల్లోకి భారత ర్యాంకింగ్ చేరుకోగలదని ఆశిద్దాం. ర్యాంకింగ్‌తోపాటే దేశ ఆర్థిక పరిపుష్టత మరింత మెరుగుపడగలదని ఆకాంక్షిద్దాం!


■



## ఈ-సంపర్క్

eSampark


ప్రభుత్వాన్ని ప్రజలతో నేరుగా అనుసంధానం చేయడానికి రూపొందించిన కార్యక్రమం "ఈ-సంపర్క్". ఇది నేరుగా ఫోన్ ద్వారా గానీ, లేక పొట్టి సమాచార సేవ ద్వారా గానీ కావచ్చు. ఈ పోర్టల్‌ను మే, 2016లో ప్రారంభించారు. ఈ విధానంలో ఇప్పటివరకు 230 కోట్ల ఈ-మెయిళ్ళు ప్రజల నుండి ప్రభుత్వానికి చేరాయి. డిజిటల్ విప్లవంలో ప్రజలను భాగస్థులను చేయడంలో ఇదీ ఒక సాధనమే. జాతికీ, పర్యావరణానికీ ఉపయోగపడే సందేశాలను ప్రజలకు చేరవేయడంలోను, వివిధ విభాగాల, సంస్థల అధికారులను ప్రజలకు అందుబాటులోకి తేవడంలోను కూడ ఈ మాధ్యమం చురుకుగా పనిచేస్తుంది. సమాచారమే ప్రజాస్వామ్యానికి బలం కనుక, నమ్మదగిన సమగ్ర సమాచారంతో ప్రభుత్వాన్ని ప్రజలను దగ్గరచేస్తే ప్రజాస్వామ్యం విజయవంతమవుతుంది కదా!





చట్ట సభలు, కార్యనిర్వాహక విభాగము, న్యాయవ్యవస్థ, పత్రిక రంగం అనేవి ప్రజాస్వామ్యానికి నాలుగు స్థంభాలైతే, ఆధునిక యుగంలో అధునాతన ప్రజాస్వామ్య మనుగడకు డిజిటల్ అక్షరాస్యతను ఐదవ స్థంభంగా చెప్పవచ్చు. ■

Publishing date 3 May 2017, Posting on 4 - 5 May 2017
Yojana (Telugu) May 2017 RNI Regd. No 37729/80 Regd. No. H/HD-663/2015-17

BOOK YOUR COPY NOW





# Reference Annual

**A TREASURE FOR RESEARCHERS, POLICY MAKERS, ACADEMICS, MEDIA PROFESSIONALS AND JOB SEEKERS, ESPECIALLY, ASPIRANTS OF CIVIL SERVICES EXAMINATION**

**Also available as eBook**
**Buy online at-**
**play-google.com, amazon.in, kobo.com**



**Publications Division**
Ministry of Information & Broadcasting, Government of India
204, CGO Towers, Kavadiguda, Hyderabad - 500 080.
**website: www.publicationsdivision.nic.in**
**For placing orders, please contact:**
Phone: **040-27535383, e-mail: bmsehyd@gmail.com**

@ DPD_India
www.facebook.com/publicationsdivision
www.facebook.com/yojanaJournal

Printed & Published by Mrs. Sadhana Rout, Director General and Head on behalf of the Publications Division, Ministry of I & B, Govt. of India.
and Printed at Prakhya Art Printers Pvt. Ltd. 1-8-724/A/31, Vegetable Market Street, Nallakunta, Hyderabad - 500 044. E-mail: print@prakhyaarts.com
and Published at Yojana (Telugu), 205, 2nd Floor, C.G.O. Towers, Kavadiguda, Hyderabad - 500 080. Senior Editor: Vijayakumar Vedagiri, Tel: 040-27546314